# జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

జనం రిపోర్టర్ — జనం — జన శ్రేయస్సే మా బాధ్యత



విలేకరులు కావలెను

జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న జనం రిపోర్టర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు

ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను.

అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు

సంప్రదించండి: 9398 15 6948



సంపుటి : 01 సంచిక : 296, ఎడిటర్: మార్పు సాయి కుమార్ పేజీలు : 08, వెల రూ. 5రూ/ బుధవారం -26 - ఫిబ్రవరి - 2025

Published From, Guntur : Circulatedat,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna,Kurnool ,Srikakulam, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad


## వల్లభనేని వంశీపై మరో కేసు నమోదు..



అమరావతి : : వల్లభనేని వంశీ ఇప్పటికే పలు ఆరోపణలు ఎదు ర్కొంటున్నారు. ఓ కేసులో న్యాయస్థానం రిమాండ్ విధించగా.. జైలులో ఉన్నారు. తాజాగా వంశీపై పోలీసులు మరో కేసు నమోదు చేశారు. హైకోర్టు లాయర్ భార్య ఫిర్యాదుతో.. వంశీపై భూ కబ్జా కేసు నమోదు అయ్యింది. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.

## అది సూపర్ ఫుడ్..
## ఏడాదిలో 300 రోజులు తీసుకుంటా: మోదీ



పట్నా: మఖానా సూపర్ ఫుడ్ అని, అది ఆరోగ్యానికి ఎంతో ప్రయోజనకారి అని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. 365 రోజుల్లో 300 రోజులు అది తన ఆహారంలో భాగమయ్యేలా చూసు కుంటానని వెల్లడించారు. దేశ వ్యాప్తంగా ఉన్న చాలామంది ప్రజలకు అల్పాహారంలో మఖానా ఉంటుందని, మిగతా..2లో

## ఆ గ్రహశకలంతో మనకు ముప్పులేదట!



- భూమిని ఢీ కొట్టే అవకాశం దాదాపు శూన్యమే అంటున్న ఈఎస్ఏ
- 2024 వైఆర్ 4 గ్రహశకలం కదలికలను పరిశీలించిన స్పేస్ ఏజెన్సీ
- తొలుత ముప్పు ఎక్కువని చెప్పిన నాసా.. తాజాగా హెచ్చరికలు వాపస్

# అంతులేని విజయాలతో తప్పుల మీద తప్పులు చేశారు..

### నేతలు, అధికారులకు సంకేతాలు పంపిన చంద్రబాబు!

- జగన్మోహన్ రెడ్డి వైఫల్యాలను అధిగమించే ప్రయత్నం చేస్తున్నారు
- తప్పు చేస్తూ ప్రభుత్వంపై మచ్చ తెచ్చేవారిని దూరం పెట్టలేదు
- క్రమశిక్షణ తప్పితే పరిస్థితి ఇలానే ఉంటుందని అందరికీ హెచ్చరించేలా చర్యలు



అమరావతి : : ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి ఓడిపోవడానికి చాలా కారణాలు ఉన్నాయి. ముఖ్యంగా గత ఐదేళ్ల కాలంలో సొంత పార్టీ నేతలు విషయంలో ఉదాసీనంగా వ్యవహరించారు. అధికారుల విషయంలో కూడా వివక్ష ప్రదర్శించారు. అంతులేని విజయాలతో తప్పుల మీద తప్పులు చేశారు.

## నలుగురు మంత్రుల పర్యవేక్షణలో కొనసాగుతున్న ఎస్ఎల్ బీసీ టన్నెల్ సహాయక చర్యలు



- ఈ నెల 22న ఎస్ఎల్బీసీ టన్నెల్ ప్రమాదం
- సొరంగంలో చిక్కుకుపోయిన 8 మంది
- మూడ్రోజులుగా కొనసాగుతున్న సహాయక చర్యలు

హైదరాబాద్ : నాగర్ కర్నూలు జిల్లా దోమలపెంట వద్ద ఎస్ఎల్బీసీ ఎడమవైపు టన్నెల్ పనుల్లో ప్రమాదం జరగడం తెలిసిందే. ఈ నెల 22న ఉదయం టన్నెల్ పనులు జరుగుతుండగా, మిగతా..2లో

## కేంద్రం మెడలు వంచి ప్రత్యేక హోదా తెస్తా అన్నావ్... ఏమైంది జగన్: మంత్రి లోకేశ్ సెటైర్లు



- స్టీల్ ప్లాంట్ ను కాపాడుకున్నాం... రైల్వే జోన్ తెచ్చుకున్నాం
- అమరావతి, పోలవరం ప్రాజెక్టులకు నిధులు సాధించామని వెల్లడి
- వీసీలను బెదిరించామని నిరూపించాలంటూ సవాల్
- రాష్ట్రంలో కూటమి సర్కార్ ఏర్పడిన తర్వాత రాష్ట్రానికి రూ. 13 వేల కోట్ల పెట్టుబడులు తీసుకొచ్చాం

## వివాదాస్పద డీలిమిటేషన్ అంశంపై అఖిలపక్ష భేటీ..!



- రాష్ట్రంలోని లోక్‌సభ నియోజక వర్గాల పునర్వి భజనపై చర్చించేందుకు మార్చి 5న అఖిలపక్ష సమావేశం ఏర్పాటు

న్యూఢిల్లీ : : వివాదాస్పద డీలిమిటేషన్ అంశంపై చర్చజరిపేందుకు తమిళనాడు ముఖ్య మంత్రి ఎంకే. స్టాలిన్ అఖిలపక్ష సమావేశానికి పిలుపునిచ్చారు. తమిళనాడు కేబినేట్ సమావేశం తర్వాత ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలోని లోక్‌సభ నియోజక వర్గాల పునర్వి భజనపై చర్చించేందుకు మార్చి 5న అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయను న్నట్లు తెలిపారు. లోక్‌సభ నియోజక వర్గాల పునర్వి భజన అంశం, అందులోని సమ స్యలపై చర్చిం చేందుకు 40 రాజకీయ పార్టీలను సమావేశానికి ఆహ్వా నించినట్లు వెల్లడించారు. ఈ అంశం తమిళ నాడుపై వేలాడుతున్న కత్తి అని చెప్పు కొచ్చారు. తమిళనాడు కుటుంబ నియం త్రణ విధానాలను విజయవంతంగా మిగతా..2లో

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తామంటే స్వాగతిస్తాం: బండి సంజయ్



- రేషన్ కార్డుల ప్రకారం రాష్ట్రంలో 4.3 కోట్ల జనాభా ఉందన్న బండి సంజయ్
- కులగణన సర్వేలో 3.7 కోట్లు ఉన్నట్లు వచ్చిందన్న కేంద్ర సహాయమంత్రి
- మిగిలిన 60 లక్షల మంది ఏమయ్యారో చెప్పాలని ప్రశ్న

హైదరాబాద్ : బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామంటే తాము స్వాగతిస్తామని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. కులగణనకు భారతీయ జనతా పార్టీ వ్యతిరేకం కాదని ఆయన తెలిపారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ, రేషన్ కార్డుల లెక్క ప్రకారం రాష్ట్రంలో 4.3 కోట్ల మంది జనాభా ఉన్నారని ఆయన వెల్లడించారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సర్వేలో 3.7 కోట్ల మంది మాత్రమే ఉన్నారని ఆయన అన్నారు. మిగిలిన 60 లక్షల మంది ఏమయ్యారో చెప్పాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తే మంచిదేనని, కానీ ముస్లిం రిజ ర్వేషన్లు పది శాతం కలుపుకొని మిగతా..2లో

# ప్రపంచంలోని అతిపెద్ద తయారీ కేంద్రాల్లో హైదరాబాద్ ఒకటి అనేలా....

### ఏపీలోని నౌకాశ్రయాన్ని కలిపేలా ప్రత్యేక రైలు, రోడ్డు రవాణా మార్గాన్ని ఏర్పాటు చేస్తాం: రేవంత్ రెడ్డి




బయో ఆసియా సదస్సులో హైదరాబాద్‌కు అంతర్జాతీయంగా పేరు వచ్చింది

- ప్రపంచ లైఫ్ సెన్సెస్ రాజధానిగా హైదరాబాద్ మారిందన్న రేవంత్ రెడ్డి
- పరిశోధనలు, ఆవిష్కరణలను ప్రోత్సహిస్తున్నామన్న ముఖ్యమంత్రి
- ఐదు లక్షలకు పైగా కొత్త ఉద్యోగాలను సృష్టించాలని లక్ష్యం
- పదేళ్లలో ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా రాష్ట్రాన్ని మారుస్తామన్న రేవంత్ రెడ్డి

హైదరాబాద్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నౌకాశ్రయాన్ని కలిపేలా ప్రత్యేక రైలు, రోడ్డు రవాణా మార్గాన్ని ఏర్పాటు చేస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లో నిర్వహిస్తోన్న బయో ఆసియా సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, మిగతా..2లో

## హైదరాబాద్ వాసులకు తీవ్ర తాగునీటి సంక్షోభం...



- హైదరాబాద్‌లో తాగునీటి సమస్య అంతకంతకూ పెరుగుతోందన్న మాజీ మంత్రి
- ఈ మేరకు ఎక్స్ వేదికగా గణాంకాలతో సహా పోస్టు
- కేసీఆర్ పాలనలో నగరం ఇంతటి తాగునీటి సంక్షోభాన్ని ఎప్పుడూ చూడలేదని వ్యాఖ్య
- తెలంగాణలో భూగర్భజల నిల్వలు 2.88 బిలియన్ క్యూబిక్ మీటర్లు తగ్గాయని నివేదికలు

## ఒంగోలులో వైసీపీకి బిగ్ షాక్.. ఏకంగా 20 మంది కార్పొరేటర్లు జనసేన వైపు...



- అధికారం కోల్పోయిన తర్వాత వైసీపీకి వరుస ఎదురు దెబ్బలు
- బాలినేని నేతృత్వంలో పవన్ సమక్షంలో జనసేనలో చేరనున్న కార్పొరేటర్లు
- ఇప్పటికే పలుమార్లు వాయిదా పడ్డ చేరిక కార్యక్రమం

# మరి కాలం తెచ్చిన కరువా..? కాంగ్రెస్ తెచ్చిన కరువా..?

- సీఎం రేవంత్ రెడ్డికి రక్షణ కవచంలా బీజేపీ.. కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు
- రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చి 450 రోజులు అవుతుంది
- కేసీఆర్ పార్టీని ఖతం చేసేందుకు కాంగ్రెస్, బీజేపీ కుమ్మక్కయ్యాయి
- భారతదేశంలో రైతు ఆత్మహత్యలు అత్యధికంగా తగ్గించింది కేసీఆర్ ప్రభుత్వం అని కేంద్రం పార్లమెంట్‌లో చెప్పింది



హైదరాబాద్ : తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి భారతీయ జనతా పార్టీ రక్షణ కవచంలా మారిందని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ పార్టీని ఖతం చేసేందుకు కాంగ్రెస్, బీజేపీ కుమ్మక్కయ్యాయని కేటీఆర్ ఆరోపించారు. తెలంగాణ భవన్‌లో స్టేషన్ ఘన్‌పూర్‌కు చెందిన మాజీ జడ్పీటీసీ కీర్తి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ సీనియర్ నేత మల్కిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీలో చేరారు.

# వల్లభనేని వంశీపై మరో కేసు నమోదు..

మొదటి పేజి తరువాయి

వల్లభనేని వంశీ గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీపై భూ కబ్జా కేసు నమోదు అయ్యింది. గన్నవరం గాంధీ బొమ్మ సెంటర్‌లో రూ.10 కోట్ల విలువైన స్థలాన్ని కబ్జా చేశారని పోలీసులు కేసు నమోదు చేశారు. హైకోర్టు న్యాయవాది సతీమణి సుంకర సీతామహాలక్ష్మి పేరిట ఉన్న స్థలం కబ్జా చేసినట్టు ఫిర్యాదు వచ్చింది. ఈ వ్యవహారంలో వల్లభనేని వంశీతో పాటు.. మరో 15 మందిపై హైకోర్టు న్యాయవాది సతీమణి సీతా మహాలక్ష్మి ఫిర్యాదు చేశారు. హైదరాబాద్‌లో అరెస్టు.. ఈనెల 13వ తేదీన వల్లభనేని వంశీని పోలీసులు అరెస్టు చేశారు. హైదరాబాద్ రాయదుర్గంలోని మైహోం భుజాలో పోలీసులు ఆయన్ను అరెస్ట్ చేసి విజయవాడకు తీసుకొచ్చారు. దాడి, కిడ్నాప్, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో బీఎన్ఎస్ సెక్షన్లు 140(1), 308, 351(3), రెడ్‌విత్ 3(5) కింద వంశీపై కేసు నమోదు చేశారు. వల్లభనేని వంశీ మరికొన్ని కేసుల్లోనూ నిందితుడిగా ఉన్నారు. కేసు ఏంటీ.. గన్నవరం టీడీపీ ఆఫీసులో కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేస్తున్న సత్యవర్ధన్‌ను.. కిడ్నాప్ చేసి బెదిరించినట్లు వంశీపై ఆరోపణలు ఉన్నాయి. టీడీపీ ఆఫీసుపై దాడి కేసులో సత్యవర్ధన్ ఫిర్యాదుదారుడిగా ఉన్నారు. ఇటీవల విజయవాడలోని ఎస్సీ, ఎస్టీ కేసుల ప్రత్యేక న్యాయస్థానంలో హాజరై.. తనకు ఈ కేసుతో సంబంధం లేదంటూ అఫిడవిట్ సమర్పించారు. సత్యవర్ధన్ ఫిర్యాదుతో.. ఆ తర్వాత టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో తనను బెదిరించి తప్పుడు వాంగ్మూలం ఇప్పించారని.. సత్యవర్ధన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో విజయవాడ అదనపు డీసీపీ కృష్ణ, సిబ్బంది హైదరాబాద్ వెళ్లి వంశీని అరెస్ట్ చేశారు. వంశీని అరెస్ట్ చేస్తున్నట్లు ఆయన భార్యకు పోలీసులు నోటీసులు ఇచ్చారు. వంశీని ఇటీవల వైసీపీ చీఫ్ జగన్ జైల్లో పరామర్శించారు. ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని ఆరోపించారు. వంశీ భార్య ఆరోపణలు.. విజయవాడ జైలులో ఉన్న వల్లభనేని వంశీతో ఆయన భార్య పంకజశ్రీ పలుమార్లు ములాఖత్ అయ్యారు. ఈ సందర్భంగా సంచలన వ్యాఖ్యలు చేశారు. వంశీని శారీరకంగా బాధపెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 'జైల్లో వంశీకి ప్రాణహాని ఉంది. అనేక రకాలుగా ఇబ్బందులు పెడుతున్నారు. తప్పుడు కేసులు పెట్టారు. కేసులు ఇంకా నిర్ధారణ కాలేదు. తప్పుడు కేసులతో వేధిస్తున్నారు. వంశీకి ఎలాంటి వైద్య సదుపాయాలు కల్పించడం లేదు. ఆయన శ్వాస సమస్యతో బాధపడుతున్నారు' పంకజశ్రీ వివరించారు.

# అది సూపర్ ఫుడ్..
# ఏడాదిలో 300 రోజులు తీసుకుంటా: మోదీ

మొదటి పేజి తరువాయి

అంతర్జాతీయ స్థాయిలో దాని ఉత్పత్తి ఉండాలని పేర్కొన్నారు. సోమవారం బిహార్‌లోని భాగల్‌పుర్‌లో పర్యటించిన సందర్భంగా.. తన ఆహారపు అలవాటు గురించి చెప్పారు. రైతుల శ్రేయస్సు కోసం బిహార్‌లో మఖానా బోర్డు ఏర్పాటు చేయనున్నట్లు వార్షిక బడ్జెట్‌లో నిర్మలాసీతారామన్ ప్రకటించిన సంగతి తెలిసిందే. 'మఖానా బోర్డు ఏర్పాటుకు రూ.100 కోట్లు కేటాయిస్తున్నాం. ఈ బోర్డు ద్వారా ఉత్పత్తి, ప్రాసెసింగ్, మార్కెటింగ్ అవకాశాలు మెరుగుపడతాయి. రైతులకు శిక్షణ అందుతుంది. వారు అన్ని ప్రభుత్వ పథకాల ప్రయోజనాలనూ పొందేలా బోర్డు చూస్తుంది' అని మంత్రి వివరించారు. దీనికి గుర్తుగా భాగల్‌పుర్ కార్యక్రమంలో మోదీకి మఖానాతో చేసిన దండను వేసి గౌరవించారు.

లాలూ వ్యాఖ్యలు.. మండిపడిన ప్రధాని

దిల్లీ రైల్వే స్టేషన్ తొక్కిసలాట ఘటనపై బిహార్ మాజీ ముఖ్యమంత్రి లాలూ ప్రసాద్ యాదవ్ చేసి వ్యాఖ్యలను ఉద్దేశించి మోదీ ఆగ్రహం వ్యక్తంచేశారు. "ప్రయాగ్‌రాజ్‌లో కుంభమేళా నిర్వహణలో ఐక్యత కనిపిస్తోంది. భారతదేశ అద్భుతమైన వారసత్వాన్ని కాపాడేందుకు, భవిష్యత్తు నిర్మాణం కోసం ఎన్డీయే ప్రభుత్వం అందరితో కలిసి పనిచేస్తోంది. ఆటవిక రాజ్యాన్ని ప్రోత్సహించే ఈ వ్యక్తులు మన వారసత్వాన్ని, విశ్వాసాలను ద్వేషిస్తున్నారు" అని బిహార్ పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ దుయ్యబట్టారు. కుంభమేళా కు ప్రయాణికులు పోటెత్తడంతో ఇటీవల న్యూదిల్లీ రైల్వేస్టేషన్‌లో తొక్కిసలాట చోటుచేసుకున్న సంగతి తెలిసిందే. 14వ నంబరు ప్లాట్‌ఫాంపై ప్రయాగ్‌రాజ్ ఎక్స్‌ప్రెస్ నిలిచి ఉండడంతో భక్తులు అక్కడకు చేరుకున్నారు. ఇతర రైళ్లు ఆలస్యం కావడంతో వాటి కోసం వచ్చిన ప్రయాణికులు అదే సమయంలో 12, 13, 14 నంబరు ప్లాట్‌ఫాంలపై ఉన్నారు. దీంతో ఒక్కసారిగా అక్కడ రద్దీ పెరిగిపోయి తొక్కిసలాటకు దారితీసింది. ఈ ఘటనలో 18 మంది మరణించగా.. అనేక మంది గాయపడ్డారు. దీనిపై లాలూ ప్రసాద్ యాదవ్ స్పందిస్తూ.. కుంభమేళా అర్థంలేనిదని వ్యాఖ్యలు చేశారు. ఇదంతా బుజ్జగింపు రాజకీయమని ఆ విమర్శలను భాజపా తిప్పికొట్టింది. తాజాగా పీఎం స్పందించారు. ఇక ఈ ఏడాది చివర్లో బిహార్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ తరుణంలో అక్కడి రాజకీయాలు వేడెక్కాయి.

# ఆ గ్రహశకలంతో మనకు ముప్పులేదట!

న్యూఢిల్లీ : అంతరిక్షంలో సూర్యుడి చుట్టూ అత్యంత వేగంగా తిరుగుతున్న ఓ గ్రహశకలం 2032లో భూమిని ఢీకొట్టే అవకాశం ఉందని అంతరిక్ష పరిశోధనా సంస్థ నేషనల్ ఏరోనాటిక్స్ అండ్ స్పేస్ అడ్మినిస్ట్రేషన్ (నాసా) ఇటీవల హెచ్చరించిన విషయం తెలిసిందే. 2024 డిసెంబర్ 27న ఈ గ్రహశకలాన్ని చిలీ పరిశోధకులు గుర్తించారు. సూర్యుడి చుట్టూ దీర్ఘ వృత్తాకార కక్ష్యలో తిరుగుతున్న ఈ గ్రహశకలం వేగంగా భూమివైపు దూసుకొస్తోందని తెలిపారు. ఈ నెల 18న నాసా జరిపిన పరిశీలనలో 2024 వైఆర్ 4 గ్రహశకలం భూమిని ఢీ కొట్టేందుకు 3.1 శాతం అవకాశం ఉందని తేలింది. దీంతో ఈ గ్రహశకలాన్ని లెవెల్ -3 శకలంగా నాసా ప్రకటించింది. అయితే, ఈ గ్రహశకలంతో ఎలాంటి ముప్పు లేదని ఐరోపా అంతరిక్ష సంస్థ (ఈఎస్ఏ) నిర్ధారించింది. ఈ నెల 19న జరిపిన పరిశోధనలో ముప్పు శాతం 1.5 శాతంగా తేలిందని, ఈ నెల 24న జరిపిన పరిశోధనలో ముప్పు శాతం 0.002 శాతానికి తగ్గిందని నాసా కూడా వెల్లడించింది. దీంతో ఈ గ్రహశకలంతో భూమికి ముప్పు లేదని తేల్చి హెచ్చరికలను ఉపసంహరించుకుంది. అయితే, ఈ గ్రహశకలంపై నిఘా కొనసాగిస్తామని నాసా శాస్త్రవేత్తలు తెలిపారు. దీని పరిమాణం, లోపలి మూలకాల వివరాల గురించి పరిశోధన జరుపుతామని చెప్పారు. జేమ్స్ వెబ్ స్పేస్ టెలిస్కోపుతో ఈ గ్రహశకలాన్ని మార్చి, మే నెలల్లో పరిశీలించనున్నట్లు తెలిపారు. 2024 వైఆర్ 4 వ్యాసం సుమారు 50 మీటర్లు ఉండవచ్చని నాసా శాస్త్రవేత్తలు అంచనా వేశారు. కాగా, సూర్యుడి చుట్టూ దీర్ఘ వృత్తాకార కక్ష్యలో తిరగడం వల్ల ఈ గ్రహశకలం కొన్నాళ్లపాటు కనిపించదని, 2028 జూన్ లో మళ్లీ కనిపిస్తుందని శాస్త్రవేత్తలు తెలిపారు.ం

# వివాదాస్పద డీలిమిటేషన్ అంశంపై అఖిలపక్ష భేటీ..!

మొదటి పేజి తరువాయి

అమలు చేయ డం వల్లనే ఇప్పుడు ప్రతికూల స్థితిలో ఉం దన్నారు. జనాభా గణన ఆధారంగా డీలిమిటేషన్ అమలు చేస్తే, తమిళనాడు ఎనిమిది మంది ఎంపీ లను కోల్పోతుందన్నారు. దీని వల్ల పార్లమెంటులో తమిళనాడు ప్రాతినిధ్యం తగ్గిపోతుందని నొక్కి చెప్పారు. తమిళనాడు ముఖ్యమంత్రిగా.. 2026 జనాభా లెక్కల ఆధారంగా లోక్‌సభ పునర్విభజన చాలా ప్రమాదకరమైనదని అందరి దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. తమిళనాడు వంటి దక్షిణాది రాష్ట్రాలు జనాభా పెరుగుదలను నియంత్రించడంలో గొప్ప పని చేశాయన్నారు. కానీ పార్లమెంటులో తమిళనాడు బలం తగ్గడానికి, ప్రజల గొంతును అణచివేయడానికి అదే కారణమైతే.. దానిని ఎలా సమర్థించవచ్చు? అని స్టాలిన్ అన్నారు.

మరో భాషా యుద్ధానికి రెడీ..

తమిళనాడు తన పార్లమెంటరీ ప్రాతినిధ్యంపై రాజీపడదని, సమాఖ్య సూత్రాలను సమర్థించే న్యాయమైన, పారదర్శక ప్రక్రియకు పిలుపునిచ్చామని స్టాలిన్ అన్నారు. పార్టీలకు అతీతంగా రాజకీయ ఐక్యతను కోరుతూ.. తమిళనాడు భవిష్యత్ కోసం ఐక్యంగా పోరాడదామని ప్రతిపక్ష పార్టీలను ఉద్దేశించి అన్నారు. అఖిలపక్ష సమావేశంలో డీలిమిటేషన్‌తో పాటు, త్రిభాషా సమస్య, నీట్ ప్రవేశపరీక్షపై కూడా చర్చిస్తామని స్టాలిన్ అన్నారు. జాతీయ విద్యావిధానం (%చీజూ%)లో భాగమైన త్రిభాషా సూత్రం అమలుపై తమిళనాడు-కేంద్ర ప్రభుత్వాల మధ్య వివాదం కొనసాగుతోంది. కాగా.. ఈ అంశంపై స్టాలిన్ మరోసారి ఘాటు వ్యాఖ్యలు చేశారు. మరో భాషా యుద్ధం చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు.ం

# నలుగురు మంత్రుల పర్యవేక్షణలో
# కొనసాగుతున్న ఎస్ఎల్ బీసీ టన్నెల్ సహాయక చర్యలు

మొదటి పేజి తరువాయి



ఒక్కసారిగా సొరంగం పైకప్పు కూలిపోయి, 8 మంది అందులోనే చిక్కుకుపోయారు. వారిని కాపాడేందుకు ముమ్మరంగా సహాయక చర్యలు కొన సాగుతున్నాయి. ప్రమాదం జరిగి మూడ్రోజులు కావడంతో టన్నెల్ లో చిక్కుకున్న వారి పరిస్థితి పట్ల తీవ్ర ఆందోళన నెలకొంది. ప్రస్తుతం ఘటన స్థలి వద్ద నలుగురు మంత్రుల పర్యవేక్షణలో రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోంది. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి టన్నెల్ వద్ద కొనసాగుతున్న సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారు. కాగా, రెస్క్యూ టీమ్ లు 13.7 కి.మీ వరకు చేరుకున్నాయి. టన్నెల్ 10.95 కి.మీ వద్ద ఒకటిన్నర అడుగు నీరు నిలిచి ఉన్నట్టు గుర్తించారు. 11.9 కి.మీ వద్ద రెండు అడుగుల మేర నీటి ప్రవాహం ఉన్నట్టు గుర్తించారు. 13వ కి.మీ వద్ద టన్నెల్ బోరింగ్ మెషీన్ వెనుక పరికరాలు దెబ్బతిన్నాయి. బోరింగ్ మెషీన్ వెనుకభాగంలో బురద పేరుకుపోవడంతో కన్వేయర్ బెల్ట్ పనిచేయడంలేదు. 14వ కిలోమీటరు మరో 100 మీటర్ల దూరంలో ఉండనగా.... 6 అడుగుల ఎత్తులో మట్టి, రాళ్లతో పూడిక ఉండడంతో సహాయక చర్యలకు ఆటంకం కలిగింది. టన్నెల్ లో చిక్కుకుపోయిన 8 మంది 14వ కిలోమీటరు వద్దే ఉంటారని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఎండోస్కోపిక్ రోబోటిక్ పుష్ కెమెరాలు తీసుకెళ్లినా, పూడిక కారణంగా ప్రయోజనం కనిపించలేదు. బోరింగ్ మెషీన్ దెబ్బతినడంతో పుష్ కెమెరా టీమ్ లు ముందుకెళ్లలేక ఆగిపోయాయి.

# ప్రపంచంలోని అతిపెద్ద తయారీ కేంద్రాల్లో హైదరాబాద్ ఒకటి అనేలా....

మొదటి పేజి తరువాయి




హైదరాబాద్ ప్రపంచ లైఫ్ సైన్సెస్ రాజధానిగా మారిందని అన్నారు. ఈ సదస్సుతో హైదరాబాద్‌కు అంతర్జాతీయంగా పేరు వచ్చిందని పేర్కొన్నారు. హైదరాబాద్‌లో ప్రపంచ ప్రసిద్ధ ఫార్మా, హెల్త్ కేర్, లైఫ్ సైన్సెస్, బయోటెక్ కంపెనీలు ఉన్నాయని అన్నారు. పరిశోధనలు, ఆవిష్కరణలను ప్రోత్సహించేలా తమ ప్రభుత్వ విధానాలు ఉన్నాయని ఆయన అన్నారు. రాష్ట్రంలో ఉన్నత విద్యపై పెట్టుబడులు బాగా పెరిగాయని వివరించారు. ఎందరో శాస్త్రవేత్తలు, సాంకేతిక నిపుణులు, ఇంజినీర్లను తయారుచేశామని పేర్కొన్నారు. నిపుణుల కృషితో జీనోమ్ వ్యాలీని ఏర్పాటు చేసుకున్నామని ఆయన తెలిపారు. పదేళ్లలో ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా రాష్ట్రాన్ని మారుస్తామని ఆయన అన్నారు. హైదరాబాద్‌లో ఫ్యూచర్ సిటీ, ఏఐ సిటీ సహా భారీ ప్రాజెక్టులు వస్తున్నట్లు చెప్పారు. భారత ఎలక్ట్రిక్ వాహనాల రాజధానిగా హైదరాబాద్ మారిందని అన్నారు. దేశంలోనే అత్యధిక ఎలక్ట్రానిక్ వాహనాల విక్రయం హైదరాబాద్?లోనే నమోదవుతోందని అన్నారు. తెలంగాణ ఆర్టీసీలోకి 3 వేల ఎలక్ట్రిక్ బస్సులను తీసుకువస్తున్నామని ఆయన అన్నారు. ఓఆర్ఆర్ నుంచి ఆర్ఆర్ఆర్ వరకు మాన్యుఫ్యాక్చరింగ్ హబ్‌గా చేస్తామని తెలిపారు. ప్రపంచంలోని అతిపెద్ద తయారీ కేంద్రాల్లో హైదరాబాద్ ఒకటి అనేలా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. చైనా ప్లస్ వన్ అవసరాలు తీర్చే కేంద్రంగా నగరాన్ని అభివృద్ధి చేస్తామని అన్నారు. ప్రపంచం నలుమూలల నుండి పెట్టుబడులను ఆహ్వానిస్తున్నామని తెలిపారు. ఓఆర్ఆర్, ఆర్ఆర్ఆర్‌ను రేడియల్ రోడ్లతో అనుసంధానం చేస్తామని అన్నారు. రేడియల్ రోడ్లకు ఇరువైపులా క్లస్టర్లను అభివృద్ధి చేస్తామని అన్నారు. రాష్ట్రంలో మెగా డ్రైపోర్టును అభివృద్ధి చేస్తామని చెప్పారు. ఆవిష్కరణలు పరిశోధన, తయారీ, నైపుణ్యాల కేంద్రంగా హైదరాబాద్ మారాలని ఆకాంక్షించారు. అమెజాన్ సంస్థ హైదరాబాద్‌లో తన కార్యకలాపాలను విస్తరించిందని తెలిపారు. ఆయా కంపెనీలు ఇక్కడి అనుకూలతలను, ప్రభుత్వ సహకారాన్ని అందిపుచ్చుకోవాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వంతో భాగస్వామ్యం కావాలని దిగ్గజ కంపెనీలను కోరుతున్నామని అన్నారు. సులభతర పారిశ్రామిక విధానంతో మద్దతిచ్చేందుకు కట్టుబడి ఉన్నట్లు పేర్కొన్నారు. దేశ విదేశాల నుంచి పెట్టుబడుల ఆకర్షణలో నెంబర్ వన్‌గా ఉన్నామని చెప్పారు. ఇక్కడ అత్యల్ప ద్రవ్యోల్బణం, అత్యధిక ఉద్యోగాల కల్పన ఉందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. దావోస్ వేదికగా రూ.1.8 లక్షల కోట్ల పెట్టుబడులను సాధించామని అన్నారు. విభిన్న రంగాల్లో 50 వేల ఉద్యోగాలు రానున్నాయని ముఖ్యమంత్రి తెలిపారు. లైఫ్ సైన్సెస్‌లో గత ఏడాది రూ.40 వేల కోట్లకు పైగా పెట్టుబడులు వచ్చాయని అన్నారు. 150కి పైగా ప్రాజెక్టుల్లో ఈ పెట్టుబడులు వచ్చాయన్నారు. ఓఆర్ఆర్, ఆర్ఆర్ఆర్ మధ్య ఫార్మా గ్రామాలను అభివృద్ధి చేస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. ఐదు లక్షలకు పైగా కొత్త ఉద్యోగాలను సృష్టించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. గ్రీన్, ఫార్మా సిటీ వేగంగా అభివృద్ధి చెందుతోందని ఆయన అన్నారు. పెద్ద పెద్ద కంపెనీలు ఎంవోయూలు చేసుకున్నట్లు చెప్పారు. మరో నాలుగు ఎంఎన్‌సీలకు స్వాగతం పలుకుతున్నామని ముఖ్యమంత్రి అన్నారు. పాతికేళ్లుగా హైదరాబాద్‌కు ఫార్మా, ఐటీ, డిజిటల్, హెల్త్ పవర్ హౌస్‌గా పేరు ఉందని ఆయన అన్నారు. ఏఐ హెల్త్ కేర్ సమ్మిట్‌ను గత ఏడాది విజయవంతంగా నిర్వహించినట్లు చెప్పారు.

# అంతులేని విజయాలతో తప్పుల మీద తప్పులు చేశారు..

మొదటి పేజి తరువాయి



తప్పు చేస్తూ ప్రభుత్వంపై మచ్చ తెచ్చేవారిని దూరం పెట్టలేదు. అల్లరి చేసే నాయకులను కట్టడి చేయలేకపోయారు. అందుకే జగన్మోహన్ రెడ్డి వైఫల్యాలను అధిగమించే ప్రయత్నం చేస్తున్నారు చంద్రబాబు. పార్టీతో పాటు ప్రభుత్వంలో క్రమశిక్షణ కట్టు దాటితే పరిస్థితి ఎలా ఉంటుందో చేసి చూపించారు. ఏపీ ఫైబర్ నెట్ చైర్మన్ రాజీనామాను ఆదేశించారు. చేసిన వెంటనే ఆమోదముద్ర వేశారు. వివాదానికి కారణమైన ఐఏఎస్ అధికారిపై బదిలీ వేటు వేశారు. ఎక్కడ పోస్టింగ్ కూడా ఇవ్వలేదు. తాజా చర్యల ద్వారా గీత దాటితే.. పార్టీ నేతలైనా, అధికారులు అయినా చర్యలు తప్పవని స్పష్టమైన హెచ్చరికలు పంపగలిగారు. జాగ్రత్తగా ఉండాలని సంకేతాలు ఇచ్చారు. కొద్ది నెలల కిందటే బాధ్యతలు కొద్ది నెలల కిందట ఏపీ ఫైబర్ నెట్ చైర్మన్ గా జీవి రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. స్వతహాగా న్యాయవాది ఆయన. ప్రశ్నించే తత్వం ఉంది. ఈ తరుణంలో జీవి రెడ్డి, అధికారుల మధ్య కోల్డ్ వార్ జరుగుతుంది. ఈ క్రమంలోనే విషయం తన దాకా రాగానే చంద్రబాబు జీవి రెడ్డిని పిలిపించుకుని మాట్లాడారు. సలహాలు సూచనలు ఇచ్చారు. అయితే దీనిని ఎలా అర్థం చేసుకున్నారో తెలియదు గానీ జీవి రెడ్డి.. ఏపీ ఫైబర్ నెట్ చైర్మన్ పదవితో పాటు టిడిపి ప్రాథమిక సభ్యత్వాన్ని సైతం వదులుకున్నారు. ఈ లేఖ అందగానే సీఎం చంద్రబాబు కూడా క్షణం ఆలస్యం చేయలేదు. వెంటనే ఆమోదముద్ర వేశారు. జీవి రెడ్డి ఎపిసోడ్ ను అంతటితో ముగించారు. ఎండి పై బదిలీ వేటు మరోవైపు ఏపీ ఫైబర్ నెట్ కార్పొరేషన్ ఎండిగా ఉన్న ఐఏఎస్ అధికారి దినేష్ కుమార్ పై బదిలీ వేటు వేశారు. ఒకే ఒక్క నిర్ణయంతో దినేష్ కుమార్ నిర్వహణలోని అన్ని సంస్థలకు విముక్తి కల్పించారు. ఫైబర్ నెట్ కార్పొరేషన్ ఎండితో పాటుగా రియల్ టైం గవర్నెన్స్ కు సీఈఓ గా, గ్యాస్, డ్రోన్స్ కార్పొరేషన్ లకు ఎండిగాను ఆయన కొనసాగుతున్నారు. అన్ని పోస్టుల నుంచి ఆయనను రిలీవ్ చేశారు. సాధారణ పరిపాలన శాఖలో రిపోర్టు చేయాలని ఆదేశించారు. దీంతో అటు ఫైబర్ నెట్ విభాగానికి సైతం ముగింపు పలికారు సీఎం చంద్రబాబు. ఈ ఒకే ఒక్క ఉదంతంతో.. అయితే ఈ ఒక్క ఉదంతంతో చంద్రబాబు పార్టీ నేతలతో పాటు అధికారులకు స్పష్టమైన సంకేతాలు పంపగలిగారు. జీవి రెడ్డి రాజీనామా ఆమోదం, ఎండి దినేష్ పై బదిలీ వేటు ఒకేసారి చేసి.. క్రమశిక్షణ తప్పితే పరిస్థితి ఇలానే ఉంటుందని అందరికీ హెచ్చరించేలా చర్యలు చేపట్టారు. అయితే గతంలో జగన్మోహన్ రెడ్డి ఇలానే చేసి ఉంటే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఈ పరిస్థితి వచ్చి ఉండేది కాదన్న కామెంట్స్ వినిపిస్తున్నాయి.

# హైదరాబాద్ వాసులకు తీవ్ర తాగునీటి సంక్షోభం...

హైదరాబాద్ : హైదరాబాద్ వాసులకు తాగునీటి సమస్య రోజురోజుకీ పెరుగుతోందని మాజీ మంత్రి హరీశ్ రావు ఆందోళన వ్యక్తం చేశారు. ఎ. ఇప్పుడీ ట్వీట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. "కేసీఆర్ పాలనలో హైదరాబాద్ నగరం ఇంతంటి తాగునీటి సంక్షోభాన్ని ఎప్పుడూ చూడలేదు. కానీ నేడు, వేసవి ప్రారంభానికి ముందే బోర్లు ఎండిపోతున్నాయి, భూగర్భజలాలు తగ్గిపోతున్నాయి. ప్రజలు నీటి ట్యాంకర్లను కొనుగోలు చేయవలసి వస్తోంది. కాంగ్రెస్ పాలనలో నీటి సంక్షోభం ఏర్పడిందని చరిత్ర చెబుతోంది, ఇప్పుడు ఇది నిరూపితమైంది. తెలంగాణలో భూగర్భ జల నిల్వలు 2.88 బిలియన్ క్యూబిక్ మీటర్లు తగ్గాయని నివేదికలు పేర్కొంటున్నాయి. ఇది దేశంలోనే అత్యంత దారుణమైన క్షీణతలలో ఒకటి. హైదరాబాద్‌లో 15 శాతం అధిక వర్షపాతం ఉన్నప్పటికీ, భూగర్భజలాలు 1.33 మీటర్లు పడిపోయాయి. కూకట్‌పల్లిలో పరిస్థితి మరింత దారుణంగా ఉంది. అక్కడ భూమికి 25.90 మీటర్ల దిగువకు భూగర్భజలాలు పడిపోయాయి. ఏమి జరుగుతుందో ప్రభుత్వానికి తెలుసా? బీఆర్ఎస్ పార్టీ మిషన్ భగీరథ పైపుల ద్వారా తాగునీటిని అందించింది. అలాగే మిషన్ కాకతీయతో వేలాది సరస్సులను పునరుద్ధరించింది. వేసవిలో కూడా వాటిని నిండుగా ఉంచింది. కానీ కాంగ్రెస్ హయాంలో నీటి వనరులు ఎండిపోతున్నాయి. ప్రభుత్వం పూర్తిగా చర్య తీసుకోలేదు. వారు సరస్సులను నిర్వహించడం, పునరుద్ధరించడంలో విఫలమయ్యారు. హైదరాబాద్‌ను తీవ్రమైన నీటి సంక్షోభం వైపు నెట్టారు. ప్రజలు తాగునీరు, గృహ అవసరాల నీటి కోసం కష్టపడుతుంటే, కాంగ్రెస్ ప్రభుత్వం స్వీయ ప్రమోషన్, రాజకీయ ప్రతీకారంతో బిజీగా ఉంది. హైదరాబాద్ ఎండిపోతోంది. కాంగ్రెస్ బాధ్యత నుంచి పారిపోతోంది. ఇది వారి పాలన వైఫల్యానికి నిదర్శనం" అని హరీశ్ రావు తన ట్వీట్‌లో రాసుకొచ్చారు.

# ఒంగోలులో వైసీపీకి బిగ్ షాక్..
# ఏకంగా 20 మంది కార్పొరేటర్లు జనసేన వైపు...



అమరావతి : : ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి వరుస షాక్‌లు తగులుతున్నాయి.. ఇప్పుడు ఒంగోలులో వైసీపీకి భారీ షాక్ తగలబోతోంది.. వైసీపీలో కీలకంగా ఉన్న మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి ఇప్పటికే జనసేన పార్టీలో చేరగా.. బాలినేని ఆధ్వర్యంలో ఈ రోజు సాయంత్రం జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సమక్షంలో ఆ పార్టీలో చేరరేందుకు సిద్ధమయ్యారు వైసీపీ కార్పొరేటర్లు, కో-ఆప్షన్ సభ్యులు.. పవన్ సమక్షంలో 20 మంది వైసీపీ కార్పొరేటర్లతో పాటు ముగ్గురు కో- ఆప్షన్ సభ్యులు జనసేన తీర్థం పుచ్చుకోనున్నారు.. గత కొద్దికాలంగా జనసేనలో చేరేందుకు వైసీపీ కార్పొరేటర్ల ప్రయత్నాలు కొనసాగుతున్నాయి.. అయితే, పవన్ కల్యాణ్ అందుబాటులో లేకపోవటంతో ఈ కార్యక్రమం పలుసార్లు వాయిదా పడిందని నేతలు చెబుతున్నారు.. గతంలో మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస్‌రెడ్డి.. వైసీపీలో ఉన్న సమయంలో ఆయన ఆశీస్సులతో కార్పొరేటర్లుగా పోటీ చేసి గెలిచారు పలువురు వైసీపీ నేతలు.. అయితే, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి గుడ్‌బై చెప్పిన బాలినేని శ్రీనివాస్ రెడ్డి.. జనసేన పార్టీలో చేరడంతో.. ఆయన వెంటనే నడుస్తామని ప్రకటించారు వైసీపీ కార్పొరేటర్లు.. ఇప్పటికే ఒంగోలు కార్పొరేషన్ ను తమ చేతుల్లోకి తీసుకుంది టీడీపీ.. తాజాగా, 23 మంది సభ్యులు జనసేనలో చేరితే ఒంగోలు కార్పొరేషన్ రాజకీయం మారతుందంటున్నారు రాజకీయ విశ్లేషకులు.. కాగా, వైసీపీ కార్పొరేటర్లు జనసేన వైపు చూసినా.. వారిని అడ్డుకునేందుకు టీడీపీ ప్రయత్నం చేసిందనే ఆరోపణలు కూడా వినిపించాయి.. మొత్తంగా ఇప్పుడు వైసీపీకి షాక్ ఇస్తూ.. ఈ రోజు జనసేన కండువా కప్పుకోవడానికి సిద్ధం అయ్యారు ఒంగోలు కార్పొరేటర్లు..

# మరి కాలం తెచ్చిన కరువా..? కాంగ్రెస్ తెచ్చిన కరువా..?

మొదటి పేజి తరువాయి

ఈ సందర్భంగా వారికి కేటీఆర్ గులాబీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. పేదింటి ఆడపిల్లల వివాహాలకు రూ. లక్షతో పాటు తులం బంగారం ఇస్తానని చెప్పి మోసం చేసిండు రేవంత్ రెడ్డి. రూ. 15 వేలు రైతు భరోసా, రూ. 2 లక్షలు రుణమాఫీ చేస్తా అని మాయ మాటలు చెప్పిండు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చి 450 రోజులు అవుతుంది. రోజుకు ఒకరి చొప్పున 450 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. కేసీఆర్ ప్రభుత్వంలో ఇలాంటి పరిస్థితి లేదు. భారతదేశంలో రైతు ఆత్మహత్యలు అత్యధికంగా తగ్గించింది కేసీఆర్ ప్రభుత్వం అని కేంద్రం పార్లమెంట్‌లో చెప్పింది. కానీ మళ్లా ఆత్మహత్యలు మొదలయ్యాయి. మరి కాలం తెచ్చిన కరువా..? కాంగ్రెస్ తెచ్చిన కరువా..? అర్థం చేసుకోవాలి. కేసీఆర్ మీద కోపంతోనే మేడిగడ్డ రిపేర్ చేయడం లేదు. శివుడు గంగను కిందకు తీసుకువస్తే.. కేసీఆర్ గంగను పైకి తెచ్చిండు. కానీ రైతులకు మాయమాటలు చెప్పి ఓట్లు కొల్లగొట్టారు అని కేటీఆర్ తెలిపారు.

ఎస్ఎల్‌బీసీలో టన్నెల్ కూలిపోతే ఎన్డీఎస్ఏ ఎందుకు రాలేదు..?

కాళేశ్వరంలో ఒక బ్యారేజ్‌లో ఒక పర్రె వడితే.. దానికి కాంగ్రెస్ నేతలతో పాటు మీడియా ప్రతినిధులు కూడా లొల్లి పెట్టిండ్రు. మరి ఇవాళ సుంకిశాల రిటైనింగ్ వాల్ కూలిపోతే ఎవరు మాట్లాడరు. కాంగ్రెస్, బీజేపోడు నోరెత్తడు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ కూలిపోతే మాట్లాడరు. ఖమ్మం వద్ద పెద్దవాగు కొట్టుకుపోతే ఎవరు మాట్లాడరు. రేవంత్ రెడ్డికి రక్షణ కవచంలా బీజేపీ ఉంది. కాళేశ్వరంలో ఒక పిల్లర్‌కు పర్రె వడితే.. ఎన్డీఎస్ఏ వాలిపోయింది. మరి ఇవాళ ఎస్ఎల్‌బీసీలో టన్నెల్ కూలి దాదాపు 72 గంటలు అవుతుంది మరి ఎందుకు ఎన్డీఎస్ఏ రాలేదు. ఏ బీజేపోడు మాట్లాడడు. కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఎందుకు మాట్లాడం లేదు. ఏం ఇబ్బంది వచ్చింది. సుంకిశాల కూలిపోతే గవినోళ్ల శ్రీనివాస్ ఆర్టీఐ కింద రఖాస్తు పెట్టుకుంటే.. ఇది దేశ భద్రతకు సంబంధించిన అంశం.. సమాధానం ఇవ్వమని చెప్పారు అని కేటీఆర్ గుర్తు చేశారు.

కేసీఆర్ పార్టీని ఖతం చేయాలన్నదే ఆలోచన :- ఈ రెండే కాదు.. ఎన్నికల ప్రచారంలో మోదీ వచ్చి.. కాంగ్రెస్ పార్టీ అవినీతి ప్రభుత్వాన్ని నడుపుతుంది.. ఆర్ఆర్ ట్యాక్స్ వసూలు చేస్తున్నారని ప్రధాని గర్జించిండు. కానీ ఇంత వరకు చర్య లేదు. రేవంత్ రెడ్డి బామ్మర్ది కంపెనీ శోధా 2 కోట్ల లాభం ఆర్జించింది. అమృత్ స్కీంలో రూ. 1137 కోట్ల కాంటాక్ట్ ఇచ్చిండు బామ్మర్ది కంపెనీకి రేవంత్ రెడ్డి. దీని మీద విచారణ చేయాలని సంబంధిత కేంద్రమంత్రికి ఫిర్యాదు చేశాం. ఆరు నెలలు అవుతుంది.. ఇప్పటి వరకు స్పందన లేదు. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై ఈడీ రైడ్ అయింది.. ఏం జరిగిందో తెలియదు కానీ ఇప్పటి వరకు ఎవరూ నోరు విప్పడం లేదు. ఇవన్నీ దేనికి సంకేతం.. ఎవరు ఎవర్ని కాపాడుతున్నారు. రేవంత్ రెడ్డి బీజేపీ మీద పల్లెత్తు మాట మాట్లాడం లేదు. కేసీఆర్ మీదనే మాట్లాడుతున్నడు. ఈ రాష్ట్రంలో కేసీఆర్ పార్టీ ఉంటే.. కాంగ్రెస్, బీజేపీ ఆటలు సాగవని తెలుసు కాబట్టి.. ఆ ఇద్దరు కలిసి కేసీఆర్ పార్టీని ఖతం చేయాలన్నదే ఆలోచన. అసెంబ్లీ ఎన్నికల్లో కుమ్మక్కై సక్సెస్ అయ్యారని కేటీఆర్ తెలిపారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తామంటే స్వాగతిస్తాం: బండి సంజయ్

మొదటి పేజి తరువాయి

42 శాతం అంటున్నారని, అప్పుడు బీసీలకు 32 శాతమే అవుతుందని ఆయన అన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, ఉపాధి రంగాల్లో బీసీలకు ఇప్పటి వరకు 27 శాతం ఇస్తున్నారని, ఇప్పుడు 32 శాతం అంటే ఐదు శాతమే పెరిగినట్లు అవుతుందని విమర్శలు గుప్పించారు. 42 శాతం బీసీలకు అని చెప్పి, 10 శాతం ముస్లింలకు ఇస్తున్నారని ఆయన అన్నారు. రాష్ట్రంలో 3.90 కోట్ల ఆధార్ కార్డులు ఉన్నాయని, ఆధార్ కార్డు తీసుకోని వారు మరో 30 లక్షల మందికి పైగా ఉండి ఉంటారని బండి సంజయ్ అన్నారు. తెలంగాణలోని సుమారు 4.30 కోట్ల జనాభాలో ప్రభుత్వం నిర్వహించిన సర్వేలో 3.7 కోట్లు అని ఎందుకు వచ్చిందని ప్రశ్నించారు. అందుకే కులగణన తప్పు అని చెబుతున్నామని వ్యాఖ్యానించారు.

# కేంద్రం మెడలు వంచి ప్రత్యేక హోదా తెస్తా అన్నావ్... ఏమైంది జగన్: మంత్రి లోకేశ్ సెటైర్లు

అమరావతి : బడ్జెట్ సమావేశాలలో భాగంగా గవర్నర్ ప్రసంగానికి శాసనమండలిలో ధన్యవాదాలు తెలిపే క్రమంలో మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ మాజీ సీఎం, వైసీపీ అధినేత జగన్‌పై సెటైర్లు వేశారు. ఐదేళ్లు అధికారంలో ఉన్న జగన్ కేంద్రం మెడలు వంచి రాష్ట్రానికి ప్రత్యేక హోదా తెస్తానంటూ ఊదరగొట్టారని, చివరికి ఏమైందని ఎద్దేవా చేశారు. ఇక గవర్నర్ ప్రసంగంలో నాలుగు లక్షల మందికి ఉద్యోగావకాశాలు కల్పించామని ముందే ఎలా చెబుతారంటూ విపక్ష నేత బొత్స సత్యనారాయణ ప్రశ్నించారు. దానికి మంత్రి లోకేశ్ సమాధానమిస్తూ... రాష్ట్రంలో కూటమి సర్కార్ ఏర్పడిన తర్వాత రాష్ట్రానికి రూ. 13 వేల కోట్ల పెట్టుబడులు తీసుకొచ్చామని తెలిపారు. పెట్టుబడులు పెట్టగానే ఉద్యోగాలు వస్తాయని తాము చెప్పడం లేదన్న మంత్రి.. కొత్త ప్రాజెక్టుల వల్ల ఉపాధి అవకాశాలు పెరుగుతాయనడంలో తప్పేముందని పేర్కొన్నారు. పరిశ్రమలు వచ్చిన తర్వాత ఉద్యోగాలు పెరుగుతాయని చెప్పుకొచ్చారు. ఇక ఐదేళ్ల వైసీపీ పాలన చూసి, తాము ముందే రాష్ట్రంలో డబుల్ ఇంజిన్ సర్కార్ వస్తుందని చెప్పామని మంత్రి నారా లోకేశ్ తెలిపారు.

శాసనమండలిలో వైసీపీ సభ్యుల వ్యాఖ్యలకు మంత్రి లోకేశ్ సమాధానం

రాష్ట్ర ప్రయోజనాల కోసం బేషరతుగా చంద్రబాబు, పవన్ కల్యాణ్ కేంద్రానికి మద్దతు ఇస్తున్నారని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు చెప్పే తీర్మానంపై వైసీపీ ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి చేసిన వ్యాఖ్యలకు మంత్రి నారా లోకేశ్ తీవ్రం అభ్యంతరం వ్యక్తం చేశారు. మేం పదవులు అడగలేదు, రాష్ట్రాన్ని కాపాడాలని మాత్రమే కోరామని మంత్రి తెలిపారు. విశాఖ ఉక్కు పరిరక్షణకు రూ.13 వేల కోట్లు తెచ్చామని, స్టీల్ ప్లాంట్ ను కాపాడుకున్నామని గుర్తు చేశారు. అలాగే రైల్వే జోన్ తీసుకురావడంతో పాటు పోలవరం, అమరావతికి నిధులు తెచ్చామన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారం ఏపీకి చాలా అవసరమని, అందుకే తాము బేషరతుగా ఎన్డీఏలో చేరామన్నారు. ఐదేళ్లలో మీరు తీసుకురాలేని నిధులు తాము 9 నెలల్లో తెచ్చామని చెప్పారు. రాష్ట్ర సర్వతో ముఖాభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామని మంత్రి లోకేశ్ స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చాక 6.5 లక్షల కోట్లపెట్టుబడులు పెట్టడానికి ఒప్పందాలు జరిగాయన్నారు. ఇప్పుడు పెట్టుబడులు పెడితే ఉద్యోగాలు వచ్చేసరికి రెండు, మూడు సంవత్సరాలు పడుతుందన్నారు. ఉద్యోగావకాశాలు కల్పించామని మాత్రమే తాము చెప్పామని, ఉద్యోగాలు ఇచ్చామని తాము ఎక్కడా చెప్పలేదని వివరణ ఇచ్చారు. దళితుల గొంతు నొక్కుతున్నారని వైసీపీ సభ్యులు చేసిన ఆరోపణలకు మంత్రి లోకేశ్ తీవ్రంగా స్పందిస్తూ... దళితులపై దాడులు చేసింది ఎవరో, చంపి డోర్ డెలివరీలు చేసిన వారు ఎవరో ప్రజలందరికీ తెలుసని అన్నారు.

ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి ఆరోపణలపై మంత్రి లోకేశ్ కౌంటర్

ఏపీ అసెంబ్లీ సమావేశాలు రెండో రోజు కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా 19మంది వైస్ చాన్సలర్లలో ఒకేసారి 17 మందిని బలవంతంగా రాజీనామా చేయించారని ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు మంత్రి నారా లోకేశ్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. వీసీలను బెదిరించి రాజీనామాలు చేయించామని ఆధారాలు ఇవ్వాలని కోరారు. ఆధారాలు ఇస్తే ఇప్పుడే విచారణకు ఆదేశిస్తానన్నారు. అనవసరమైన ఆరోపణలు చేయడం కాదు, ఆరోపణలు నిరూపించాలని మంత్రి లోకేశ్ సవాల్ విసిరారు. వైస్ చాన్సలర్లను మేం బెదిరించడం ఏమిటి? గవర్నర్ ఆధ్వర్యంలో యూనివర్సిటీలు నడుస్తాయని, ఎవరు బెదిరించారో చెప్పమనండి అంటూ మంత్రి మండిపడ్డారు. గతంలో ఏపీపీఎస్సీ ఛైర్మన్ ను రూమ్ లోకి వెళ్లకుండా తాళం వేసిన మీరా మాట్లాడేది? అంటూ అసహనం వ్యక్తం చేశారు. మీ వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకోవాలని తెలిపారు. వీసీలు తప్పుచేశారు కనుకే రాజీనామా చేసి వెళ్లిపోయారని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు. వీసీ పదవుల కోసం 500 మంది దరఖాస్తు చేశారని, గత ప్రభుత్వం మాదిరి ఆ పోస్టులను ఒకే వర్గానికి కట్టుబట్టలేదన్నారు. సామాజిక న్యాయం చేశామని, విద్యావేత్తలను వీసీలుగా నియమించినట్లు తెలిపారు. గతంలో ఏపీపీఎస్సీ ఛైర్మన్ రూమ్ కి తాళాలు వేశారు. బెదిరించడం, భయపెట్టడం, బయటకు పంపడం మీ అలవాటు అని దుయ్యబట్టారు. ముఖ్యమంత్రి సభలకు మీలా మేం స్కూలు పిల్లలను పంపలేదని మంత్రి లోకేశ్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. పరదాలు కట్టుకొని తిరగడం, తీర్పులు చెప్పిన జడ్జిల భార్యలపై పోస్టులు పెట్టడం మీ వాళ్లకు అలవాటు, ఈ కేసులో ఇప్పటికే కొందరు జైలులో ఉన్నారని మంత్రి లోకేశ్ చెప్పారు.

# గంగా, యమున, సరస్వతి నదుల ఆధ్యాత్మిక సంగమం మహా కుంభమేళ లో భాగంగా కుటుంబ సమేతంగా త్రివేణి సంగమంలో పవిత్ర స్నానం ఆచరించిన లితెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్, మాజీ మంత్రి వర్యులు డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి, సునీతమ్మ దంపతులు..!!




వికారాబాద్ జిల్లా ప్రతినిది(జనం రిపోర్టర్ ):దైవానుభూతినిచ్చే గంగా, యమునా, సరస్వతి నదుల సంగమ ప్రదేశం ఆధ్యాత్మిక క్షేత్రంలో వియ్యంకులు రమణారెడ్డి, చాముండేశ్వరి దంపతులు, కూతురు మనిషా రెడ్డి, అల్లుడు హిమదీప్ రెడ్డి లతో కలిసి మహా కుంభమేళ స్నానాంతరం పవిత్ర పూజలు నిర్వహించిన సునీతమ్మ, మహేందర్ రెడ్డి దంపతులు."సర్వేజనా సుఖినోభవంతు" అంటూ ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని సునీతమ్మ, మహేందర్ రెడ్డి దంపతులు ఆకాంక్షించారు...

# విద్యుత్ షాక్ తో మరణించిన నలుగురికి ఒక్కొక్కరికి 20 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా చెల్లించాలి



పెదకాకాని (జనం రిపోర్టర్ ):గుంటూరు జిల్లా పెదకాకాని కాళీ గార్డెన్స్ ఆవుల సంఘము లో ప్రమాద వశాత్తు విద్యుత్ సాకుతో మరణించిన ప్రదేశాన్ని పరిశీలించి పెదకాకాని సిపిఐ కార్యాలయం లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న నియోజకవర్గ కార్యదర్శి సత్యనారాయణ (బుజ్జి) వ్యవసాయ కార్మికులు పొట్టకూటి కోసం ఆవుల సంఘంలో పని చేసుకుంటూ జీవిస్తూ సోమవారం నాడు ఐదు గంటలకు ఆవు పేడ మరియు మూత్రము నిలువచేసే బావిలోకి దిగి క్లీన్ చేస్తూ ఉండగా ప్రమాద వశాత్తు మరణించడం అత్యంత బాధాకరమన్నారు కష్టించి పని చేసి కుటుంబాలను పోషించే చనిపోతే మన కుటుంబ పోసన భారంగా మారి పిల్లలను పెంచి పోషించటంతో పాటు నానా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు కనుక మృతి చెందిన కార్మికుల ప్రతి కుటుంబానికి నష్టపరిహారంగా 20 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా చెల్లించడంతోపాటు ప్రతి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి రెంటాల కుమారి షేక్ ఆశబి నాయుడు గంగా దర్శి లింగారావు మండే రవీంద్రబాబు ఆర్థల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నాడు ప్రత్యేక హెూదా.. నేడు ప్రతిపక్ష హెూదా అంటున్నాడు : అర్థమైందా రాజా !



పెదకాకాని (జనం రిపోర్టర్ ):తెదేపా నేత మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావుఐదేళ్లూ సీఎంగా ప్రజలను ఎన్నో రకాలుగా మోసం చేస్తూ వచ్చిన జగన్, అధికారం కోల్పోయిన తర్వాత తన సహజసిద్ధమైన స్వభావాన్ని వదులుకోలేకపోతున్నారనీ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు విమర్శించారు. మంగళవారం నాడు గుంటూరు జిల్లా పొన్నూరు నియోజకవర్గ పెద్దకాకాని మండల కార్యాలయంలో కూటమి నేతలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జగన్ తన మోసపూరిత బుద్ధిని వదులుకోలేక పోతున్నాడని ఆరోపించారు. అక్రమాలు, అరాచకాలు.. దుర్మార్గాలు చేసిన వ్యక్తులంతా కట కటాల పాలే! అని స్పష్టం చేశారు. ధాన్యం కొనుగోలు విషయంలో రైతులు ఆనందంగా ఉన్నారని, బకాయిలు పెట్టి వెళ్లిపోయిన జగన్ రైతులకోసం ఏం మాట్లాడతారని విమర్శించారు. మాట్లాడడానికి ప్రతిపక్ష హెూదా కావాలని జగన్ పరాకాష్టకు నిదర్శనం అన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ముందు రోజు శివరాత్రి పండుగ నేపథ్యంలో మరుసటి రోజు జరిగే ఎన్నికల్లో ప్రతి ఓటరూ వచ్చి ఓటు హక్కు వినియోగించుకునేలా కూటమి నాయకులు బాధ్యత తీసుకోవాలన్నారు. ఎన్నికల రోజు పరిస్థితిని ఎప్పటికప్పుడు కేంద్ర కార్యాలయం నుంచి సీఎం చంద్రబాబు నాయుడు మంత్రి లోకేష్ గారు పర్యవేక్షిస్తారని తెలిపారు. శాసనసభ్యులు ధూళిపాళ్ల నరేంద్ర గారి నేతృత్వంలో కూటమి నాయకులంతా కలిసికట్టుగా పట్టభద్రుల ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ విజయానికి కృషి చేయాలి అని కూటమి నేతలకు పిలుపునిచ్చారు.



# సిపిఎస్ పెన్షన్ స్కీం ను రద్దుచేసి ఓ పి ఎస్ అమలు చేయాలి టి ఎస్ సి పి ఎస్ ఇ యు మార్చి 2 న చలోహైదరాబాద్

## ఇందిరాపార్క్ వద్ద ధర్నా

## టి ఎస్ సి పి ఎస్ ఇ యు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి గౌస్




ఆత్మకూర్ వనపర్తి జిల్లా ప్రతినిధి(జనం రిపోర్టర్ ):తెలంగాణ రాష్ట్ర కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో సిపిఎస్ విధానం రద్దు చేయాలని యుపిఎస్ పై యుద్ధభేరి ప్రకటిస్తూ హైదరాబాదులోని ఇందిరా పార్క్ వద్ద మార్చి 2 వ తారీకు ఆదివారం చేపట్టబోయే ధర్నా కార్యక్రమం జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎంపీ గౌస్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మంగళవారం పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాల ఎంపీడీవో కార్యాలయాల వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు ఎండి గౌస్ మాట్లాడుతూ వనపర్తి జిల్లాలోని 15 మండల కేంద్రాల నుంచి వనపర్తి జిల్లా కేంద్రం నుండి అధిక సంఖ్యలో సిపిఎస్ ఉద్యోగులు, ఉపాధ్యాయులు ధర్నా కార్యక్రమానికి తప్పనిసరిగా హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారుఈ కార్యక్రమంలో టీఎస్ సీపీఎస్ఈ యు రాష్ట్ర కార్యదర్శి మోహన్ బాబు జిహెచ్ఎం మద్దిలేటి, ఎంపీడీవో శ్రీపతిట్ , ఎంపీఓ శ్రీరామ్ రెడ్డి సూపరింటెండెంట్ పార్వతమ్మ, నితిన్ జూనియర్ అసిస్టెంట్ రమేష్ ఓ ఎస్ చెన్నయ్య జయమ్మ త్రివేణి తదితరులు పాల్గొన్నారు

# ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో రాజ్యాంగ హక్కులను కోల్పోయిన మాదిగ మాదిగ ఉపకలాలు

పెదకాకాని దుగ్గిరాల(జనం రిపోర్టర్ ):8 దశాబ్దాల ...రిజర్వేషన్ల అసమాన పంపిణీ వలన ...సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా తీవ్రంగా నష్టపోయిన...
మాదిగ ఉపకులంతో పాటు మిగిలిన ఉప కులాలకు
స్పెషల్ ప్రొవిజన్స్ (ప్రత్యేక సదుపాయాలు / అవకాశాలు) కలుగజేయాలి"
భారత జాతీయ కమిషన్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కమిషన్ లకు
...
ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ లీగల్ సెల్ కన్వీనర్ చిలువూరు నాగరాజు మాదిగ ఫిర్యాదు.

అంబేద్కర్ రాజ్యాంగం ఆర్టికల్ 338 ,ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కమిషన్ యాక్ట్ 2019 ప్రకారం సమగ్ర అధ్యయనం చేసి ప్రభుత్వాల నిర్లక్ష్యం బాధ్యా రాహిత్యం వలన సామాజికంగా ఆర్థికంగా తీవ్రంగా నష్ట పోయిన / రాజ్యాంగ హక్కులను కోల్పోయిన మాదిగ ఉపకులంతో పాటు మిగిలిన ఉపకులాలకు ప్రత్యేక సదుపాయాలు / అవకాశాలు కల్పించాలని డిమాండ్కేంద్రంలో మరియు రాష్ట్రంలో 8




దశాబ్దాల రిజర్వేషన్ల అసమాన పంపిణీ వలన సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా తీవ్రంగా నష్టపోయిన వెనుక బడిన ల్లోని మాదిగ మిగిలిన ఉపకులాలకు ...సదరు నష్టాన్ని రూపాపడానికి సదరు ఉపకులాలకు అంబేద్కర్ రాజ్యాంగం ఆర్టికల్ 338 ఆర్టికల్ 338 ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ షెడ్యూల్డ్ కాస్ట్స్ యాక్ట్ 2019 ప్రకారం



..."స్పెషల్ ప్రొవిజన్స్ ప్రత్యేక సదుపాయాలు అవకాశాలు కలుగజేయాలని గౌ. శ్రీ ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ నేతృత్వంలో ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ లీగల్ సెల్ కన్వీనర్ న్యాయవాది చిలువూరు నాగరాజు మాదిగ డిమాండ్ చేశారు. 8 దశాబ్దాల గణతంత్ర భారత దేశంలో రిజర్వేషన్లు అమలు అయిన 8 దశాబ్దాల సుదీర్ఘ కాలంలో రిజర్వేషన్ల అసమాన / ఏక ధ్రువ పంపిణీ వలన జాతీయ స్థాయిలో / కేంద్రంలో మరియు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో మాదిగ మిగిలిన ఉప కులాలు సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా తీవ్రంగా నష్టపోయాయని సదరు నష్టాన్ని పూడ్చడానికి / రూపుమాపడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నష్ట పరిహారాన్ని చెల్లించే విధంగా సదరు ఉపకులాలకు సామాజిక ఆర్థిక % రాజకీయ రంగాలలో " స్పెషల్ ప్రొవిజన్స్ (ప్రత్యేక సదుపాయాలు / అవకాశాలు) కలుగజేయాలని ఫిర్యాదు చేస్తున్నట్టు తెలియజేసారు. ప్రభుత్వాల నిర్లక్ష్యం బాధ్యతా రాహిత్యంతో వలన సదరు ఉపకులాలకు అంబేద్కర్ రాజ్యాంగం కల్పించిన రాజ్యాంగ హక్కులు ...ఆర్టికల్ 14 సమానత్వ సామాజిక రక్షణ , ఆర్టికల్ 15 సమానత్వ సామాజిక రక్షణలో వివక్షత నిషేధం మరియు ఆర్టికల్ 16 సమానత్వ సామాజిక రక్షణకై సమాన ప్రభుత్వ ఉద్యోగ అవకాశాల కల్పనలో వివక్ష నిషేధం లకు 8 దశాబ్దాల నుండి తీవ్ర విఘాతం కలిగిందని తత్కారణంగా కొన్ని ఉపకులాల సంక్షేమం అభివృద్ధి కుంటు పడటమే కాకుండా వాటి మనుగడే ప్రశ్నార్థకం అయ్యిందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల దమన నీతి వలన కేవలం ఒకే మాల సామాజిక వర్గానికి మాత్రమే సింహ భాగం / గరిష్టంగా దాని జనాభాకు మించి అవకాశాలు దక్కడం వలన రిజర్వేషన్ల దోపిడీ జరిగిందని తత్కారణంగా రాజ్యాంగ ఉల్లంఘనకు దారి తీసిందని ఈ పర్యావసానాలన్నిటికి ప్రభుత్వాలు వెలగబెట్టిన రాజకీయ పార్టీలే పూర్తి బాధ్యత వహించవలసి ఉంటుందన్నారు. సమస్యను పరిష్కరించకుండా రాజకీయ పార్టీలు తన స్వార్థ రాజకీయాల కోసం ఏదో ఒక సామాజిక వర్గానికి కొమ్ము కాచి తమ పబ్బం గడుపుకోవడం కోసం ఓటు బ్యాంక్ రాజకీయాలకు పాల్పడటం గర్హనీయం.ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో రిజర్వేషన్ల అసమాన పంపిణీపై అన్యాయానికి గురైన మాదిగ ఉపకులం సామాజిక ఉద్యమాల ఫలితంగా ప్రభుత్వాలు కమిషన్లను నియమించడం జరిగింది. 1964 లో జస్టిస్ లోకూర్ కమిషన్, 1996 లో జస్టిస్ రామ చంద్రరాజు కమిషన్2007 లో జస్టిస్ ఉషా మెహ్రా కమిషన్ లు %బాజ% రిజర్వేషన్ల అసమాన పంపిణీని నిరోధించి అన్ని ఉప కులాలకు సమాన అవకాశాలు కల్పించడానికి సదరు కమిషన్లు నియమించ బడ్డాయి. సమగ్ర అధ్యయనం తర్వాత రిజర్వేషన్ల అసమాన పంపిణీ తత్కారణంగా ఓకే మాల సామాజిక వర్గం తన జనాభాకు మించి అవకాశాలు కొల్లగొట్టడం వలన మిగిలిన సామాజిక వర్గాలు వారి జనాభా దామాషా ప్రకారం అవకాశాలు అందక సామాజిక వర్గాలు అంధకారంలోకి నెట్టివేయబడిన ద్రగ్విషయాన్ని తేట తెల్లం చేస్తూ ...భవిష్యత్ లో ఇలాంటి విషమ పరిస్థితులను నిరోధించడానికి వారికి ఇక నుంచి సమాన అవకాశాలు కల్పించడానికి అనుకూలంగా తమ నివేదికలు సమర్పించాయి. అందు జస్టిస్ లోకూర్ కమిషన్ అయితే %బాజ% ల్లో ఒకే మాల సామాజిక వర్గం అవకాశాలను కొల్లగొట్టడం వలన మిగిలిన మాదిగ మాదిగ ఉపకులాలకు తీవ్ర అన్యాయం జరిగిందని రూఢీ చేస్తూ సదరు మాల సామాజిక వర్గం రిజర్వేషన్ల అవకాశాలను కొన్ని దశాబ్దాలు గరిష్టంగా కొల్లగొట్టడం వలన అగ్ర వర్ణాలతో పోటీ పడేంతగా అన్ని విధాల అభివృద్ధి చెందింది కాబట్టి సదరు మాల సామాజిక వర్గాన్ని అసలు లిస్ట్ నుండి తొలగించాలని నివేదిక సమర్పించింది. కానీ ఏం ప్రయోజనం? కంటి తుడుపు చర్యగా కమిషన్లు నియమిస్తున్న ప్రభుత్వాలు వాటి నివేదికలు అమలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నాయి బాధ్యతా రాహిత్యంగా ప్రవర్తిస్తున్నాయి. అన్ని అసమానతలుఅకృత్యాలకు ప్రభుత్వాలు ప్రభుత్వాలను నడుపుతున్న కుహనా రాజకీయ పార్టీలే కారణమన్నది కళ్ళ ముందు కనబడుతున్న కటిక నిజం. కావున రిజర్వేషన్ల అమలులో దశాబ్దాల నుండి నెలకొన్న అసమానతలపై తత్కారణంగా ఉద్భవించిన రాజ్యాంగ హక్కుల ఉల్లంఘనల పై సమగ్రమైన కూలంకుశ అధ్యయనం చేసి సదరు ఉల్లంఘనలు / వికృతాలను రూపుమాపి అన్యాయానికి గురైన మాదిగ మాదిగ ఉప కులాల రాజ్యాంగ హక్కులను పునరుద్ధరించే విధంగా రక్షణ కల్పించే విధంగా సత్వర నిర్దిష్ట చర్యలు గైకోనాలని విజ్ఞప్తి చేస్తున్నాను. ఉద్యమ నమస్సులతో...చిలువూరు. నాగ రాజు మాదిగ.న్యాయవాది,
ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ లీగల్ సెల్ కన్వీనర్

# చెరుకు రైతుల సమస్యలను పరిష్కారం చేయకపోతే ఉద్యమిస్తాం

## చెరుకు రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు జిఎస్ గోపి



అమరచింత వనపర్తి జిల్లా ప్రతి నిధి(జనం రిపోర్టర్ ): తెలంగాణ చెరుకు రైతు సంఘం వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కృష్ణవేణి సుగర్ ఫ్యాక్టరీ జనరల్ మేనేజర్ కు చెరుకు రైతుల సమస్యలపై వినతి పత్రం అందించారు. జరిగింది. ఈ సందర్భంగా చెరుకు రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు జిఎస్ గోపి, రైతు సంఘం రాష్ట్ర నాయకులు ఎండి జబ్బార్ లు మాట్లాడుతూ చెరుకు పండిస్తే లక్షల రూపాయలు లాభం వస్తుందని యాజమాన్యం అధికారులు చెబితే 2010-11 సంవత్సరం నుండి చెరుకు పంటను రైతులు పండించడం ప్రారంభించారు మొదట్లో డ్రిప్పు సబ్సిడీ, విత్తన సబ్సిడీ, పెట్టుబడి సాయం ఇలా అనేక రకాల సహకారాలు రైతులను నమ్మి చాలామంది రైతులు చెరుకు పంటను సాగు చేశారు. కానీ ఇప్పుడు అన్ని రకాల సబ్సిడీలు ఎత్తివేసి మద్దతు ధర ఇవ్వకుండానే చెరుకు కటింగ్ చేశారు అయినప్పటికీ ఎనిమిది సంవత్సరాల నుండి ఎరువుల ధరలు పురుగుమందులు ధరలు కోత కూలీలు ధరలు పెరిగినప్పటికీ ఫ్యాక్టరీ నమ్మి మద్దతు ధర ఇస్తుందని ఆశించి అన్నిటిని తట్టుకొని సాగు చేస్తున్నారు. కానీ మద్దతు ధర కూడా ఇవ్వడం లేదు. రైతులుగా మేము అడుగుతే రికవరీ ప్రకారం ఇస్తామనడం ఎంతవరకు సమంజసం రికవరీ అంశం పరిశ్రమకు సంబంధించింది. ఇందులో రైతులకు రికవరికి ఎలాంటి సంబంధం ఉంది. మీరు ఇచ్చిన విత్తనమే రైతులు సాగు చేస్తున్నారు. మీరు పర్మిట్ చేస్తేనే రైతులు కట్ చేస్తున్నారు. కావున మద్దతు ధర వెంటనే రైతులకు ఇవ్వాలి. చెరుకు పంట కటింగు జరిపి 40 రోజులు గడుస్తున్న రైతుల అకౌంట్లో డబ్బులు జమ కానందుకు రైతులు ఆందోళనలు గురవుతున్నారు. కావున చెరుకు కటింగ్ చేసిన 15 రోజుల్లో రైతుల ఖాతాలో డబ్బులు వేయాలి, ఆలస్యమైనచో 16% వడ్డీతో ఇవ్వాలి. షూరిటీ కింద పరిచయం లేని రైతులతో ఫీల్డ్ మ్యాన్లు సంతకాలు చేయించడం ఆపాలి. ఇప్పటివరకు సూర్యుడి కింద పట్టుకున్న డబ్బులను రైతు ఖాతాలో వెంటనే జమ చేయాలి. అధిక టన్నుజే మరియు రికవరీ వచ్చే విత్తనాన్ని మాత్రమే పరిశ్రమ వారు సరఫరా చేయాలి. ఈ సమస్యలు పరిష్కారం చేయకపోతే రైతులను సమీకరించి ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చెరుకు రైతు సంఘం జిల్లా నాయకులు అరుణ్ కుమార్, వెంకట్ రాములు, వెంకటేశ్వర్లు, శివలక్ష్మి ,సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# డీలర్లు ఎండియు ఆపరేటర్లు సమీక్ష సమావేశం



గుడిబండ(జనం రిపోర్టర్ ):మండల కేంద్రంలో తహశిల్దార్ కార్యాలయంలో సివిల్ సప్లై డిప్యూటీ తహశిల్దార్ నవీన్ కుమార్ మరియు డిప్యూటీ తహశిల్దార్ కళ్యాణ్ చక్రవర్తి డీలర్లు ఎండియు ఆపరేటర్లు సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా సి ఎస్ డి టి నవీన్ కుమార్ మాట్లాడుతూ డీలర్లు ఎండియు ఆపరేటర్లు ఒకటవ తేదీని రేషన్ కార్డుదారులకు రేషన్ సకాలంలో సక్రమంగా పంపిణీ చేయాలి తూకాలలో మోసం లేకుండా చక్కెర 500 గ్రా 17 రూ కిలో కందిపప్పు 67 రూ మాత్రమే కార్డు లబ్ధిదారులు దగ్గర తిసుకోవాలి యండియు ఆపరేటర్లు ఒక చౌకదానపు డిపో లబ్ధిదారులకి రేషన్ పంపిణీ చేసిన తర్వాత మరో రేషన్ షాపు స్టార్ట్ చేయాలి ఆరోజుకి ఆరోజే రిటర్న్ చేయాలి మీ గ్రామాల్లో రేషన్ దుకాణాల దగ్గర కార్డు లబ్ధిదారులు పిలిపించి ఈ కేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలి అని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో డీలర్లు ఎండియు ఆపరేటర్లు వీఆర్వో రాజు పాల్గొన్నారు

# శ్రీవాణి జూనియర్ కళాశాల వార్షికోత్సవ వీడ్కోలు సంబరాలు...




పెద్దపల్లి:(జనం రిపోర్టర్ ):పెద్దపల్లి: ఫిబ్రవరి 25. మంగళవారం సుల్తాన్ బాద్ శ్రీవాణి జూనియర్ కళాశాల వార్షికోత్సవ రోజు సీనియర్ విద్యార్థులకు వీడ్కోలు సమావేశం విజయ ఏసీ గార్డెన్స్ లో నిర్వహించడం జరిగింది, ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీమతి రేకులపల్లి విజయ పాల్గొనడం జరిగింది. విద్యార్థు లను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ.. శ్రీవాణి కళాశాల సుల్తానాబాద్ లో పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో ఎప్పుడు ముందుంటుంది, అలాగే విద్యార్థులు కూడా రాబోయే పరీక్షలలో లో మంచి ఉత్తీర్ణత శాతం సాధించాలని కోరడం జరిగింది. ప్రతి విద్యార్థి తమ తల్లిదండ్రుల మాటలను తూచా తప్పకుండా పాటిస్తే,అవి రాబోయే కాలంలో మన ఎదుగుదలకు




దోహదపడతాయని తెలియజేయడం జరిగింది. 2023 -24 విద్యా సంవత్సరంలో అద్భుత ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేయడం జరిగింది. అదేవిధంగా ఈ విద్యా సంవత్సరం క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి రేకులపల్లి శశాంక ప్రత్యక్షంగా పాల్గొనక, పోయిన వర్చువల్ ద్వారా, విద్యార్థులకు శుభాకాంక్షలు తో పాటు రాబోయే పరీక్షలలో మంచి ఫలితాలు సాధించాలని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమానికి శ్రీవాణి కళాశాల మాజీ ప్రిన్సిపల్ పురెల్ల సదనందం, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ బాలు, అధ్యాపక అధ్యాపకేతర బృందం, విద్యార్థి విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రిహాన గారి సహకారంతో నిరుపేదలకు బట్టలు పంపిణీ



పొదిలి(జనం రిపోర్టర్ ):దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫుడ్ కలెక్షన్ మరియు పాత బట్టలు కలెక్ట్ చేసి నిరుపేదలకు మరియు యాచకులకు పంపిణీ చేస్తూ వస్తున్నారు. ఈ క్రమంలో ఫౌండేషన్ సభ్యులు మిగిలిన భోజనాన్ని బట్టలన్నీ నిరుపేదలకి అందజేయాలి అనుకుంటే 8500009928 నెంబర్ కు సంప్రదించమని తెలియజేయడం జరిగింది ఈ పిలుపుమేరకు పొదిలి వాస్తవ్యులు శ్రీ ఎస్.కె రెహానా గారు వారి పిల్లల బట్టలను ఫౌండేషన్ కి అందజేయడం జరిగింది ఫౌండేషన్ నిర్వాహకులు ఆ ఆ బట్టలను భద్రపరిచి ఈరోజు పొదిలిలోని కాలేజీ రోడ్డులోని తిరుగుతున్న నిరుపేద పిల్లలకు ఈ బట్టలను అందజేయడం జరిగింది దీని సందర్భంగా నరసింహారావు మాట్లాడుతూ రేహాన గారు ఇచ్చిన బట్టలు నిరుపేద పిల్లలు తీసుకొని ఈరోజు ఒక పండగ లాగా భావిస్తున్నారు వారి సంతోషం మాటల్లో చెప్పలేము ఇదే విధంగా రిహానా గారి లాగానే మిగతావారు కూడా మీకు తోచిన సహాయాన్ని మరియు మీరు వాడగా మిగిలిన బట్టలు సరిపోక పక్కన పడేసి ఉంటారు కదా ఆ బట్టలను మాకు అందించినట్లయితే సకాలంలో నిరుపేదలకు దివ్యాంగులకు అందజేస్తామని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఫౌండర్ నరసింహారావు, శ్రీను, ఆంజనేయులు, బ్రహ్మ రెడ్డి, రాధా తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ బాలాత్రిపురసుందరీ దేవి రూపములో శ్రీ భ్రమరాంబ అమ్మవారు





పెదకాకాని(జనం రిపోర్టర్ ):పెదకాకానిలోని శ్రీ మల్లేశ్వరస్వామి వారి దేవస్థానము నందు శ్రీ మహాశివరాత్రి కళ్యాణ బ్రహ్మోత్సవముల 3వ రోజు శ్రీభ్రమరాంబ అమ్మవారు శ్రీ వనదుర్గాదేవిగా భక్తులు దర్శించుకున్నారు.ఉదయం గం. 5.00 లకు సుప్రభాతసేవ, మహా హారతులతో మొదల్కె శ్రీ స్వామి వారికి మహాన్యాసపూర్వక ఏకాథ రుద్రాభిషేకములు, అమ్మవారికి కుంకుమ పూజలు సాయంత్రం గం.5.00 నుండి నిత్యోపాశన, గ్రామబలిహారణ, పంచహారతులు సాయంత్రం 6.00 లకు శ్రీ స్వామి వారిని నరనంది వాహనముపై గ్రామోత్సవమును అత్యంత వేడుకగా నిర్వహించినారు. సాయంత్రం పెదకాకాని పుర వీధులలో మయూర (నెమలి) వాహనముపై గ్రామోత్సవము మేళతాళముల నడుమ అత్యంత వైభవోపేతముగా జరిగింది. భక్తులు, పెదకాకాని గ్రామ ప్రజలు గ్రామెత్సవము నందు శ్రీ స్వామి, అమ్మవార్లను భక్తి శ్రద్ధలతో దర్శించుకున్నారు.మంగళవారము సాంస్కతిక కార్యక్రమములలో భాగముగా శ్రీ రాధాకృష్ణ భజన సమాజము, పాతూరు వారిచే భజన కాలక్షేపము, శ్రీ కె.వెంకటేశ్వరరావు, వెనిగండ్ల వారిచే భక్తిరంజని, శ్రీ వీరభద్ర సాంస్కృతిక కళాసమితి, వెనిగండ్ల వారిచే శ్రీ సత్య హరిశ్చంద్ర నాటకము నుండి అడవిసీను, వారణాసి సీను, కాటిసీను మొదల్కెన సాంస్కతిక కార్యక్రమము భక్తులను రంజింపచేసినవి.మహాశివరాత్రి పర్వదినము బుధవారము శ్రీభ్రమరాంబ అమ్మవారు శ్రీ స్వర్ణ కవచాలంకృత భ్రమరాంబ అలంకారములో భక్తులను అనుగ్రహిస్తారు. శివరాత్రి పర్వదినమున రాత్రి 11.00 లకు లింగోద్భవకాలమున స్వామి వారికి ఏకాథ ద్రవ్యములతో రుద్రాభిషేకము జరుగునని మరియు 12.00 లకు గజవాహనముపై ఎదుర్కోలోత్సవము తెల్లవారుజామున గం.2.00 లకు ఆలయ తూర్పు భాగమున ప్రత్యేకముగా ఏర్పాటు చేసిన వేదిక నందు శ్రీ గంగా భ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వరస్వామి వారి దివ్య కళ్యాణము అత్యంత వైభోపేతముగా జరుగునని ఆలయ పునః నిర్మాణ దాతలు శ్రీ కొల్లిపర వంశీకులు వారిచే స్వామివారికి, అమ్మవారికి పట్టు వస్త్రములు ముత్యాల తలంబ్రాలు సమర్పించబడునని, ప్రముఖ కళ్యాణ వ్యాఖ్యాత శ్రీ పుల్లాభట్ల వెంకటేశ్వర్లు గారిచే కళ్యాణ వ్యాఖానము ఉండునని, ఆలయ ప్రాంగణములో భక్తులందరూ శ్రీ స్వామి వారి కళ్యాణము వీక్షించు విధముగా యల్.ఇ.డి. స్కీన్స్ ఏర్పాటు చేసినట్లు దేవస్థాన ఉపకమీషనరు గోగినేని లీలాకుమార్ తెలిపినారు.మహాశివరాత్రి ఏర్పాట్లు పూర్తిమహాశివరాత్రి సందర్భముగా శివరాత్రి పర్వదినము నాడు దేవాలమమునకు విచ్చేయు భక్తులకు శ్రీ స్వామి వారి దర్శనము మరియు భక్తులకు ఎలాంటి అసౌకర్యము కలుగకుండా ప్రత్యేక క్యూలైనులు, త్రాగునీరు, వాహనముల రద్దీ దృష్టా పార్కింగ్ మరియు శానిటేషన్, క్యూలైన్లులు పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నట్లు, రాష్ట్ర నలుమూలల నుండి భక్తులు అధిక సంఖ్యలో దేవస్దానమునకు విచ్చేసి స్వామి వారికి కృపకు పాత్రులు కాగలరని ఆలయ ఉపకమీషనరు భక్తులకు విజ్ఞప్తి చేసినారుమహాశివరాత్రి పర్వదినమున శ్రీ స్వామి వారి దర్శనార్ధము విచ్చేయు వృద్దులు, వికలాంగులు, చంటిపిల్లల తల్లులకు దేవస్థానము వారు ఏర్పాటు చేసిన పార్కింగ్ స్తలము (యాగంటి అపార్ట్‌మెంట్) వద్ద నుండి ఆలయము వరకు ఉచితముగా వాహన సర్వీసును దేవస్థానము వారు ఏర్పాటు చేసినట్లు మరియు చంటి పిల్లలకు తల్లి పాలు ఇచ్చుటకు ఆలయ ప్రాకార మండపములో ప్రత్యేక వసతి ఏర్పాటు చేసినట్లు ఉపకమీషనరు గోగినేని లీలాకుమార్ తెలిపారు.ఆలయము విచ్చేయు భక్తులకు ఉచిత అన్నప్రసాద వితరణ మరియు ఉచిత ప్రసాద వితరణ దాతల సహకారము ఏర్పాటు చేసినట్లు, రెవిన్యూ, పోలీసు, వైద్య, అగ్నిమాపక, పంచాయితీ, విద్యుత్ తదితర శాఖల సహకారముతో మహాశివరాత్రి బ్రహ్మోత్సవములు విజయవంతం చేయుటకు తగు చర్యలు తీసుకున్నట్లు ఆలయ ఉపకమీషనరు గోగినేని లీలాకుమార్ తెలిపారు. మహాశివరాత్రి పర్వదినమున సాంస్కృతిక కార్యక్రమములో భాగముగా సాయంత్రం గం.6.30 నుండి కాలశ్రీ డాన్స్ అకాడమీ, పెదకాకాని వారిచే కూచిపూడి నృత్యము, గం.7.00ల నుండి శ్రీ అభినయ కూచిపూడి ఆర్ట్స్ అకాడమీ, గుంటూరు వారిచే కూచిపూడి నృత్యము కార్యక్రమములు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మహాశివరాత్రి కల్యాణము నాడు స్వామి వారి అమ్మ వారి కళ్యాణ తలంబ్రాలను పెండ్లి కాని వారు కళ్యాణ అంక్షితలు శిరస్సుపై చల్లుకొనచో వివాహము జరుగుతుందని మరియు స్వామి వారి కళ్యాణము తిలకించిన వారికి కోరిన కోర్కెలు తీరునని దేవస్థాన స్థానాచార్యులు పొత్తూరి సాంబశివరావు, ప్రధాన అర్చకస్వామి పొత్తూరి లక్ష్మీనారాయణవరప్రసాదు తెలిపారు. సం/-గోగినేని లీలాకుమార్ ఉపకమీషనరు మరియు కార్యనిర్వహణాధికారి

## కత్తరమల్ల పోచన్న ఆశయాలు కొనసాగిస్తాం... ఆరుమూళ్ళ తిరుపతి, పి వై ఎల్ రాష్ట్ర నాయకులు....




రామగుండం:(జనం రిపోర్టర్ ):రామగుండం:ఫిబ్రవరి 25.మంగళ వారం ప్రగతిశీల యువజన సంఘం పివైఎల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కత్తరమల్ల పోచన్న, ఆరుమూళ్ళ భూమన్నల 33 “వర్ధంతి సభ” ను రామగుండం హౌసింగ్ బోర్డు కాలనీ వద్ద గల స్తూపం దగ్గర జరపడం జరిగింది, ముందుగా అమరవీరులకు 2 నిమిషాలు మౌనం పాటించిన అనంతరం పి వై ఎల్ జిల్లా ఉపాధ్యక్షులు బొంతు ఆనంద్ ఎర్రజెండా ఎగురవేశారు. ఈసందర్భంగా పివైఎల్ రాష్ట్ర నాయకులు ఆరుమూళ్ళ తిరుపతి హాజరై మాట్లాడుతూ.. పివైఎల్ ఉమ్మడి రామగుండం మండల అధ్యక్షులుగా ఉన్న పోచన్న, యువతను కూడగట్టి తాగుడు, డ్రగ్స్, జూదం లాంటి చెడువ్యసనాలకు వ్యతిరేకంగా పోరాటం చేసి యూత్ ను సన్మార్గంలో నడిపించాడని, ఇది చూసి ఓర్వలేని కొంతమంది తాగుబోతు గుండాలు అతివాద విప్లవ ముసుగులో కిరాతకంగా చంపారనీ, అదేవిధంగా నూతన ప్రజాస్వామిక విప్లవం కోసం పోరాడుతున్న భూమన్న ను బూటకం ఎన్కౌంటర్ లో రాజ్యం పొట్టన పెట్టుకుందని, పోచన్న, భూమన్న లు ఏ ఆశయం కోసమైతే పోరాడి అమరులైనారో..అ ఆశయాలను కొనసాగించినపుడు మాత్రమే నిజమైన నివాళి అని యువతకు పిలుపునిచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఐ ఎం-ఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు మేరుగు చంద్రయ్య, కొల్లూరి మల్లేష్, పైడిపల్లి రమేష్, బుసిపాక దేవయ్య, బి బుచ్చయ్య, పి ఎన్ భూషణం, పివైఎల్ జిల్లా, మండల నాయకులు ఈదునూరి బాబు, సి హెచ్ రాజు, పి పవన్, టి సమ్మయ్య, టి సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## తాగు నీటి సమస్యను పరిష్కరించిన సర్పంచ్ రంగస్వామి



గుడిబండ (జనం రిపోర్టర్ ):మండల పరిధిలోని బిటీపల్లి గ్రామంలో ఎస్సీ కాలనీలో తాగునీటి కోసం నూతనంగా బోరు వేశారు. పుష్కలంగా నీరు లభించాయి. వేసవికాలం సమీపిస్తుండటంతో ఎస్సీ కాలనీలో నీటి సమస్య తలెత్తకుండా సర్పంచ్ రంగస్వామి చొరవ తీసుకుని పంపు సెట్టు బిగించి ఎస్సీ కాలనీకి నీటి సమస్య లేకుండా పరిష్కరించారు. ఈ సందర్భంగా బిటిపల్లి ఎస్సీ కాలనీ ప్రజలు సర్పంచ్ రంగస్వామికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## జిల్లా లో జరిగే పదవ తరగతి పరీక్షల నిర్వహణ లో ఎలాంటి పొరపాట్ల కు తావివ్వకుండ సజావుగా నిర్వహించేందుకు చీఫ్ సుఫరింతెన్దేంట్లు పూర్తి బాద్యత వహించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి:(జనం రిపోర్టర్ ):మంగళవారం సమావేశం హాలు నందు విద్యా శాఖ అధ్వర్యంలో చీఫ్ సుపరింటేన్డేంట్లు మరియు మండల విద్యాదికారులకు ఏర్పాటు చేసిన అవగాహనా కార్యక్రమం లో కలెక్టర్ పాల్గొని మాట్లాడుతూ జిల్లా లో జరిగే 10వ తరగతి పరీక్షల నిర్వహణ పై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. పదవ తరగతి పరీక్షలు మార్చి21.03.2025 నుండి ప్రారంభం అవుతాయని,జిల్లా లో 69 పరీక్ష సెంటర్ లు ఏర్పాటు చేయడం జరుగిందని, ఉదయం9.30 నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్షలు ఉంటాయని, విద్యార్థులందరూ వారి వారి హల్ టికెట్లు సరిచూసుకోవాల్సిందిగా కోరడమైనది, అదేవిధంగా విద్యార్థులందరూ పరీక్ష కేంద్రాలను ఒకరోజు ముందుగానే సందర్శించి ,ప్రతిరోజు ఒక గంట ముందుగానే పరీక్ష కేంద్రానికి చేరుకోవాల్సిందిగా సూచించారు. విద్యార్థులు మరియు పరీక్షలను నిర్వహించే అధికారులు, సిబ్బంది ఎలాంటి ఎలక్ట్రికల్ వస్తువులు మరియు సెల్ ఫోన్లు ఎట్టి పరిస్థితుల్లోను తీసుకు రాకూడదని సూచించారు. పరీక్ష కేంద్రంలో మరియు పరిసరాల్లో సెల్ ఫోన్ లు పూర్తిగా నిషేదించినట్లుగా తెలిపారు.పదవ తరగతి పరీక్షలకు 6450 బాలురు , 6453 మంది బాలికలు, మొత్తం



12903 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారని తెలిపారు. ఎక్కడ కూడా చిన్న సమస్య రాకుండా ప్రభుత్వ ఆదేశాల ప్రకారం వెళ్లాలని, పరీక్షలకు సంబంధం లేని వ్యక్తులు ఎవరిని కూడా పరీక్ష హాలు లోకి అనుమతించరాదని, మాస్ కాపీయింగ్ కు అవకాశం ఇవ్వరాదని తెలిపారు. పరీక్ష కేంద్రాల్లోకి మొబైల్స్, వాచ్, ఎలక్ట్రానిక్ వస్తువులను అనుమతించరాదని ఆయన తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని అని తెలిపారు. పరీక్ష కేంద్రాలలో ఫర్నిచర్ , త్రాగునీరు, విద్యుత్ సౌకర్యం, టాయిలెట్లు, ఫ్యాన్లు అన్ని సౌకర్యాలు ఉండేలా చూడాలన్నారు. పదవ తరగతి పరీక్షలను అధికారులందరూ సమన్వయంతో పనిచేసి ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.సమావేశంలో అదనపు కలెక్టర్ సుదీర్, డిఈఓ రేణుకాదేవి, రామ్ రెడ్డి ఏ సి జి ఇ , మండల విద్యాదికారులు , ప్రదానోపాద్యాయులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## : ఐఎన్టియసి లో భారీ చేరికలు... కండువాలు కప్పి ఆహ్వానించిన యూనియన్ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్...



రామగుండం(జనం రిపోర్టర్ ):రామగుండం:ఫిబ్రవరి 25. సింగరేణిలోని ఆర్జీ 2 ఐఎన్టియుసి ఏరియా వైస్ ప్రెసిడెంట్ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో ఐఎఫ్టియు, టీబీజీకెఎస్ నాయకులతో పాటు ఇతర కార్మికులు పెద్ద ఎత్తున ఐఎన్టీయూసీలో చేరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఐఎన్టియుసి సెక్రటరీ



జనరల్, తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్ జనక్ ప్రసాద్ హాజరై, కండువాలు కప్పి సాధారణంగా యూనియన్ లోకి చేర్చుకున్నారు. ఈ సందర్భంగా జనప్రసాద్ మాట్లాడుతూ.. కష్టపడే వారికి యూనియన్ లో సముచిత స్థానం ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఐఎన్టియుసి లో చేరిన ఐఎఫ్టియు రాష్ట్ర సహాయ కార్యదర్శి సాలిగామ మల్లేస్ కు కేంద్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీగా నియమిస్తూ, వేదికపైనే ప్రకటించారు. యూనియన్ లో చేరిన వారిలో ఐఎఫ్టియు బ్రాంచి నాయకులు గుర్రం రవి,టిబిజికెఎస్ మాజీ ఫిట్ సెక్రటరీ నాగేశ్వరరావు, ఆపరేటర్లు ఏల్పుల తిరుపతి రెడ్డి, బండ తిరుపతిరెడ్డి, జాదవ్ జగదీష్ నాయక్, పరశురాం, కుమారస్వామి, సుదర్శన్ రెడ్డి, కుంట శ్రీనివాస్, రాసకట్ల సదానందం,ఓశాక రాజ్ కుమార్, పోచంపల్లి మధు, పారిపల్లి వెంకటి లు కండువాలు కప్పుకోగా, ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఐఎన్టీయూసీ నాయకులు అక్రమ్,ధర్మపురి తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## కాళీ బాబా ఆశ్రమం సమీపంలో గోశాలలో విద్యుత్ ఘోతానికి గురై నలుగురు మృతి చెందిన సంఘటనపై ధర్నా



పెదకాకాని (జనం రిపోర్టర్ ):విద్యుత్ ఘోతానికి నలుగురు దుర్మరణం మృతులో ముగ్గురు కూలీలు ఒక సేవకుడు గోసాల్లో బావి క్లీన్ చేస్తుండగా ఘటన గుంటూరు జిల్లా పెదకాకాని మండలంలోని విషాదం చోటుచేసుకుంది నంబూరు కాళీ బాబా ఆశ్రమం సమీపంలో గోశాల్లో విద్యుత్కుతానికి గురై నలుగురు మరణించారు ఒకరిని కాపాడబోయి మరొకరు ఇలా వరుసగా నలుగురు మృతి చెందారు మృతులలో ముగ్గురు కూలీలు ఒకరు సేవకుడు ఉన్నారు పోలీసుల తెలిపిన సమాచారం మేరకు తెనాలి సమీపంలోని చిన్న రావూరు చెందిన గుండాల మహంకాళి 29 అదే ప్రాంతానికి చెందిన వేటగిరి బాలయ్య 45 దుగ్గిరాల మండలం పెనుమూడి గ్రామానికి చెందిన యాకుల రాజేష్ 20 ముగ్గురు గత సంవత్సర కాలంలో గోశాలలో కూలీలుగా పనిచేస్తున్నారు సత్తెనపల్లి మండలం కట్టమూరుకు చెందిన మండాది కాళీ బాబు 52 గోశాలలో సేవ చేస్తున్నాడు గోశాలలో వరల బావి శుభ్రం చేసే క్రమంలో వృధా నీటిని బయటకు పంపేందుకు విద్యుత్ కంప్పెసర్ ను ఉపయోగించారు అయితే కంప్రెసర్ వైర్లు తేగిపోయి విద్యుత్ ఘోతకానికి మహంకాళి గురయ్యాడు అతని కాపాడేందుకు రాజేష్ ప్రయత్నించగా అతను విద్యుత్ శాఖ గురైయ్యాడు వాళ్ళిద్దరూ కాపాడేందుకు బాలయ్య ప్రయత్నించగా ఆయన కూడా విద్యుత్ ఘోతానికి గురయ్యాడు వీరు ముగ్గురిని కాపాడడానికి ప్రయత్నించిన కాళీ బాబు కూడా విద్యుత్ షాక్ గురై మరణించారు నలుగురు ఒకే చోట దుర్మరణం చెందారు సంఘటన స్థలాన్ని గుంటూరు ఎస్పీ సతీష్ కుమార్ సందర్శించారు పెదకాకాని పోలీస్ కేసు కేసు దర్యాప్తు చేస్తున్నారు పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను గుంటూరు



ప్రభుత్వ ఆసుపత్రి తరలించారు బాధితులను ఆదుకోవాలని సిపిఎం మరియు కుల సంఘాల వారి ఆధ్వర్యంలో పెదకాకాని పోలీస్ స్టేషన్ ఎదురు గల రోడ్డుపైన బాధితులు పెద్ద ఎత్తున ఆందోళన చేసి నిరసన తెలియజేశారు చనిపోయిన బాధితులకు నష్టపరిహారం చెల్లించాలని వారి కుటుంబంలో ఒక్కొక్కరికి ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు కేవలం యానాది కులానికి చెందిన నలుగురు చనిపోయిన ఎవరు కూడా స్పందించకపోవడం దీనిపైన ప్రభుత్వం వారు గాని అధికారులు గాని వారికి పరామర్శ గాని నష్టపరిహారం గాని చెల్లించకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు తక్షణమే వారి కుటుంబాలకు 20 లక్షల రూపాయలు ప్రకటించాలని సిపిఎం నాయకులు యానాది కుల సంఘం నాయకులు పాల్గొని పెద్ద ఎత్తున ఆందోళనలు చేసి రోడ్డుపైన బటాయించి నిరసన వ్యక్తం చేశారు ఈ క్రమంలో గుంటూరు ఆర్డీవో .పెదకాకాని ఎమ్మార్వో .డిఎస్పి. మీరు వచ్చి రోడ్డుపై బెటాయించిన వారిని ఎలక్షన్ కోడ్ ఉండటం వలన ప్రస్తుతం మేము చనిపోయిన కుటుంబానికి ఇంటి స్థలం ఇస్తామని హామీ ఇవ్వడంతో పాటు కలెక్టర్ దృష్టికి తీసుకొని మీ సమస్యను పరిష్కరించే విధంగా ప్రయత్నం చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది

## శివరాత్రి సందర్భంగా అంగరంగ వైభవంగా సిద్ధమైన శివాలయాలు




ఎటపాక (జనం రిపోర్టర్ ):అల్లూరి సీతారామరాజు జిల్లా, ఎటపాక మండలం.మహా శివరాత్రి పర్వదినం పురస్కరించుకొని పార్వతీ పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవానికి ఎటపాక మండలం పరిధిలోని బుట్టాయిగూడెం, గొల్లగూడెం,గన్నవరం గ్రామాలలో గల ఎంతో గణనీయమైన చరిత్ర కలిగి ప్రసిద్ధి చెందిన ప్రముఖ శైవ దేవాలయాలు అంగరంగ వైభవంగా విద్యుత్ దీపాల కాంతులతో ముస్తాబయ్యాయి.పెద్ద సంఖ్యలో భక్తుల రాకను దృష్టిలో ఉంచుకొని భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఉండేందుకు ఆలయ కమిటీల వారు తగిన జాగ్రత్తలు తీసుకున్నారు.మహా శివరాత్రి సందర్భంగా పూజా కార్యక్రమాలు,వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు.ఉదయం 6 గంటలకు గోపూజా మహోత్సవము,ఉదయం 7 గంటలకు పుణ్యవచనం,ఏడు గంటల 30 నిమిషాలకు అభిషేక అలంకరణ ఉత్సవం ,ఉదయం 9 గంటలకు గణపతి హోమం , ఉదయం 10 గంటలకు శ్రీ లక్ష్మీ గణపతి హోమం,మధ్యాహ్నం 12 గంటల నుండి అన్న ప్రసాదాలు కార్యక్రమం,రాత్రి 8 గంటల నుండి భజనలు, కోలాటం, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు,రాత్రి 12 గంటల నుండి శ్రీ పార్వతీ పరమేశ్వర కళ్యాణ మహోత్సవం జరుగుతుందని ఆలయ కమిటీ వారు తెలిపారు.కావున భక్తులంతా ఈ యొక్క మహా శివరాత్రి మహోత్సవంలో పాల్గొని స్వామివారి సేవలో తరించి తీర్ధ ప్రసాదాలను స్వీకరించ వలసినదిగా ఆలయ కమిటీ వారు తెలియజేశారు.

## బహుజన సమాజ్ పార్టీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపిద్దాం....





పెద్దపల్లి:(జనం రిపోర్టర్ ):పెద్దపల్లి ఫిబ్రవరి 25.బహుజన్ సమాజ్ పార్టీ బలపరిచిన మెదక్, అదిలాబాద్, నిజామబాద్ కరీంనగర్, పట్టబధ్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ గౌడ్ ని, టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి యటకారి సాయన్న ముదిరాజ్ ని పట్టభద్రుల ఓటర్లు, టీచర్స్ ఓటర్లు మొదటి ప్రాధాన్యత ఓటువేసి గెలిపించాలని, బహుజన్ సమాజ్ పార్టీ పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షుడు నార్ల గోపాల్ యాదవ్, పెద్దపల్లి నియెజకవర్గ అధ్యక్షులు బోంకురి దుర్గయ్య కోరారు. నిరుద్యోగుల సమస్యలు తెలిసిన వ్యక్తి, పేదవర్గల నుండి ఎదిగిన విద్యావంతుడు, మేధావి, బహుజన బిడ్డ, తన 19సంవత్సరల అసిస్టెంట్ ప్రొపెసర్ ఉద్యోగాన్ని వదలి నిద్యోగుల గొంతు, శాసన మండలిలో బలంగా వినిపించి, ప్రభుత్వన్నీ నిలదీసి నిరుద్యోగుల సమస్యలు పరిస్కారంతో పాటు రాష్ట్రంలో ప్రభుత్వం మెరుగైన విద్యావిధానం కోసం, బడ్జెట్ కేటాయించేలా శాసనమండలిలో గళం వినిపించేందుకు, నిరుద్యోగుల పక్షాన అండగా పోరాటం చేయడానికి పట్టభద్రుల ఎమ్మెల్సీ బరిలో ఉన్న ప్రసన్న హరికృష్ణకి మొదటి ప్రాధాన్యత ఓటువేసి గెలిపించాలని కోరారు, విద్యను కార్పొరేట్ చేసి వ్యాపారం చేస్తూ ఆస్తులు సంపాదించుకోడానికి కొందరు ఎమ్మెల్సీగా కొందరు విద్యాసంస్థల యజమానులు పోటీ చేస్తున్నారని వారు స్వార్ధ ప్రయోజనాల పరమావధిగా భావించే వ్యక్తులను ఓడించాలని పిలుపునిచ్చారు. పెద్దపల్లి నియోజకవర్గ అధ్యక్షులు బోంకురి దుర్గయ్య, ప్రధానకార్యదర్శి సాతురి అనిల్, పెద్దపల్లి పట్టణ అధ్యక్షురాలు రామిళ్ళ శారద, సినియర్ నాయకులు కాంపెల్లి నంబయ్య పాల్గోన్నారు.

## ప్రజల గొంతుక

## శాసనమండలిలో వినిపించ గలిగిన వ్యక్తి కె ఎస్ లక్ష్మణరావు



రేపల్లె (జనం రిపోర్టర్ ):..ఎమ్మెల్సీగా కెఎస్.లక్ష్మణరావు గెలవడం అంటే పట్టభద్రులందరూ గెలిచినట్లే ...ప్రజల గొంతిక శాసనమండలిలో వినపడాలంటే పిడిఎఫకు ఓటువేయాలని.ప్రచారం ముగింపు సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్.మణిలాల్ పిలుపులి..సిఐటియు కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం ముగింపు సందర్భంగా సిహెచ్ మణిలాల్ మట్లాడుతూ రాష్ట్రంలో శాసనమండలిలో ఎన్నికల నేపథ్యంలో ఉమ్మడి కృష్ణ,గుంటూరు జిల్లాల పిడిఎఫ్ అభ్యర్థి కెఎస్.లక్ష్మణరావు గతంలో ఆయన పిడిఎఫ్ గా చేసిన పోరాటాలు, ఎమ్మెల్సీగా చేసిన కృషిని,భవిష్యత్తులో పట్టభద్రులు అందరు తరపున ఏ రకంగా నిలబడతారు అనే అంశాలను రేపల్లె ప్రాంతంలో పట్టభద్రులందరినీ నేరుగా కలిసి,కొంతమందిని కలవలేక సామాజిక మాధ్యమాల ద్వారా ఇప్పటివరకు ప్రజా సంఘాలుగా ఓటు అభ్యర్థించాము, కేవలం ఎన్నికల కోసం ప్రజల దగ్గరకొచ్చి ఓట్లు అడిగే చరిత్ర పిడిఎఫ్దికాదు,గెలిచిన,గెలవకపోయినా నిరుద్యోగులు, రైతాంగం,ఉద్యోగులు,ఉపాధ్యాయులు, కార్మికులు, మహిళలు, పెన్షనర్స్, యువకులు,విద్యార్థులు సమస్యలపై పిడిఎఫ్ మరియు పిడిఎఫ్ నీ బలపరుస్తున్న ప్రజా సంఘాలుగా మేమందరం నిలబడతామని, పట్టభద్రులందరూ మేధావులు కావున ఎటువంటి ప్రలోభాలకు లోనుకాకుండా నీతి,నిజాయితీగా ప్రజాస్వామ్య విలువలను కాపాడటానికి బ్యాలెట్ లో 23వ పేరుగా ఉన్న కెఎస్.లక్ష్మణరావు గారికి మొదటి ప్రాధాన్యత ఓటేసి గెలిపించాలని కోరారు.ఈ సమావేశంలో ప్రజాసంఘాల నాయకులు వై.నవీన్,కే.అశ్విరాధం,కే.రమేష్,డి.ఆగస్టీన్, డి. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు...

## అంగన్వాడీలు శిక్షణ కార్యక్రమంలో నేర్చుకున్నవన్నీ ఫీల్డ్ లో అమలు చేయాలి



రేపల్లె (జనం రిపోర్టర్ ):ఈ రోజు జ్ఞానజ్యోతి 120 రోజుల శిక్షణ కార్యక్రమం లో భాగంగా ఆరవ రోజు అనగా చివరి రోజు ట్రైనింగ్ లో భాగంగాఅంగన్వాడీ కార్యకర్తలు నేర్చుకున్న ఆక్టివిటీస్ ను ఫీల్డ్ లో అమలుచేసే విధంగా వారికి వివరించటం జరిగింది.నేర్చుకున్న ప్రతి విషయం ఉదాహరణకు అభివృద్ధులు తీసుకున్నట్లయితే మేధోభివృద్ధి లో పిల్లలకు పజిల్స్ ద్వారా, మాచింగ్స్ ద్వారా, సెట్టింగ్స్ ద్వారా రంగులు, పరిమానాలు, ఆకారాలు ను వారు జత పరుస్తూ నేర్చుకునే విధానాలను వాటికి కావాల్సిన కిట్స్ ను తక్కువ ఖర్చుతో ఛార్ట్స్ కార్డు బోర్డ్స్ ద్వారా తయారు చేపించి చూపించటం జరిగింది. వీటనింటిని ఫీల్డ్ లో ఉపయోగించాలని సూచనలు ఇవ్వటం జరిగింది.ప్రాజెక్ట్ పరిధిలో రేపల్లె మండలం నందు ఎంపీహెచ్స్ 3 వ వార్డ్ నందు 45 మంది అంగన్వాడీ కార్యకర్తలకు, ఎస్ ఎస్ ఎస్ ఎం ఎల్ హెచ్ స్ రేపల్లె నందు 45 మంది కార్యకర్తలకు, ఉల్లిపాలెం జడ్పీహెచ్ స్ నందు రెండు బ్యాచ్ లలో 92 మంది అంగన్వాడీ కార్యకర్తలు ఈ శిక్షణ కార్యక్రమం కు హాజరు అయినారు.పాల్గొన్నవారు గంట వీరాంజనేయ రావు - ఎం ఇ ఓ, నగరండి ఆర్ పి లు ఎం సుచిత్ర - సి డి పి ఓ వి వి సుబ్బారావు - ఎస్ జి టి టి సురేష్ బాబు - ఎస్ జి టి శివ జ్యోతి - సూపెర్వైసర్.రజిని వెంకటరత్నమ్మ సునీత మంజుల నాంచారమ్మా నాగలక్ష్మి ఇందిరా - హార్టఫుల్నెస్ నుండి మరియు అంగన్వాడీ కార్యకర్తలు....

## సైబర్ సురక్ష - మన భద్రత - మన బాధ్యత జిల్లా ఎస్పీ జగదీష్




సింగనమల నియోజకవర్గం/నార్పల ఫిబ్రవరి 25(జనం న్యూస్): సైబర్ సురక్ష (మన భద్రత- మన బాధ్యత)లో భాగంగా సైబర్ మోసాలపై అవగాహన కార్యక్రమాన్ని నార్పల మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే బీసీ బాలికల గురుకుల పాఠశాల యందు అనంతపురం జిల్లా ఎస్పీ .జగదీష్, గ్రీన్ ఆర్మీ డిస్కవర్ అనంతపురం వారి ఆధ్వర్యంలో నిర్వహించారు. సైబర్ సురక్ష (మన భద్రత- మన బాధ్యత) కార్యక్రమం మా పాఠశాలల్లో నిర్వహించడం చాలా సంతోషకరమని మరియు పాఠశాల ప్రారంభించిన ఈ మూడేళ్లలోనే పాఠశాల ఎన్నో విజయాలను సాధించిందని పాఠశాల ప్రిన్సిపల్ శ్రీమతి సంగీత కుమారి తెలియజేసారు. తదనంతరం సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమానికి సంబంధించిన డ్రాయింగ్ కాంపిటీషన్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. అనంతరం జిల్లా ఎస్పీ పి.జగదీష్ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో సైబర్ నేరాలు అధికంగా చోటు చేసుకుంటున్న తరుణంలో జిల్లా ప్రజలు సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడకుండా అవగాహన తీసుకురావడమే మా లక్ష్యమని, మీరు సైబర్ మోసగాళ్ళ బారిన పడ్డ వాళ్ళు సత్వరమే మౌనం వీడి సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1930 కు లేదా సైబర్ క్రైమ్ పోర్టల్ ఫిర్యాదు చేయాలని విద్యార్థినిలకు సూచించారు. సైబర్ నేరాలకు సత్వర పరిష్కారం అవగాహన ఉండాలని జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, నార్పల పోలీస్ సిబ్బంది, పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సింగనమల మండల కేంద్రం ఎస్సీ కాలనీ లో అర్ధాంతరంగా ఆగిపోయిన అంగన్వాడి కేంద్రం



సింగనమల(జనం రిపోర్టర్ ):2023లో ఎస్సీ కాలనీలో అంగన్వాడి నిర్మాణం పనులు చేపట్టారు. ఈ నిర్మాణానికి మొత్తం రూ.7 లక్షల నిధులు మంజూరు చేశారు. కాని కొంత నిధులు మంజూరు అవడంతో, అర్ధాంతరంగా మధ్యలో పనులు నిలిపివేశారు. ప్రస్తుతం చుట్టూ ముళ్ళ చెట్లతో నిండిపోయి శిథిలావస్తా పరిస్థితిలో ఉన్నట్లు పలువురు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి ఎస్సీ కాలనీలోని అంగన్వాడి కేంద్రం నిర్మాణంను పూర్తి చేయాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు.

## బాసవాగులో బిఎస్ఎన్ఎల్ సిగ్నల్స్ సరిగా లేక వినియోగదారులకు తీవ్ర అసౌకర్యం




ఎటపాక (జనం రిపోర్టర్ ):అల్లూరి సీతారామరాజు జిల్లా ,ఎటపాకమండలంలోని రాంగోపాలపురం గ్రామపంచాయతీలోని బాసవాగులో సుమారు 6నెలల క్రితం బిఎస్ ఎన్ ఎల్ టవర్ నిర్మించారు ఐనా నేటికీ సిగ్నల్స్ సరిగా ఉండటం లేకపోవడంతో వినియోగదారులు తీవ్ర అసౌకర్యానికి గురవడం జరుగుతోంది. గతం లో ఎయిర్టెల్ జియో వాడేవారు బిఎస్ఎన్ఎల్ టవర్ దగ్గర్లోవేయడంతో సంతోషంతో అందరూ బిఎస్ఎన్ఎల్ వినియోగదారులు గా మారారు.రాంగోపాల్ పురం పంచాయతీ పరిధిలోని 10 కిలో మీటర్ల దూరంలో ఉన్న ప్రజలు సిగ్నల్ లేక ఇబ్బందులు పడుతూ ఉన్నా బిఎస్ఎన్ఎల్ ఉన్నత అధికారులు స్పందించక పోవడం ,స్థానిక అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం వలనే తరచు బాసవాగులో బిఎస్ఎన్ఎల్ సేవలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుందని వినియోగదారులు అసంతృప్తి వ్యక్తం చేస్తూ మండిపడుతున్నారు. ఒకే ఫోన్లో ఎయిర్టెల్, బిఎస్ఎన్ఎల్ సిమ్ కలిగిఉన్న వినియోగదారులకు ఇబ్బంది లేకున్నా కేవలం బిఎస్ఎన్ఎల్ సిమ్ వినియోగిస్తున్న వినియోగదారులకు మాత్రం రోజుల తరబడి అగచాట్లు తప్పడంలేదు. బిఎస్ఎన్ఎల్ సేవలకు అంతరాయం కలుగుతున్న అధికారులు ఎందుకు నిర్లక్ష్యంగా ఉంటూ పట్టించుకోవడం లేదని వినియోగదారులు ప్రశ్నిస్తున్నారు. బిఎస్ఎన్ఎల్ సేవలు మొరాయించడంతో అత్యవసర సమాచారంబంధువులకు మిత్రులకు చేరవేసేందుకు ఎయిర్టెల్ వినియోగిస్తున్న వినియోగదారులపై ఆధారపడే వలసి వస్తుందని వినియోగదారుడు వాపోతున్నారు. ఇప్పటికైనా బిఎస్ఎన్ఎల్ రీజినల్ డివిజన్ ఉన్నత అధికారులు స్పందించి బిఎస్ఎన్ఎల్ సేవలకు అంతరాయం కలగకుండా సరైన పరిష్కార మార్గం చూడాలని వినియోగదారులు పడుతున్న కష్టాలకు తెరదించాలని రాంగోపాలపురం పరిసర ప్రాంత ప్రజలు కోరుచున్నారు.

## జలవనరులను భద్రంగా నిల్వ చేసుకోవాలి జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి



బాపట్ల జిల్లా (జనం రిపోర్టర్ ):వేసవిలో నీటి ఎద్దడి ఏర్పడకుండా అధికారులు జలవనరులను భద్రంగా నిల్వ చేసుకోవాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి ఆదేశించారు. జల వనరుల సంరక్షణ, సరఫరాపై సంబంధిత శాఖల అధికారులు, ఇంజినీరింగ్ అధికారులతో మంగళవారం స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారు. రానున్న వేసవి దృష్ట్యా ప్రజలకు తాగునీటి సమస్య రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ చెప్పారు. కృష్ణా పశ్చిమ డెల్టా పరిధిలోని తాగునీటి చెరువులన్నింటిని నూరు శాతం నింపాలన్నారు. ప్రస్తుతం విడుదలయ్యే తాగు, సాగు నీటిని చెరువులలో భద్రపరుచుకోవాలన్నారు. కృష్ణా పశ్చిమ డెల్టా కాల్వల ద్వారా వస్తున్న నీటి విడుదల గడువు ఈనెల మార్చి 15వ తేదీతో ముగియనుందన్నారు. ఈ నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న 16 సి పి డబ్ల్యు ఎస్ చెరువులు, 175 గ్రామాలలో ఉన్న పి డబ్ల్యు ఎస్ చెరువులన్నిటిని నూరు శాతం నింపాలన్నారు. అలాగే మున్సిపాలిటీల పరిధిలోని చెరువులను నీటితో నింపాలన్నారు. నాగార్జున సాగర్ ప్రాజెక్టు నుంచి విడుదల చేసే నీరు మార్చి 31వ తేదీతో నిలిచిపోతుందన్నారు. శ్రీశైలం డ్యాంలో నీటి మట్టం తక్కువగా ఉండడంతో జల వనరుల శాఖ ఉన్నతాధికారులు ఈ నిర్ణయాలు తీసుకున్నారని వివరించారు. వేసవిని దృష్టిలో ఉంచుకుని అధికారులు సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగాలని కలెక్టర్ మార్గనిర్దేశం చేశారు. జల వనరులను భద్రపరుచుకుంటేనే వేసవిలో తాగునీటిని ప్రజలకు అందించగలమన్నారు. నీరు వృధా చేయకుండా అధికారులు పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. నీటి సరఫరాలో సమస్యలు ఉత్పన్నం గాకుండా ముందస్తు ప్రణాళికతో అధికారులు పనిచేయాలని ఆదేశించారు. తాగునీటి చెరువులన్నీ నిండే వరకు సాగు భూములకు నీటిని తరలించరాదన్నారు. జలాలను అక్రమంగా తరలించరాదని, అలాంటి నీటి చౌర్యాలకు ఎవరైనా పాల్పడితే అడ్డుకోవాలన్నారు. నీటి అక్రమ తరాలింపులను అధికారులు అరికట్టాలని ఆయన పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో ఆర్ డబ్ల్యు ఎస్ ఎస్ఈ అనంతరాజు, కృష్ణా పశ్చిమ డెల్టా, ఎన్నెస్పీ, ఇంజినీరింగ్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, తదితరులు పాల్గొన్నారు.

## మామిడి చెట్లు దగ్గంతోట ఆసాములకు , పరామర్శించిన ఆకుల విజయకుమార్,, బాబు,,



నార్పల(జనం రిపోర్టర్ ):నార్పల, గ్రామానికి చెందిన మజ్జిగ నాగేంద్రమ్మ మజ్జిగ వినోద్ మామిడి తోట షార్ట్ సర్క్యూట్ వల్ల నిప్పు అంటుకొని మొత్తం తోట కాలిపోవడంతో అక్కడికి వెళ్లి వాళ్లను పరామర్శించి ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి నష్టపరిహారం అందేలా చూస్తానని తెలిపిన నార్పల మండల తెలుగుదేశం పార్టీ నాయకులు ఆకుల విజయ్ కుమార్ (బాబు)

## సామాజిక పింఛన్లు వెరిఫికేషన్





సింగనమల(జనం రిపోర్టర్ ):మండల కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నందు సామాజిక పింఛన్ వెరిఫికేషన్ చేశారు. మంగళవారం డాక్టర్ సుబ్బరాయుడు మాట్లాడుతూ ప్రతివారం ఒక వైద్యుడు మూడు రోజులు పాటు ప్రతిరోజు 50 సామాజిక పింఛన్లు వెరిఫికేషన్ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఒక లక్ష 80 వేల పెన్షన్లు వెరిఫికేషన్ జరుగుతున్నట్లు. ఈ ప్రక్రియ పూర్తి కావడానికి జూన్. జూలై వరకు కొనసాగుతుందన్నారు ఈ కార్యక్రమంలో తరిమెల సచివాలయం డిజిటల్ అసిస్టెంట్ హరిణి. కల్లుమడి డిజిటల్ అసిస్టెంట్ అరుణ్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీగా రాజేంద్ర ప్రసాద్ ను గెలిపించాలి



రేపల్లె (జనం రిపోర్టర్ ):ఈనెల 27 వ తేదీ కృష్ణ గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో కూటమి ప్రభుత్వం బలపర్చిన అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని నియోజకవర్గ పరిశీలకులు జంగా కృష్ణమూర్తి తెలియజేశారు మంగళవారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆలపాటి రాజేంద్రప్రసాద్ గత్వంలో మంత్రిగా పనిచేసే అనేక సేవా కార్యక్రమాలు చేయడం జరిగిందని సేవా తత్వరుడైన ఆలపాటిని గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు పట్టభద్రులంతా నిబద్ధతతో ఆలపాటి రాజేంద్రప్రసాద్కు ఒకటో నెంబర్ ఓటును వేసి గెలిపించాలని తెలియజేశారు పట్టబద్ధుల వాణిని శాసన మండల్లో వినిపించ గలిగిన ఏకైక వ్యక్తి ఆలపాటి రాజేంద్రప్రసాదని ఆయన కొనియాడారు ఈ కార్యక్రమంలో అనగాని శివప్రసాద్ పంతాన్ని మురళీధర్ పంతాన్ని సాయికుమార్ ధర్మతేజ తాత ఏడుకొండలు టిడిపి నాయకులు పాల్గొన్నారు

## భారత కేంద్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక సంస్థ ఐపీఈ సంస్థతో కిట్స్ వరంగల్ కు కుదిరినఒప్పందం ఎంఓయూ



హసన్ పర్తి మండలం(జనం రిపోర్టర్ ): హైదరాబాదులోని భారత కేంద్ర ప్రభుత్వ పతిష్టాత్మక సంస్థ అయిన ఐ పి ఈ తో కిట్స్ వరంగల్ కు మధ్య కుదిరిన అవగాహన ఒప్పందం ఈ ఒప్పందం నూతన పరిశోధనలకు, మేనేజ్మెంట్, వ్యవస్థాపకత,నిర్మాణ సామర్థ్య నైపుణ్యాన్ని ప్రోత్సహించే సాంకేతిక విద్య వంటి పలు సేవల అభివృద్ధికి తోడ్పడుతుంది అని హైదరాబాద్లోని ఐపీఈ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎస్.శ్రీనివాస మూర్తి మరియు ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.అశోక రెడ్డి సంయుక్తంగా తెలియజేశారు కాకతీయ ఇన్సిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్, వరంగల్ కిట్స్ డబ్ల్యు ఎంబిఎ విభాగం వారు



హైదరాబాద్లోని ఇన్స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ ఎంటర్ప్రైజ్ ఐపిఇతో ఒక అవగాహన ఒప్పందం ఎం ఓ యు పై సంతకం చేసిందని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.అశోక రెడ్డి తెలిపారు.ఐపిఈ అనేది భారతదేశంలోని విద్యా మంత్రిత్వ శాఖ పరిధిలోని కేంద్ర ప్రభుత్వ సంస్థల ప్రతిష్టాత్మక సంస్థ.ఈ చొరవ విలువైన నిర్వహణ మరియు సాంకేతిక నైపుణ్యాలతో విద్యార్థులను సన్నద్ధం చేయడం ద్వారా వారి ఉపాధి సామర్థ్యాన్ని పెంచుతుందని, మరియు వారు యువ వర్ధమాన ఇంజనీర్ల ప్రయోజనం కోసం అతిథి ఉపన్యాసాలు, విద్యార్థుల ప్రాజెక్టులు,ఆవిష్కరణలను రూపొందిస్తుంది అని కూడా ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఈ అవగాహన ఒప్పందం విద్యార్థుల ఇంటర్న్షిప్లు, ఫ్యాకల్టీ నిపుణుల చర్చ,పరిశోధన సహకారం,ఫ్యాకల్టీ అభివృద్ధి కార్యక్రమాలు,ఫ్యాకల్టీ మార్పిడి కార్యక్రమాలు మరియు శిక్షణ మరియు నియామకాలపై దృష్టి సారిస్తుందని హైదరాబాద్లోని ఐపీఈ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎస్. శ్రీనివాస మూర్తి తెలిపారు. ఇది అధిక ప్యాకేజీ ఉపాధి కోసం విద్యార్థి సంఘంలో ఆవిష్కరణ, వ్యవస్థాపకత మరియు సామర్థ్య నిర్మాణాన్ని ప్రోత్సహిస్తుంది అని తెలిపారు.ఈ వేడుక విజయాన్ని హైదరాబాద్ ఐపీఈ నుండి ఐపీఈ, డైరెక్టర్ ప్రొఫెసర్ ఎస్. శ్రీనివాస మూర్తి, ప్రోగ్రామ్ హెడ్ ప్రొఫెసర్ వై. రామకృష్ణ, ప్రొఫెసర్ బి. నరేష్ మరియు ఇండస్ట్రీ ఇన్సిట్యూట్ ఇంటరాక్షన్ సెల్ ఐ త్రీ సి ఇంటర్న్షిప్లు మరియు ఎంఓయూల ఇన్ఛార్జ్ ప్రొఫెసర్ డాక్టర్ జి. రఘోత్తమ్ రెడ్డి ఎంబీఏ విభాగాధిపతి ప్రొఫెసర్ పి సురేందర్, కిట్స్ వరంగల్ ఐ3సి ఫ్యాకల్టీ ఇన్ఛార్జ్ డాక్టర్ సునీల్ కుమార్లు అవగాహన ఒప్పందాన్ని సంయుక్తంగా మార్చుకున్నారు. ఈ సందర్భంగా కిట్స్ కళాశాల యాజమాన్యం, ఫార్మర్ రాజ్య సభ ఎం.పి.కిట్స్ వరంగల్ చైర్మన్ కెప్టెన్ వి.లక్ష్మీకాంత రావు,కోశాధికారి శ్రీ పి. నారాయణ రెడ్డి, మరియు అదనపు కార్యదర్శి మరియు హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్, హైదరాబాద్లోని కేంద్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక సంస్థ ఐపీఈ వారితో ఎంఓయూ కుదుర్చుకున్నందుకుగాను ప్రిన్సిపాల్ ని, కిట్స్ వరంగల్ ఐ త్రీ సి అధ్యాపకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో డీన్ అకడమిక్ అఫైర్స్ ప్రొఫెసర్ కె. వేణుమాధవ్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం. కోమల్ రెడ్డి, కెమిస్ట్రీ అసోసియేట్ ప్రొఫెసర్ అండ్ పిఆర్ఓ డాక్టర్ డి. ప్రభాకరాచారి, డీన్లు, అన్ని హెడ్లు, ఎంబిఎ ఫ్యాకల్టీ డాక్టర్ జి రత్నాకర్, సారక్, డాక్టర్ సునీతా చక్రవర్తి, డాక్టర్ సునీతా చక్రవర్తి, డా. జైపాల్ పాల్గొన్నారు.

## శివరాత్రి పండుగ సందర్భంగా జిల్లాలోని శివాలయాలలో పాటు ముఖ్యమైన దేవాలయాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేశాము.

### ఆలయ పరిసర ప్రాంతాలలో నిఘా కోసం డ్రోన్లను వినియోగిస్తున్నాము ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకున్నాం అశ్లీల నృత్యా ప్రదర్శనలు చేస్తే ఉపేక్షించబోముఅవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా భక్తుల రక్షణ కోసం భారీ సంఖ్యలో పోలీస్ లను నియమించాముజిల్లా ఎస్పీ తుషార్ డూడీ



బాపట్ల జిల్లా (జనం రిపోర్టర్ ):ఆలయ పరిసర ప్రాంతాలలో నిఘా కోసం డ్రోన్లను వినియోగిస్తున్నామని జిల్లా ఎస్పీ తుషార్ డూడీ ఐపీఎస్ తెలిపారు. మంగళవారం ఎస్పీ చిన్నగంజాం పోలీస్ స్టేషన్ పరిధిలో సోపిరాల గ్రామంలోని శ్రీ రామ కోటేశ్వర స్వామి దేవాలయం, కొత్తపాలెం గ్రామంలోని శ్రీ బాల కోటేశ్వర స్వామి దేవాలయలను సందర్శించారు. ఫిబ్రవరి 26 న శివరాత్రి పండుగ సందర్భంగా తీసుకుంటున్న భద్రత పరమైన ఏర్పాట్లను ఎస్పీ పరిశీలించారు. క్యూ లైన్ ల నిర్వహణ, బారిగెట్స్ ఏర్పాట్లను, భక్తులు దేవాలయాలలోకి ప్రవేశించు, బయటకి వచ్చు మార్గాలను పరిశీలించారు. డెకరేషన్ లైటింగ్ ఏర్పాటు చేసే ప్రదేశాలలో, విద్యుత్ ప్రభల కరెంట్ వైర్ల వద్దకు భక్తులు, పిల్లలు వెళ్లకుండా తగిన భద్రత చర్యలు తీసుకోవాలన్నారు. దొంగతనాలు ఇతర అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా సాధారణ దుస్తులలో కూడా పోలీస్ సిబ్బందిని నియమించాలలని ఆదేశించారు. రైల్వే ట్రాక్ ఇరువైపులా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చెయ్యాలని పోలీస్ అధికారులకు తెలిపారు. విద్యుత్ ప్రభల వద్ద ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. స్థానిక పోలీస్ అధికారులు ఎండోమెంట్ (ఆలయ సిబ్బంది), ప్రాథమిక ఆరోగ్య, అగ్నిమాపక %డ% విద్యుత్ శాఖల అధికారులతో సమన్వయంగా వ్యవహరిస్తూ ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా శివాలయాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. చిన్నగంజాం పోలీస్ స్టేషన్ పరిధిలో సోపిరాల గ్రామంలోని శ్రీ రామ కోటేశ్వర స్వామి దేవాలయం, కొత్తపాలెం గ్రామంలోని శ్రీ బాల కోటేశ్వర స్వామి దేవాలయలకు మహా శివరాత్రి సందర్భంగా సుమారు 80,000 మంది భక్తులు విచ్చేస్తారని అంచనా వేస్తున్నామన్నారు. దానికి అనుగుణంగా చీరాల డిఎస్పీ మోయిన్ ఆధ్వర్యంలో తగిన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామన్నారు. మొత్తం 130 మంది పోలీసులను బందోబస్తు విధులకు వినియోగిస్తున్నమన్నారు. వీరిలో ఒక ట్రైనీ డిఎస్పీ, ముగ్గురు సీఐలు, 9 మంది ఎస్ఐలు ఉన్నారన్నారు. ఆలయాల పరిసర ప్రాంతాలలో 30 సిసి కెమెరాలను ఏర్పాటు చేశామని, రెండు డ్రోన్లను కూడా వినియోగించుకోనున్నామని తెలిపారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా తగిన ముందస్తు చర్యలు తీసుకున్నామని, వాహనాల పార్కింగ్ కి అనువైన ప్రదేశాలను ఏర్పాటు చేశామన్నారు. అమర్తలూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని గోవాడ గ్రామంలోని శ్రీ బాల కోటేశ్వర స్వామి దర్శనానికి సుమారు లక్ష మంది భక్తులు విచ్చేస్తారని అంచనా వేస్తున్నామని, రేపల్లె డిఎస్పీ శ్రీనివాసరావు సారధ్యంలో ముగ్గురు సిఐ లు, ఆరుగురు ఎసై లతో కలిపి సుమారు 100 మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. గోవాడ గ్రామంలో ఆలయ పరిసర ప్రాంతాలలో 50 సిసి కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు. భక్తులకు సూచనలు, హెచ్చరికలు, ఆదేశాలు జారీచేసేందుకు ప్రతి చోట పబ్లిక్ అడ్రసింగ్ సిస్టమ్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. జిల్లాలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటూ ప్రశాంత వాతావరణంలో మహా శివరాత్రి ఉత్సవాలు జరిగేవిధంగా భద్రత చర్యలు తీసుకున్నామన్నారు. తిరునాళ్ళ సందర్భంగా నిర్వహించుకొనే కళాప్రదర్శనలు, నాటకాలలో అస్లీల నృత్య ప్రదర్శనలు చేస్తే ఉపేక్షించబోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చీరాల డిఎస్పీ మోయిన్, ఎస్.బి ఇన్స్పెక్టర్ నారాయణ, ఇంకొల్లు సిఐ రమణయ్య, చిన్నగంజాం ఎస్.ఐ రమేష్ దేవాలయ కమిటీ చైర్మెన్ లు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కొడంగల్ ప్రాంత అభివృద్ధిలో భాగస్వాములవుతున్న రైతులు అభినందనీయులని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు..!!




వికారాబాద్ జిల్లా ప్రతినిధి :(జనం రిపోర్టర్ ): మంగళవారం కలెక్టరేట్ లో కొడంగల్ నియోజకవర్గంలో ఏర్పాటు చేసే బహులార్ధసాధక పారిశ్రామిక పార్క్ కు దుద్యాల మండలం, లగచర్ల గ్రామ సర్వే నెంబర్ 102 లోని 22 మంది రైతులకు సంబంధించిన 31.35 ఎకరాల భూమికి 6 కోట్ల 38 లక్షల నష్ట పరిహార చెక్కులను జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్, తాండూర్ సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ లతో కలిసి జిల్లా కలెక్టర్ అందచేశారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ... మీ త్యాగాల




ఫలితంగా కొడంగల్ ప్రాంతంలో పారిశ్రామిక పార్క్ ఏర్పాటు సన్నద్ధం అవుతుందన్నారు. రైతుల సహకారం వల్ల పరిశ్రమలు రావడంతో కొడంగల్ ప్రాంత అభివృద్ధితోపాటు యువతకు ఉద్యోగావకాశాలు లభిస్తాయని కలెక్టర్ తెలిపారు. భూములు ఇచ్చేందుకు సమ్మతించిన రైతులకు ఒకే దఫాలో చెక్కుల రూపంలో నష్టపరిహారాన్ని అందించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. నష్ట పరిహారం ద్వారా వచ్చిన డబ్బులను కుటుంబాల ఆర్థిక ఎదుగుదలకు తోడ్పడే విధంగా వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్వర్ రెడ్డి, టిజిఐఐసి జోనల్ మేనేజర్ ఓవిటీ శారద, అసిస్టెంట్ జోన్ మేనేజర్ అజీమా సుల్తానా, దుద్యాల తాసిల్దార్ కిషన్, రైతులు పాల్గొన్నారు.

## శివరాత్రి సందర్బంగా గోదావరిఖని రామాలయం, జనగామ శివాలయం ని ఏర్పాట్లను పరిశీలించిన మనాలి ఠాకూర్...



రామగుండం(జనం రిపోర్టర్ ):రామగుండం:ఫిబ్రవరి 25. శివరాత్రి మహోత్సవాన్ని పురస్కరించుకొని, రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు, మనాలి ఠాకూర్ గోదావరిఖని రామాలయంలో,జనగామ శివాలయం లో జరుగుతున్న శివరాత్రి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మనాలి ఠాకూర్ గారు శివాలయంలో పూజలు నిర్వహించి, భక్తులతో పరస్పర అభివందనాలు చేసుకున్నారు.



ఆలయ అభివృద్ధి, భక్తులకు అందాల్సిన సదుపాయాలు, ప్రత్యేక దర్శన ఏర్పాట్లు, తాగునీరు, పారిశుద్ధ్యం తదితర అంశాలను అధికారులతో సమీక్షించి, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు సమర్థంగా అమలు చేయాలని ఆదేశించారు. శివరాత్రి అనేది భక్తుల విశ్వాసానికి ప్రతీక. భక్తుల భద్రత, సౌకర్యాలు మా కర్తవ్యం. ఎవరికి ఎలాంటి ఇబ్బంది లేకుండా పూజలు నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటాంఅని తెలిపారు.

## నారాయణపూర్ నుండి సాగు, తాగు జూరాలకు నీరు విడుదల






అమరచింత వనపర్తి జిల్లా ప్రతినిధి (జనం రిపోర్టర్ ):జూరాల ప్రాజెక్టు కు క్రింద ఉన్న రైతుల పాటపొలాలకు తాగు, సాగు నీరు అవసరాల నిమిత్తం తెలంగాణ కు ఎగువన ఉన్న నారాయణపూర్ డ్యామ్ నుండి నీటిని విడుదల చేయాలని కర్ణాటక రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, నీటిపారుదల శాఖ మంత్రి ల కు స్వయంగా మక్తల్ శాసన సభ్యులు డా" వాకిటి శ్రీహరి తెలంగాణ రాష్ట్ర మంత్రి వర్యులు జూపల్లి కృష్ణారావు ఆధ్వర్యంలో విన్నవించడం జరిగింది. అందుకు గాను వెంటనే స్పందించిన కర్ణాటక ప్రభుత్వం జూరాలకు నీటిని విడుదల చేయడం జరిగింది.అందులో భాగంగా నేడు మక్తల్ నియోజకవర్గ శాసన సభ్యులు గౌరవ శ్రీ డా" వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు చిన్నగోప్లాపూర్ పంప్ హౌస్‌లో 650 క్యూసెక్కుల సామర్థ్యంతో ఒక పంపు ఆన్ చేసి అందులో 250 క్యూసెక్కులు భూత్పూర్ రిజర్వాయర్‌కు, మిగిలిన 400 క్యూసెక్కులను ఖానాపూర్ పంప్ హౌస్‌లోని ఒక పంపు సహాయంతో సంగంబండ రిజర్వాయర్‌కు మళ్ళించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బి. గణేష్ కుమార్, మాజీ జడ్పీటీసీ లక్ష్మారెడ్డి,మాజీ ఎంపీపీ లు చంద్రకాంత్ గౌడ్, గడ్డం పల్లి హన్మంతు, కోళ్ల వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాయికోడ్ ఆనంద్, కట్ట సురేష్, కావలి శ్రీహరి ,కావలి తాయప్ప, శాలం ,వాకిటి శ్యామ్, గ్రామస్తులు,రైతులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## : వికారాబాద్ జిల్లాలోని పరిగి యూనిట్ కార్యాలయం నందు ఆన్ లైన్ లో నిర్వహించిన వేలం పాటలో ' 9999 ' నంబర్ కి ఈ సారి భారీ ధర పలికింది ఈ వేలం పాటలో '9999 ' నంబర్ కి గిరిజపురం మాధవ రెడ్డి 4,55,450 (నాలుగు లక్షల యాభై ఐదు వేల నాలుగు వందల యాభై) రూపాయల కి వేలం పాట ద్వారా నంబర్ ను దక్కించుకున్నట్లు జిల్లా రవాణా అధికారి వెంకట్ రెడ్డి తెలిపారు..!!




వికారాబాద్ జిల్లా ప్రతినిధి :(జనం రిపోర్టర్ ):కొత్త సిరీస్ ప్రారంభం కావడంతో ఈ సారి పరిగి యూనిట్ కార్యాలయంకు 7,17,149 రూపాయల భారీ ఆదాయం లభించినట్లు ఆయన ఆ ప్రకటనలో తెలిపారు.

## భవన నిర్మాణ ఇతర రంగాల కార్మికులకు వైద్య పరీక్షలు



అమరచింత వనపర్తి జిల్లా ప్రతినిధి (జనం రిపోర్టర్ ):భవన నిర్మాణ ఇతర రంగాల కార్మికులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం అమరచింత మునిసిపాలిటీ కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం వద్ద వైద్య పరీక్షలు నిర్వహించారు. భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులకు అలాగే ఇతర రంగాల లో పనిచేస్తున్న కార్మికులకు వైద్య బృందం రక్త పరీక్షలు నిర్వహించారు. భవన నిర్మాణ కార్మికులుగా గుర్తింపు కార్డు కలిగి ఉన్నవారికి బీపీ, షుగర్, థైరాయిడ్, ఉదర సంబంధిత వ్యాధులకు సంబంధించిన పరీక్షలను నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో అమరచింత మండల కేంద్రంలోని పదవురు భావన నిర్మాణ కార్మికులు, ఇతర రంగాల కార్మికులు వైద్య పరీక్షలు చేయించుకున్నారు.

## తడి చెత్త,పొడి చెత్త,హానికర వ్యర్థాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలి

### ప్లాస్టిక్ కవర్ లు ఉపయోగించకుండా పర్యావరణాన్ని కాపాడాలి

### నిర్దేశించిన సమయంలో ప్రతి ఇంటికి వెళ్లి చెత్త సేకరణ జరగాలని సమయపాలన పాటించాలి కమిషనర్ జి.రఘునాథరెడ్డి




బాపట్ల జిల్లా (జనం రిపోర్టర్ ): బాపట్ల పురపాలక సంఘ పరిధిలోని పలువార్డుల నందు ఈరోజు ఉదయం మునిసిపల్ కమిషనర్ జి.రఘునాథరెడ్డి పర్యటించారు. తెల్లవారుజామున పటేల్ నగర్ వద్ద పారిశుద్ధ్య కార్మికుల హాజరు పట్టికను తనిఖీ చేసి కార్మికులకు కొన్ని సూచనలు చేశారు. నిర్దేశించిన సమయంలో ప్రతి ఇంటికి వెళ్లి చెత్త సేకరణ జరగాలని సమయపాలన పాటించాలని ఆదేశించారు.తడి చెత్త,పొడి చెత్త మరియు హానికర వ్యర్థాల గురించి ప్రజలకు అవగాహన కల్పించి హెూమ్ కంపోస్టింగ్ విధానం అమలు పరచాలని తెలియజేసారు.ప్లాస్టిక్ కవర్ లు ఉపయోగించకుండా పర్యావరణాన్ని కాపాడాలని కోరారు.సోర్స్ సెగ్రిగేషన్ విషయంలో 100 శాతం బాపట్ల పురపాలక సంఘాన్ని అగ్రగామి అయ్యేలా కృషి చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అనంతరం శ్రీనివాస్ నగర్ కాలనీ వద్ద పైప్ లైన్ లీకేజీని పరిశీలించి త్వరితగతిన పైపులైను లీకేజీ పనులను పూర్తి చేయాలని ఇంజనీరింగ్ సిబ్బందిని ఆదేశించారు. అనంతరం మూర్తి రక్షణ నగర్ మరియు చిన్న యాదవ పాలెం నందు పర్యటించి నీటి సరఫరా విషయమై ప్రజలనే నేరుగా అడిగి వివరాలు తెలుసుకున్నారు.అన్న క్యాంటీన్ ను సందర్శించి పరిసరాలను ఎప్పుడు శుభ్రంగా ఉంచాలని,క్యాంటీన్ సిబ్బందికి సూచించారు. క్యాంటీన్ కి వచ్చే ప్రజలకు శుభ్రమైన త్రాగునీరు అందించాలని అన్నారు. అనంతరం విశ్వబ్రాహ్మణ కాలనీ నందుగల పురపాలక సంఘ పార్కును పరిశీలించిన్న ఆయన పార్కు నందు జరుగుచున్న సుందరీకరణ పనుల గురించి ఇంజనీరింగ్ సిబ్బంది వివరాలు అడిగి తెలుసుకున్నారు. త్వరితగతిన పార్కు సుందరీకరణ పనులను పూర్తి చేసి పార్కును ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. వారి వెంట అసిస్టెంట్ ఇంజనీరు జి.ప్రసాద్, పురపాలక సంఘ సిబ్బంది ఉన్నారు.

## -వికారాబాద్ రైల్వే స్టేషన్ కు విచ్చేసిన సౌత్ సెంట్రల్ రైల్వే మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ని కలిసిన చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి (జనం రిపోర్టర్ ):చేవెళ్ల నియోజకవర్గం పలు సమస్యల పై సౌత్ సెంట్రల్ రైల్వే మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ గారిని కలిసి నియోజకవర్గంలో పలు సమస్యలపై వినతి పత్రం అందజేసిన చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య .ఈ సందర్భంగా హైదరాబాద్ -పూర్ణ ప్యాసింజర్ ను చిట్టిగిద్ద రైల్వే స్టేషన్ లో ఆపాలని, హుబ్లీ ఎక్స్ ప్రెస్ ,మచిలీపట్నం - బీదర్ మరియు ఎల్.టి.టి. ట్రైన్ ను శంకర్పల్లి రైల్వే స్టేషన్ లో ఆపాలని, అంతేకాకనవాబుపేట్ మండలంలో ఒకటి చించల్ పేట్, చిట్టి గిద్ద మరియు ముబారక్ పూర్ గ్రామాలలో మూడు అండర్ రైల్వే బ్రిడ్జి లు మంజూరు చేయాలని మేనేజర్ గారికి వినతి పత్రం అందజేశారు.



## లోవోల్టేజితో తరుచూ కాలుతున్న వ్యవసాయ మోటార్లు ట్రాన్స్ ఫార్మర్ నిర్మాణ గద్దె ధ్వంసం

### ఆందోళనలో నాగారం రైతులు





హసన్ పర్తి మండలం(జనం రిపోర్టర్ ):హసన్ పర్తి మండలం లోని నాగారం గ్రామంలో విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని సూదన్ పల్లి ఫీడర్ కింద గల నాగారం గ్రామంలో లోవోల్టేజి ఎక్కువలు తక్కువలు వస్తున్న కారణంగా వ్యవసాయ వినియోగం విద్యుత్ మోటార్లు తరుచూ కాలిపోవడంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు నాగారం గ్రామం సూదన్ పల్లి రోడ్డుకు గల తాటివనంలో కొంత మంది రైతులకు చెందిన దాదాపు 75 వ్యవసాయ వినియోగ విద్యుత్ మోటార్లుకు ఒకటే ట్రాన్స్ ఫార్మర్ కలదు.75 మోటార్లకు ఒకటే ట్రాన్స్ ఫార్మర్ ఉండడం వల్ల విద్యుత్ సరిగా అందక, లోవోల్టేజి కారణంగా తరుచూ విద్యుత్ మోటార్లు కాలిపోవడంతో తీవ్రంగా నష్టపోతున్నారు.రైతులు ఈ ట్రాన్స్ ఫార్మర్ కింద రైతులందరు కలిసి రెండు ట్రాన్స్ ఫార్మర్ లు ఉంటే, ఒక ట్రాన్స్ ఫార్మర్ కింద సగం మోటార్లు , మరో ట్రాన్స్ ఫార్మర్ కింద సగం మోటార్లు ఉంటే లోవోల్టేజి బాధ ఉండదని గ్రహించి,ఈ మధ్యకాలంలో స్థానిక ఎమ్మెల్యే ను కలిసి తమ బాధను చెప్పుకొని, అదనపు ట్రాన్స్ ఫార్మర్ కావాలని కోరగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే కొత్త ట్రాన్స్ ఫార్మర్ మంజూరి చేయించారు.మంజూరి అయిన ట్రాన్స్ ఫార్మర్ ను బిగించుటకు రైతులు పాత ట్రాన్స్ ఫార్మర్ ప్రక్కనే ఒక గద్దెను నిర్మించారు.తమ స్థలంలో గద్దెను నిర్మించారని ఒక వర్గానికి చెందిన కొందరు వ్యక్తులు గద్దెను సోమవారం కూల్చివేశారు.దీంతో అక్కడి రైతులు ట్రాన్స్ ఫార్మర్ గద్దెను కూల్చివేయడంపై హసన్ పర్తి పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశారు.

## దారుర్ ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన అనిత..!!




వికారాబాద్ జిల్లా ప్రతినిధి : దారూర్ (జనం రిపోర్టర్ ): ధరూర్ పోలీస్ స్టేషన్లో ఎస్సైగా బాధ్యతలు నిర్వహించిన అనిత. గత రెండు సంవత్సరాల నుండి వికారాబాద్ పోలీస్ స్టేషన్లో నిధులు నిర్వహించి ఆమె మాట్లాడుతూ ధరూర్ మండల పరిధిలోని ప్రతి గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్న డైరెక్ట్ గా పోలీస్ స్టేషన్ కి వచ్చి ఫిర్యాదు చేసినట్లయితే ప్రజలు సమస్యలు తీర్చి దిగుతానని ఎస్సై అనిత తెలిపారు. గత రెండు సంవత్సరాల నుండి వికారాబాద్ పోలీస్ స్టేషన్లో ప్రజలకు ఎల్లవేళలా ఉండి వారి సమస్యలు తీర్చాలని అన్నారు. అదే మాదిరిగా దారుణ మండల పరిధిలోని ఏ గ్రామంలోని ఎలాంటి సమస్యలు ఉన్నా తమకు సమాచారాన్ని ఇచ్చినట్లయితే మీ సమస్యలు ఇది తనని అన్నారు. దారులు మండలంలోని ఏ గ్రామంలోని ఎక్కడైనా ఎలాంటి సమస్యలు ఉన్న పోలీస్ స్టేషన్కు వచ్చి మీ యొక్క సమస్యను దరఖాస్తు ద్వారా ఫిర్యాదు చేసినట్లయితే ఆ సమస్యను ఆమె అన్నారు.

## మార్చి 9వ తేదీ శ్రీ సిద్ధి విఘ్నేశ్వర స్వామి దేవాలయ పున ప్రతిష్ట మహెూత్సవం...

.. రేపల్లె. (జనం రిపోర్టర్ ):మార్చి 9వ తేదీ ఆరో వార్డులో ఉత్తనంగా పునః ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించిన శ్రీ సిద్ధి విఘ్నేశ్వర స్వామి దేవాలయం మహెూత్సవం జరుగుతుందని ఆలయ కమిటీ సభ్యులు తెలియజేశారు సోమవారం కమిటీ సభ్యులు మాట్లాడుతూ స్థానిక ఆరో వార్డులో పెద్ద కూరగాయల మార్కెట్ సమీపంలో 1952 సంవత్సరంలో జోరిగ బంగారయ్య నిర్మించిన శ్రీ సిద్ధి విఘ్నేశ్వర స్వామి దేవాలయం శిథిలావస్థకు చేరుకోవడంతో ఆ ప్రాంత ప్రజలు కమిటీగా ఏర్పడి స్వామివారికి గుడి పున ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించాలని తలచి అధికారులతోనూ రాజకీయ నాయకులతోను సంప్రదింపులు జరిపి ఆలయ పున ప్రతిష్ట కార్యక్రమం ప్రారంభించి పూర్తి చేయడం జరిగింది మార్చి 9వ తేదీన విగ్రహ ప్రతిష్ట నవగ్రహాల ప్రతిష్ట ధ్వజస్తంభం ప్రతిష్ట కార్యక్రమం జరుగుతుందని భక్తులు విరివిగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు ఆలయ నిర్మాణానికి దాతలు ఎవరైనా ముందుకు వస్తే స్వీకరించటం దొరుకుతుందని కమిటీ సభ్యులు తెలియజేశారు శ్రీ సిద్ధి విఘ్నేశ్వర స్వామి దేవాలయ పునర్ ప్రతిష్టా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర రెవెన్యూ రిజిస్ట్రేషన్ మరియు స్టాంపుల శాఖ మాత్యులు అనగాని సత్య ప్రసాద్ మాజీ మంత్రివర్యులు మోపిదేవి వెంకటరమణారావు కృష్ణ పశ్చిమ డెల్టా ప్రాజెక్టు కమిటీ చైర్మన్ పంతాన్ని మురళీధర్ రావు టిడిపి రాష్ట్ర కార్యదర్శి గోడపాటి శ్రీనివాసరావు పాల్గొంటారని కమిటీ సభ్యులు తెలియజేశారు ఈ కార్యక్రమాలన్నీ ఆలయ కార్యనిర్వహణాధికారి దీవి వెంకట అప్పలాచార్యులు నిర్వహిస్తున్నారని తెలిపారు

## మహాశివరాత్రికి చురుగ్గా ఏర్పాట్లు



మొగల్తూరు (జనం రిపోర్టర్ ):మహాశివరాత్రిని పురస్కరించుకుని చిన శ్రీశైలం గా పిలవబడే మొగల్తూరు లోని వన మల్లిఖార్జున స్వామి, పార్వతి విశ్వేశ్వర స్వామి దేవాలయాల్లో శివరాత్రి ఉత్సవాలకు ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయి. స్వామివారి కల్యాణం అనంతరం అభిషేకాలు జరుగుతాయి. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించే విధంగా ఆలయాల నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. మొగల్తూరులో ప్రధానంగా ఉన్న శ్రీ భ్రమరాంబికా వన మల్లికార్జున స్వామి, హై స్కూల్ రోడ్ లో ఉన్న శ్రీ పార్వతి విశ్వేశ్వర స్వామి ఆలయాలకు భక్తులు తెల్లవారుజామునుండే స్వామివారి దర్శనం కోసం క్యూ కట్టనున్నారు. అయితే భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకొని నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు

# ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికల నిర్వహణే ప్రధాన లక్ష్యం.... మంచిర్యాల డీసీపీ భాస్కర్....



రామగుండం(జనం రిపోర్టర్ ):రామగుండం:ఫిబ్రవరి 25.మంగళవారం రామగుండం పోలీస్ కమీషనర్ శ్రీ ఎం. శ్రీనివాస్ ఆదేశాల మేరకు ఏమ్మెల్సీ పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎన్నికలలో భాగంగా 27వ. తేదీన జరగనున్న పోలింగ్ సందర్భంగా బ్యాలెట్ ల తరలింపు, పోలింగ్ కేంద్రాల వద్ద, తిరిగి స్ట్రాంగ్ రూమ్ కి చేరే వరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు అధికారులు, సిబ్బందితో సిసిసి నస్పూర్



లోని ఎ ఎస్ ఆర్ కన్వెన షన్ హాలు నందు ఇట్టి సమావేశాన్ని నిర్వహించారు. పోలింగ్ భూత్ల వద్ద, ఇతర డ్యూటీ లు , రూట్ మొబైల్స్ ఇంచార్జి అధికారులకు పలు సూచనలు, ఆదేశాలు చేశారు.ఈ సందర్భంగా డిసీపీ మాట్లాడుతూ..ఎం ఎల్ సి ఎన్నికలు ప్రశాంతంమైన వాతావరణంలో ఫ్రీ అండ్ ఫేర్ ఎన్నికల నిర్వహణే ప్రధాన లక్ష్యంగా, అధికారులు సిబ్బంది ఎన్నికల విధుల నిర్వహించాలని డిసీపీ సూచించారు. ఎన్నికల నిర్వహణ పట్ల, చేయవలసిన విధుల పట్ల, మొబైల్ పార్టీల నందు, పోలింగ్ సమయం పట్ల వివిధ అంశాలతో కూడిన పూర్తి అవగాహనను సిబ్బందికి అందించడం జరిగింది. ఎన్నికల విధులలో సిబ్బంది ఎవ్వరూ కూడా అలసత్వం చూపరాదని, ఎన్నికల నిర్వహణ ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని సూచించారు. ఏ చిన్న సంఘటన జరిగడానికి ఆస్కారం ఉన్న వెంటనే ఉన్నతాధికారులకు తెలియజేయాలని సూచించారు. రూట్ మొబైలు అధికారులు డి ఆర్ సి సెంటర్ నుండి బ్యాలెట్ లు తీసుకున్న నుండి పోలింగ్ స్టేషన్ కు వెళ్ళే వరకు, పోలింగ్ అనంతరం తిరిగి డి ఆర్ సి సెంటర్ కు చేరేవరకు ఎట్టి పరిస్తితులల్లోనూ వదిలి వెళ్లరాదన్నారు. పోలింగ్ స్టేషన్ల వద్ద ప్రజలకు 100 మీటర్ల పరిధిలో గూమి కూడకుండా, ఓటర్ల క్రమబద్ధీకరణతో క్యూలైన్లను పాటిస్తూ ఓటు హక్కును వినియోగించుకునే విధంగా చూడాలని సూచించారు. ప్రతి ఒక్క సిబ్బంది వద్ద తాము నిర్వహించే పోలింగ్ స్టేషన్ పరిధిలో వచ్చే ఉన్నతాధికారుల మొబైల్ నెంబర్లను ముందుగానే తీసుకోవాలని సూచించారు. రూట్ మొబైల్స్ నందు సిబ్బంది రిసెప్షన్ సెంటర్ కు వచ్చేంతవరకు అప్రమత్తంగా ఉంటూ, తమ విధులను పూర్తిగా నిర్వర్తించాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల వద్ద విధులు నిర్వర్తించే అధికారులు చుట్టూ ఉన్న పరిసరాలను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని సూచించారు. ఏదైనా సమస్య ఉందని సమాచారం వచ్చిన వెంటనే దగ్గర లో ఉన్న రూట్ మొబైల్ సిబ్బంది స్పందించి, సమస్య పరిష్కారం అయ్యేలా చూడాలి. సమస్యాత్మక వ్యక్తుల కదలికలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసుకొని ఎన్నికల నియమ నిబంధనల ప్రకారం చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ సమావేశంలో మంచిర్యాల ఏసీపీ ఆర్. ప్రకాష్, మంచిర్యాల రూరల్ సీఐ అశోక్, సీఐ లు, ఎస్ఐ లు, సిబ్బంది పాల్గొన్నారు.

## అమరచింత నుండి శ్రీశైలానికి యువకుల బైకు యాత్ర



అమరచింత వనపర్తి జిల్లా ప్రతినిధి (జనం రిపోర్టర్ ):వనపర్తి జిల్లా అమరచింత నుండి పలువురు యువకులు, మంగళవారం మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని అమరచింత నుండి శ్రీశైలానికి 240 కిలోమీటర్లు బైకులపై బయలుదేరి వెళ్లారు. మంగళవారం సాయంత్రానికి శ్రీశైల మల్లన్న సన్నిధికి చేరుకున్నారు. నేడు శ్రీశైల మల్లన్న దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి తిరుగు ప్రయాణం చేస్తామని తిరుమలి సత్యనారాయణ లడ్డు, ఒగ్గు వెంకటేష్, జన్ను రాజు, ఉగ్ర నరసింహ ,రేవుల మురళి, చింతపల్లి రఘు, తిరుమలి శ్రీహరి, తిరుమల రమేష్ ,జాలి రవి, కుమ్మరి రవి ,వెల్డింగ్ వంశీ తెలిపారు.

## ఒక కుటుంబం మాదిరిగా పని చేస్తూ ముందుకు సాగాలి
## వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి (జనం రిపోర్టర్ ): వికారాబాద్ పట్టణం ఎన్నెపల్లిలోని బి ఆర్ఎస్భవన్ (జిల్లా బి ఆర్ఎస్ పార్టీ కార్యాలయం) లో నిర్వహించిన వికారాబాద్ పట్టణ బి ఆర్ఎస్ పార్టీ నాయకుల కార్యకర్తల అంతర్గత సమావేశానికిలి హాజరైన వికారాబాద్ జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్సమావేశంలో భాగంగా వికారాబాద్ పట్టణంలోని వార్డుల వారిగా టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తల అభిప్రాయం మేరకు మాజీ కౌన్సిలర్ గోపాల్ ముదిరాజ్లి ని వికారాబాద్ పట్ట టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులుగా, సుభాన్ రెడ్డిని కార్యనిర్వాహక అధ్యక్షులు మరియు గాండ్ల మల్లికార్జున్లి గారిని జనరల్ సెక్రెటరీ





నియమించారు.ఈ సందర్భంగా నూతనంగా నియమితులైనవారికి జిల్లా పార్టీ అధ్యక్షులు డాక్టర్ మెతుకు ఆనంద్శుభాకాంక్షలు తెలియజేశారు. అందరు ఒక కుటుంబం మాదిరిగా ముందుకు సాగాలని, పట్టణ మరియు మండల నాయకులు సంయుక్తంగా పనిచేసి టిఆర్ఎస్పార్టీని బలోపేతం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బిసి కమిషన్ మాజీ సభ్యులు శుభప్రద్ పటేల్, పట్టణ మాజీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, సీనియర్ నాయకులు మేక చంద్రశేఖర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు అనంత్ రెడ్డి, రమేష్ గౌడ్, కృష్ణ రెడ్డి, లక్ష్మణ్, రాములు, గంగారం బిఆర్ శేఖర్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ పాండు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ లివిజయ్ కుమార్, వికారాబాద్ మండల అధ్యక్షులు నారెగూడెం మహిపాల్ రెడ్డిలి, కార్య నిర్వాహక అధ్యక్షులు పడిగళ్ళ అశోక్లి, సీనియర్ నాయకులు దేవదాసు, మల్లేశం, నాయకులు రమణ, అనంతయ్య, సురేష్ గౌడ్, రాజేందర్ గౌడ్, షఫీ వికారాబాద్ పట్టణ మైనార్టీ విభాగం అధ్యక్షులు ముర్తుజా ఆలీ, వికారాబాద్ పట్టణ యువజన విభాగం అధ్యక్షులు గిరీష్ కొఠారి తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికలకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు....

-పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్..



రామగుండం(జనం రిపోర్టర్ ):రామగుండం పోలీస్ కమీషనరేట్ లో పెద్దపల్లి, మంచిర్యాల జోన్స్ వ్యాప్తంగా పట్టభద్రుల , టీచర్స్ ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాలు - 108, లొకేషన్లు - 36 పెద్దపల్లి జోన్ వ్యాప్తంగా ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాలు 50, లొకేషన్లు 15 మొత్తం పోలింగ్ స్టేషన్లు 50 మంచిర్యాల జోన్ వ్యాప్తంగా ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాలు. 58, లొకేషన్లు 21 మొత్తం పోలింగ్ స్టేషన్లు 58 అన్ని పోలింగ్ స్టేషన్లకు నెంబర్ మార్క్ చేయడం జరిగింది. పోలింగ్ స్టేషన్లలో వెబ్ కాస్టింగ్ జియో ట్యాగింగ్ పూర్తి చేయడం జరిగింది. రూట్ మొబైల్స్ 19, స్ట్రైకింగ్ ఫోర్స్ 17, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ 05, ఎఫ్ఎస్టి, విఎస్టి టీమ్స్,07 ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడానికిఏసీపీలు - 05, సిఐలు - 21, ఎస్ఐలు - 37, ఏఎస్ఐ, హెడ్ కానిస్టేబుళ్లు 111, కానిస్టేబుళ్లు 198, ఆర్మడ్ సెక్షన్ 17.5 సెక్షన్స్ ,ఎచ్ జి ఎస్ 78 మొత్తం పోలీస్ అధికారులు సిబ్బంది 560 మంది అధికారులు సిబ్బందితో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది. సిఐలు సర్కిల్ పరిధిలో ఏసీపీలు డివిజన్ పరిధిలో బందోబస్తు పర్యవేక్షణ చేస్తారని పోలీస్ కమిషనర్ తెలిపారు.

### 163 బి ఎన్ ఎస్ ఎస్-2023 సెక్షన్ అమలు

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో పట్టభద్రుల, టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికలు తేదీ: 27-02-2024 నాడు ఉన్నందున. ప్రశాంతమైన వాతావరణంలో సజావుగా ఎన్నికలు నిర్వహించేందుకు గాను, తేదీ 25-02-2025 సాయంత్రం 4:00 గంటల నుండి, తేదీ 28-02-2025 ఉదయం 8:00 గంటల వరకు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో పోలింగ్ కేంద్రాల 100 మీటర్ల చుట్టూ 163బి ఎన్ ఎస్ ఎస్ -2023 సెక్షన్ అమలు చేస్తున్నట్లుగా రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ ఈరోజు ఉత్తర్వులు జారీ చేసారు . 1. పోలింగ్ కేంద్రాల వద్ద 100 మీటర్ల చుట్టూ 163 బి ఎన్ ఎస్ ఎస్ సెక్షన్ అమలులో ఉంది. 2. ఐదుగురు కానీ అంతకంటే ఎక్కువమంది కానీ గుంపులు గుంపులుగా తిరగవద్దు.3. పార్టీ జెండాలు పార్టీ గుర్తులు ప్లే కార్డ్స్ ధరించవద్దు, ప్రదర్శించవద్దు.4. మైకులు, లౌడ్ స్పీకర్లు వాడరాదు, పాటలు ఉపన్యాసాలు ఇవ్వకూడదు.5. ధర్నాలు, రాస్తారోకోలు, ఊరేగింపులు, టపాకాయలు కాల్చడం లాంటివి నిర్వహించడం నేరంగా పరిగణించడంతో పాటు సదరు వ్యక్తుల పై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీస్ కమిషనర్ తెలిపారు. ఓటు హక్కు కలిగిన పట్టభద్రులు, ఉపాద్యాయులు, పోలీసుల సలహాలు సూచనలు పాటించి ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించడానికి సహకరించాలని సూచించారు.

## రైల్వే బ్రిడ్జి తనిఖీ చేసిన దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్..!!

**వికారాబాద్ నుండి చిట్టి గడ్డ రైల్వే స్టేషన్ వరకు వెనుక విండో తనిఖీ నిర్వహించారు, దీనిలో ట్రాక్, వంతెనలు సిగ్నలింగ్ వ్యవస్థల నిర్వహణకు సంబంధించిన భద్రతా అంశాలను పరిశీలించారు..!!**





వికారాబాద్ జిల్లా ప్రతినిధి:(జనం రిపోర్టర్ ): దక్షిణ మధ్య రైల్వే ( ఎస్ సి ఆర్ ) జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ మంగళవారం వికారాబాద్ నుండి చిట్టిగడ్డ దగ్గర రైల్వే బ్రిడ్జ్ పరిశీలించారు. రైల్వే స్టేషన్ వరకు తనిఖీ నిర్వహించారు, దీనిలో ట్రాక్, వంతెనలు మరియు సిగ్నలింగ్ వ్యవస్థల నిర్వహణకు సంబంధించిన భద్రతా అంశాలను ఆయన పరిశీలించారు.వంతెన ప్రాంగణాన్ని పరిశీలించి స్టేషన్ మాస్టర్ కార్యాలయంలో అధికారిక రికార్డులను పరిశీలించారు. దేవరకద్ర రైల్వే స్టేషన్లోని సౌకర్యాలను మరింత అభివృద్ధి చేయడానికి ప్రణాళికల గురించి అధికారులతో చర్చించారు.



## ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి ని పట్టభద్రుల ఎమ్మెల్సీగా గెలిపించండి
## మాజీ పట్టణ అధ్యక్షులు ముద్ధం తిరుపతి గౌడ్

చొప్పదండి,(జనం రిపోర్టర్ ):విద్య, ఉద్యోగ, ఉపాధి, సంక్షేమం,అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. ఈ నెల 27 జరిగే కరీంనగర్, మెదక్, నిజామా బాద్, ఆదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని చొప్పదండి మాజీ పట్టణధ్యక్షులు ముద్దం తిరుపతి గౌడ్ పట్ట భద్రులను కోరారు.అనంతరం ఆయన మాట్లాడుతు..కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆల్ ఫోర్స్ సంస్థల అధినేత ఊట్కూరి నరేందర్ రెడ్డి కి మద్దతిస్తూ మొదటి ప్రాధాన్యత సీరియల్ నెంబర్ 2 లో ఒకటవ నంబర్ వేసి గెలిపించాలని అన్నారు.సీఎం రేవంత్ రెడ్డి పట్టభద్రుల సంకల్ప సభతో నూటికి నూరు శాతం కచ్చితంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి గెలుపు ఖాయమని పట్టబద్దుల అందరికీ ఎవరికి ఓటు వేయాలో తెలుసని తెలంగాణ ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి చూస్తున్నారని నరేందర్ రెడ్డి పై దుష్ప్రచారం చేస్తున్న బిజెపి పార్టీకి బుద్ధి వచ్చేలా తీర్పునిస్తారని ఆయన అన్నారు.

# వెలగలపాలెంలో ఫ్యామిలీ డాక్టర్ సేవలు డాక్టర్ యామిని ప్రియ




రాజవొమ్మంగి(జనం రిపోర్టర్ ):అల్లూరి జిల్లా రంపచోడవరం నియోజకవర్గం రాజవొమ్మంగి మండలం వెలగలపాలెం గ్రామంలో జడ్డంగి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు డాక్టర్ యామిని ప్రియ ఆధ్వర్యంలో వైద్య బృందం ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం మంగళవారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో 42 మంది రోగులను పరీక్షించి అవసరమైన వారికి బిపి షుగర్ పరీక్షలు చేసి నిర్ధారణ ఐన వారికి మందులు పంపిణీ చేశారు అదేవిధంగా గర్భిణీ స్త్రీలను వయోవృద్ధులను వారివారి ఇండ్లకు వెళ్లి వైద్య పరీక్షలు చేసి మందులు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ హెచ్పీ రమ్య,హెచ్ వీ చిన్నాయమ్మ,104 డీఈవో శ్రీనివాస్ పైలట్ కనకరాజు అంగన్వాడి టీచర్లు ఆశాలు తదితరులు పాల్గొన్నారు..

## పేకాట ఆడుతున్న ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు

**గుడిబండ(జనం రిపోర్టర్ ):గుడిబండ గ్రామ శివారుల్లోని బహిరంగ స్థలంలో కొంతమంది కూర్చుని డబ్బులను ఫణంగా పెట్టి గ్యాంబ్లింగ్ నిర్వహిస్తుండగా ఎస్సై రాజకుల్లాయప్ప రాబడిన సమాచారం మేరకు ఎస్సై తన సిబ్బందితో కలిసి పేకాట రాయుళ్ల పై దాడి చేసి జమ్మలబండ గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులను అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి 7వేల రూపాయలు నగదును స్వాధీన చేసుకొని వారిపై గ్యాంబ్లింగ్ యాక్ట్ కింద**
**కేసు నమోదు చేసినట్లు ఎస్సై కుల్లాయప్ప తెలిపారు.**

## పిడికిలి ఫౌండేషన్ 11వ వార్షికోత్సవం



వేటపాలెం (జనం రిపోర్టర్ ): మండల పరిధి లో ని దేశాయ్ పేట పంచాయతీ నీలకంఠపురం అనాథ వృద్ధ శరణాలయంలో పిడికిలి ఫౌండేషన్ 11వ వార్షికోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వృద్ధులకు దిండ్లు, పండ్లు, బిస్కట్స్ పంపిణీ అనంతరం ఆశ్రమ వృద్ధులకు శాశ్వత అన్నదానం కార్యక్రమం నిర్వహించడం జరిగింది అన్ని తెలిపారు. ఈ కార్యక్రమం లో ప్రతినిధులు తిరుమలశెట్టి కోటేశ్వరరావు, షేక్ మస్తాన్ వలి, షేక్ నూర్ మహమ్మద్, పింజల నాగవర ప్రసాద్, షేక్ నాగూర్, కొనేటి రజనీకాంత్, గంటా చంద్రశేఖర్, షేక్ సుభాని, మాచర్ల వీరశివాజీ, గలభా వీరబ్రహ్మం, ఉప్పుతెర్ల ఆదిశేషు, ఉండవల్లి వీరభద్రాచారి, ఆశ్రమ కన్వీనర్ డా. సత్రం మల్లేశ్వరరావు, అధ్యక్షులు గుత్తి విశ్వేశ్వరరావు, కార్యదర్శి సజ్జా జోగేశ్వరరావు, సంయుక్త కార్యదర్శి యారాసు హేమసుందరరావు, వృద్ధులు పాల్గొన్నారు.

## : చికెన్ అందరూ తినండి, అపోహాలు వద్దు, ఎలాంటి హాని లేదు జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి



బాపట్ల జిల్లా (జనం రిపోర్టర్ ): చికెన్ మరియు కోడి గ్రుడ్లు మేళా కార్యక్రమం మంగళవారం స్థానిక కలెక్టరేట్ ఆవరణలోని కలెక్టర్ కార్యాలయం ఎదురుగా ఉన్న పార్కింగ్ ప్రదేశంలో జిల్లా పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. జిల్లా కలెక్టర్ వెంకట మురళి, జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ వేణుగోపాల్, జిల్లా అధికారులు హాజరయ్యారు. చికెన్ తో తయారు చేసిన వివిధ రకాల ఆహార పదార్థాలను అధికారులు తినడమే గాకుండా అందరూ ధైర్యంగా తినాలని సూచించారు. అపోహాలు మాని ఎంతో విలువైన ప్రోటీన్ లు ఉండే చికెన్ తినాలని కలెక్టర్ చెప్పారు. చికెన్ తినడం వల్లజీబీఎస్ వ్యాధి శోకదని, ఎలాంటి అనారోగ్యం ఉండదన్నారు. అందరికీ ఆదర్శంగా ఉండాలని ఈ కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. అత్యధికమైన వేడిలో ఉడికించడం ద్వారా బ్యాక్టీరియా చనిపోతుందని చెప్పారు. ప్రజలు భయపడవద్దు, అపోహాలు మానండని తెలిపారు. అపోహాలతో పౌల్ట్రీ వ్యాపారాలకు నష్టం వాటిల్లిందని, అవగాహనతో చికెన్ వినియోగించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, పౌల్ట్రీ వ్యాపారులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చిన్నయి కోచింగ్ సెంటర్లు ముందస్తు అడ్మిషన్లు ప్రారంభం

మడకశిర (జనం రిపోర్టర్ ):మడకశిర నియోజకవర్గం లోని పదవ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థిని విద్యార్థులకు తెలియజేయడమేమనగా శ్రీ చిన్నయి కోచింగ్ సెంటర్లు రెండు నెలలు శిక్షణ కార్యక్రమం నిర్వహించబడును కావున నియోజకవర్గం విద్యార్థిని విద్యార్థులకు ముందస్తు అడ్మిషన్లు కలవు ఫిబ్రవరి నుండి రెండు తేదీన ప్రారంభం కలదు బాల బాలికల ప్రత్యేక తరగతులు మరియు ప్రత్యేక హాస్టల్ వసతి కల్పించబడును ఆసక్తి గలవారు డైరెక్టర్ ఎస్ వెంకట్ ఫోన్ నెంబర్ 7013721155,95 73770746 నెంబర్లు సంపాదించవలసిన కోరారు

## బండి రజినిని కలిసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు



హసన్ పర్తి మండలం (జనం రిపోర్టర్ ): ఈరోజు హసన్ పర్తి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ బండి రజనీకుమార్ తల్లి అనారోగ్యం తో హాస్పిటల్ లో ఉండగా విషయాన్ని తెలుసుకొని హాస్పిటల్ కి వెళ్లి బండి రజనీని కలిసి వారి అమ్మ ఆరోగ్య పరిస్థితులను తెలుసుకొని పరామర్శించడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి దండ్రి సాంబయ్య, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ మాజీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కేతాపాక చిన్ని పాల్గొన్నారు

## 41 ఏళ్ల తర్వాత.. కాంగ్రెస్ మాజీ ఎంపీకి జీవితఖైదు శిక్ష




న్యూఢిల్లీ: 1984లో జరిగిన సిక్కుల ఊచకోత గురించి అందరికి తెలిసిందే. ఈ దారుణఖాండలో దేశవ్యాప్తంగా వేలాది మంది సిక్కులను హతమార్చారు. అయితే ఈ అల్లర్లు జరిగిన 41 ఏళ్ల తర్వాత ఈ కేసులో నిందితుడిగా ఉన్న వ్యక్తికి కోర్టు శిక్ష విధించింది. 1984, నవంబర్ 1వ తేదీన జశ్వంత్ సింగ్, ఆయన కుమారుడు తరుణ్‌దీప్ సింగ్‌ను హత్య చేసిన నేరంలో కాంగ్రెస్ మాజీ ఎంపి సజ్జన్ కుమార్‌కు ఢిల్లీ న్యాయస్థానం జీవితఖైదు శిక్ష విధిస్తూ.. తీర్పు వెలువరించింది. అల్లర్లు జరుగుతున్న నేపథ్యంలో సజ్జన్ కుమార్ ఓ పెద్ద గుంపుతో జశ్వంత్ సింగ్ ఇంటిపై దాడి చేశారు. జశ్వంత్ సింగ్‌ను హత్య చేసినందుకు ఫిర్యాదుదారు, జశ్వంత్ సింగ్ భార్య సజ్జన్‌కు ఉరి శిక్ష విధించాలని కోర్టును కోరింది. అయితే దీన్ని తోసిపుచ్చిన న్యాయస్థానం ఆయనకు జీవితఖైదు విధించింది. ఫిబ్రవరి 12వ తేదీన ఈ నేరంలో సజ్జన్‌ను కోర్టు దోషిగా నిర్ధారించింది. అయితే ఢిల్లీ కంటోన్మెంట్‌లో జరిగిన మరో అల్లర్ల కేసులో సజ్జన్ కుమార్‌కు గతంలోనే యావజ్జీవ శిక్ష పడింది. దీంతో ఆయన ప్రస్తుతం తీహార్ జైలులో ఉన్నారు.ం

## ఉద్యోగాలు ఇచ్చేశామని ఎలా చెప్తారు?: బొత్స



అమరావతి: విసిలతో బలవంతంగా రాజీనామా చేయించారని ఆంధ్రప్రదేశ్ ఎమ్మెల్సీ బొత్స నారాయణ తెలిపారు. గవర్నర్ ప్రసంగంపై చర్చలో వాదోపవాదనలు జరిగిన చర్చలో మంత్రి నారా లోకేష్ పై బొత్స తీవ్ర వ్యాఖ్యలు చేశారు. విసిలతో బలవంతంగా రాజీనామా చేయించడంపై విచారణ జరిపిస్తే తాము నిజానిజాలు నిరూపిస్తామని బొత్స అన్నారు. విచారణకు లోకేష్ సిద్ధమా? ఎందుకు భయపడుతున్నారని ప్రశ్నించారు. మంత్రులు అడ్డు తగలడంపై బొత్స అభ్యంతరం చెప్పారు. మంత్రుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉద్యోగాలు ఇచ్చేశామని గవన్నర్ ప్రసంగంలో ఎలా చెప్తారని బొత్స ధ్వజమెత్తారు. కేంద్ర ప్రభుత్వం టిడిపి, జనసేనపై ఆధారపడి ఉన్నా ప్రత్యేక హెూదా సాధించలేక పోయారని విమర్శించారు. వరుదు కల్యాణి మాట్లాడుతుండగా మళ్లీ లోకేష్ అడ్డు తగిలాడని చెప్పారు. తదుపరి మేం కేంద్రానికి బేషరతుగా మద్దతు ఇచ్చామని, మా మీద కేంద్రం ఆధారపడిందని ఏనాడు చెప్పలేదని లోకేష్ అంటున్నారని, బొత్స పేర్కొన్నారు.

## కుంభమేళ.. కొత్త ఆంక్షలు విధించిన యోగి సర్కార్



ప్రయాగ్‌రాజ్: 144 సంవత్సరాలకు వచ్చిన మహాకుంభమేళలో పాల్గొనేందుకు దేశ విదేశాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు పోటెత్తిన విషయం తెలిసిందే. ఇప్పటివరకూ 60 కోట్ల మందికి పైగా ఈ వేడుకలో పాల్గొని పవిత్రస్నానాలు చేశారు. అయితే ఆ ఆధ్యాత్మిక ఉత్సవం బుధవారంతో ముగియనుంది. మరోవైపు అదే రోజు మహా శివరాత్రి కావడంతో భక్తులు పెద్ద ఎత్తున వచ్చే అవకాశం ఉంది. దీంతో యోగి సర్కార్ భక్తులకు కొత్త ఆంక్షలు విధించింది. కుంభమేళకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేసింది సర్కార్. భక్తుల రద్దీ దృష్ట్యా గతంలో జరిగిన అవాంఛనీయ ఘటనలు మళ్లీ పునారావృతం కాకుండా మంగళవారం సాయంత్రం 4 గంటల నుంచి కుంభమేళా ప్రాంతాన్ని నో వెహికల్ జోన్‌గా ప్రకటించారు. నిత్యవసరాల కోసం వచ్చే వాహనాలనే అనుమతిస్తామని అధికారులు తెలిపారు. భక్తులు తమ సమీప ఘాట్‌లలోనే పవిత్రస్నానాలు చేయాలని స్పష్టం చేశారు. ఉచిత ఆహారం, వైద్యసదుపాయాలు అందుబాటులో ఉంటాయని అన్నారు.

## దక్షిణాది రాష్ట్రాలపై వేలాడుతున్న కత్తిలాంటిది : స్టాలిన్



చెన్నై : నియోజకవర్గాల పునర్విభజన, హిందీ భాషా విధింపు దక్షిణాది రాష్ట్రాలపై వేలాడుతున్న కత్తిలాంటివని తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ వ్యాఖ్యానించారు. చెన్నైలో ఏర్పాటు చేసిన ఆయన మాట్లాడారు. అవసరమైతే మరో భాషా యుద్ధానికి కూడా సిద్ధమేనని కేంద్రాన్ని హెచ్చరించారు. వచ్చే వారం అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసి, ఈ అంశంపై చర్చ జరపాలని పిలుపునిచ్చారు. అన్ని రంగాలలో ముందుండి, జనాభా నియంత్రణను సాధించిన తమిళనాడు గొంతుకను పార్లమెంటులో అణిచివేస్తుందని మండిపడ్డారు. పార్లమెంటులో తమ రాష్ట్ర ప్రాతినిధ్యం తగ్గితే.. తమిళనాడు గొంతుకను వినిపించే అవకాశం ఉండదని అన్నారు. జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల పునర్విభజన చేపడితే తమిళనాడు వంటి దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతందని అన్నారు. దక్షిణాది రాష్ట్రాలకు సీట్లు తగ్గిపోతాయని, బిజెపికి బలమైన ప్రాతినిధ్యం, అత్యధిక జనాభా ఉన్న ఉత్తప్రదేశ్ వంటి కొన్ని రాష్ట్రాలకు సుమారు 60 శాతం కంటే అధిక సీట్లు వస్తాయని, 80 నుండి 126కి పెరుగుతాయని అన్నారు. ఈ పోరాటం సభ్యుల గురించి కాదని, తమ రాష్ట్ర హక్కుల కోసమని అన్నారు. నీట్, త్రిభాషా విధానం, కేంద్రం నుండి నిధుల కేటాయింపుపై చర్చించేందుకు అన్ని పార్టీలను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు.

## వైసిపికి బిగ్ షాక్.. జనసేనలోకి ఆ పార్టీ కార్పొరేటర్లు




ఒంగోలు : ఆంధ్రప్రదేశ్‌లో టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వైఎస్సార్‌సిపి పార్టీకి వరుసగా షాక్‌లు తగులుతున్నాయి. ఆ పార్టీ నేతలు.. టిడిపి, జనసేన పార్టీల్లో చేరుతున్నారు. ఇప్పటికే వైసిపి కీలక నేత మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి జనసేన పార్టీలో చేరారు. తాజాగా 20 మంది కార్పొరేటర్ల తోపాటు ముగ్గురు కోఆప్షన్ సభ్యులు బాలినేని సమక్షంలో జనసేనలోకి చేరేందుకు సిద్ధమయ్యారట. వీరి చేరికలపై ఎప్పటి నుంచో చర్చలు జరుగుతున్నా.. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అందుబాటులో లేకపోవడంతో ఆలస్యమైందని వార్తలొస్తున్నాయి. ఎట్టకేలకు నేడు వీరందరూ జనసేనలోకి చేరి ఆ పార్టీ కండువా కప్పుకోనున్నారు.

# భూతాపం... మానవాళికి పెనుశాపం



ప్రజలు ఎదుర్కొంటున్న పర్యావరణ సమస్యలకు, వాతావరణ మార్పులకు శిలాజ ఇంధనాల వినియోగమే చాలా వరకు కారణం. సాంప్రదాయ ఇంధన వనరుల స్థానంలో క్లీన్ ఎనర్జీని ఉపయోగించడమే పర్యావరణ సంబంధిత సమస్యలకు విరుగుడు. వాతావరణ మార్పులపై ప్రపంచ దేశాలు బాధ్యతా రహితంగా ప్రవర్తిస్తున్నాయని చెప్పడానికి శిలాజ ఇంధనాల వాడకాన్ని కనీస స్థాయికి తగ్గించకపోవడమే ఒక ఉదాహరణ. అడవులను నరికివేయడం, పచ్చదనం పెంచడానికి సరైన ప్రణాళికలు రూపొందించి ఆచరించకపోవడం, పట్టణీకరణపై మక్కువ, చూపడం, వాయు కాలుష్యం పెరగడం వంటి ఎన్నో కారణాలు భవిష్యత్‌లో సంభవించబోయే విపత్కర పరిణామాలను సూచిస్తున్నాయి. ప్రపంచం ఎదుర్కొంటున్న అనేక సమస్యలకు మూలం శిలాజ ఇంధనాల వాడకం. సౌరశక్తి వాడకంపై దృష్టి సారించకుండా శిలాజ ఇంధనాల వినియోగం అధికం చేయాలనే అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వితండవాదం పర్యావరణానికి పెద్దదెబ్బ. ఇప్పుడిప్పుడే 'క్లీన్ ఎనర్జీ'పై దృష్టి సారిస్తున్న ప్రపంచానికి ట్రంప్ నిర్ణయం ఆందోళన కలిగిస్తున్నది. ట్రంప్ బాధ్యతారాహిత్యానికి ప్రపంచం మూల్యం చెల్లించుకోకతప్పదు. పెరుగుతున్న భూ ఉష్ణోగ్రతలను 2 డిగ్రీల సెల్సియన్ దిగువ స్థాయికి తగ్గించడం, సగటు ఉష్ణోగ్రతల్లో పెరుగుదలను 1.5 డిగ్రీల సెల్సియస్‌కి పరిమితి చేయాలన్న ఆలోచనతో పారిస్ ఒప్పందం కుదిరింది. ఐక్యరాజ్య సమితిలోని మెజారిటీ సభ్యదేశాలు వాతావరణ మార్పులపై ఆందోళన చెంది, గ్రీన్ హౌస్ వాయువులను తగ్గించి, ఉష్ణోగ్రతలను నియంత్రించడానికి ఫ్రాన్స్ రాజధాని పారిస్‌లో ఆమోదించిన ఒప్పందాన్ని అంగీకరించడం జరిగింది. పారిస్ ఒప్పందం 2016 వ సంవత్సరం నుండి అమల్లోకి వచ్చింది. గతంలో డొనాల్డ్ ట్రంప్ అమెరికా అధ్యక్షుడిగా అధికారంలో ఉన్నప్పుడు పారిస్ ఒప్పందం నుండి వైదొలగడం జరిగింది. జో బైడెన్ అమెరికా అధ్యక్షుడిగా ఉన్న కాలంలో అమెరికా తిరిగి పారిస్ ఒప్పందంలో చేరింది. ట్రంప్ ఈ సంవత్సరం అధికారంలోకి వచ్చాక తిరిగి పాత పాటే పాడుతూ పారిస్ ఒప్పందం నుండి తప్పుకున్నారు. తమ దేశ అవసరాలకు ఖనిజ ఇంధనాన్ని వాడుకోవాలని నిర్ణయించుకున్నారు. ప్రపంచానికి దశాదిశా నిర్దేశం చేయవలసిన అమెరికా తన తొందరపాటు నిర్ణయాలతో ప్రపంచాన్ని సాంప్రదాయేతర ఇంధనాల వనరుల వాడకం నుంచి శిలాజ ఇంధనాల వాడకంపై తిరిగి దృష్టి సారించేలా నిర్ణయాలు తీసుకోవడంలో ఎలాంటి ఔచిత్యం లేదు. ఇప్పటికే మన చుట్టూ ఉన్న వాతావరణం పరిమితికి మించిన హానికరమైన వాయువులతో నిండిపోయింది. ప్రజలు వాయు కాలుష్యంతో, శ్వాసకోశ సంబంధమైన వ్యాధులతో బాధపడుతున్నారు. శిలాజ ఇంధనాల వాడకం అతి ప్రమాదకరమైన పరిస్థితులకు దారితీస్తున్నది. బొగ్గు, పెట్రోలియం, సహజవాయువు మొదలైనవి శిలాజ ఇంధనాలు. భారత దేశంలో బొగ్గు తర్వాత ప్రధాన ఇంధన వనరు పెట్రోలియం. పెట్రోలియం అనే పదం పెట్రా, ఓలియం అనే లాటిన్ పదాల నుండి ఏర్పడింది. పెట్రోలియం అనగా రాతి నూనె అని అర్థం. శిలాజ ఇంధనాలు చెట్లు, జంతువుల అవశేషాల నుండి ఏర్పడతాయి. బొగ్గు, పెట్రోలియం, సహజవాయువు వంటి శిలాజ ఇంధనాలను వినియోగించిన తర్వాత తిరిగి భర్తీ కావడానికి లక్షల సంవత్సరాల కాలం పట్టవచ్చు. ఇవి తరిగేపోయే శక్తి వనరులు. చైనా శిలాజ ఇంధనాల వినియోగంలో ప్రపంచంలోనే అత్యధిక శాతం వాటా కలిగి ఉంది. అమెరికా కూడా చైనాతో సమానంగా ఫోసిల్ ఫ్యూయల్ వినియోగిస్తున్నది. ఈ విషయంలో భారతదేశం ప్రపంచంలో మూడవ స్థానం లో ఉంది. కాలుష్యకారకంగా భావిస్తున్న చమురు వినియోగంలో భారత్ చైనా స్థానాన్ని అధిగమించబోతుందనే అంచనాలున్నాయి. బొగ్గు వినియోగంలో భారత్ ఇప్పటికే యూరప్, ఉత్తర అమెరికా దేశాలను అధిగమించింది. భారత దేశం గ్రీన్ ఎనర్జీపై దృష్టి సారించాలని నిర్ణయించినా దీనికి తగ్గ కార్యాచరణ పూర్తి స్థాయిలో ఆచరణకు నోచుకోలేదు. ప్రపంచ ఇంధన వినియోగంలో 80 % పైగా చమురు, బొగ్గు ప్రధాన పాత్ర వహిస్తున్నాయి. చైనా, అమెరికా, భారత్‌ల తర్వాత శిలాజ ఇంధనాల వినియోగంలో రష్యా, జపాన్, ఇరాన్, సౌదీ అరేబియా, దక్షిణ కొరియా, ఇండోనేషియా, కెనడా, యుకెలు పోటాపోటీగా ముందుకు సాగుతున్నాయి. పెరుగుతున్న పారిశ్రామీకరణ, అర్బనైజేషన్, వ్యవసాయ రంగంలో విస్తరిస్తున్న రసాయనిక మందుల వాడకం, వ్యవసాయ వ్యర్థాల దహనం వలన వాయు కాలుష్యం విపరీతంగా పెరిగి పోతున్నది.కార్బన్ డయాక్సైడ్,మిథేన్,నైట్రస్ ఆక్సైడ్ వంటి వాయువులను గ్రీన్ హౌస్ వాయువులంటారు. ఈ వాయువుల వలన భూవాతావరణం వేడెక్కి అనేక సమస్యలకు కారణమవుతున్న మాట సత్యదూరం కాదు. అధిక ఉష్ణోగ్రతలకు కారణమవుతూ, వాతావరణం ఆకస్మిక మార్పులకు లోనుకావడం వంటి పరిణామాలను గుర్తించాలి. పెరిగిపోతున్న గ్రీన్ హౌస్ వాయువుల శాతాన్ని తగ్గించి, గ్లోబల్ వార్మింగ్ విషయంలో ప్రపంచ దేశాలు దృష్టి సారించాలి. సహజ ఇంధన వనరుల స్థానంలో చౌకగా లభించే ప్రత్యామ్నాయ ఇంధనాలను వినియోగించాలి. శిలాజ ఇంధన వనరుల లభ్యత ఆందోళన కరమైన స్థితికి చేరుకుంటున్న నేపథ్యంలో భవిష్య పరిణామాలను ఆకళింపు చేసుకుని సాంప్రదాయేతర ఇంధన వనరుల వాడకాన్ని పెంచాలి. పైగా ప్రస్తుతం మనం వినియోగిస్తున్న ఇంధనాల వలన ప్రపంచంలో కాలుష్యం విపరీతంగా పెరిగిపోతున్నది. బొగ్గు వలన అధికంగా కాలుష్యం వెలువడుతున్నది. అమెరికా విద్యుత్ ఉత్పత్తిలో 44 శాతం బొగ్గును వినియోగిస్తున్నారు. బొగ్గు వలన కర్బన ఉద్గారాలు అధికం మొత్తంలో విడుదల కాబడి, గ్లోబర్ వార్మింగ్ పెరుగుదలకు కారణం కావడం ఆందోళనకరం. విచ్చలవిడిగా ఇంధన వనరులను ఉపయోగిస్తూ ప్రపంచాన్ని ముందుకు తీసుకుపోతున్నామని భ్రమించినవారికి తరిగిపోతున్న ఇంధన వనరులను చూసి, భవిష్యత్ అవసరాలపై ఆందోళన అవసరం లేదా? ప్రపంచ వ్యాప్తంగా ఇప్పుడిప్పుడే సాంప్రదాయేతర ఇంధన వనరుల వాడకంపై అవగాహన పెరుగుతున్నది. దశాబ్దకాలం ముందు ప్రపంచం మేల్కొన్ని ఉంటే ప్రస్తుతం నెలకొంటున్న అవాంఛనీయ పరిణామాలకు ఆస్కారం ఉండేది కాదు. పర్యావరణ సంబంధిత సమస్యలే కాకుండా తరిగిపోతున్న సాంప్రదాయ ఇంధన నిక్షేపాలను కాపాడుకుని ఉండేవారం.

# 'సంస్కరణ'ల దిశ



రా ష్ట్ర బడ్జెట్ సమావేశాలను ప్రారంభిస్తూ సోమవారం ఉభయ సభలనుద్దేశించి గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ చేసిన ప్రసంగం కార్పొరేట్ సంస్కరణల మార్గాన్ని ఆవిష్కరించింది. కేంద్రంలోని మోడి ప్రభుత్వం నుంచి జాలువారిన వికసిత భారత్ లక్ష్యాల వెలుగులో సృష్టించిన 'స్వర్ణాంధ్ర విజన్-2047' అమలు ద్వారా సంపన్న, ఆరోగ్య, సంతోషకర రాష్ట్రాన్ని నిర్మిస్తామని టిడిపి కూటమి ప్రభుత్వం గవర్నర్ చేత చెప్పించింది. వికసిత భారత్ డాక్యుమెంట్ మొత్తం అదానీ, అంబానీ, బడా కార్పొరేట్ల దోపిడీకి పూచీ పడుతుంది. ఆ 'వికసిత భారతే' తమకు మూలం అని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించినందున 'స్వర్ణాంధ్ర విజన్' కూడా కార్పొరేట్ల దారేనని భావించాలి. రాబోయే 23 ఏళ్ల విజన్‌కు ప్రణాళిక వేసి అందులో తొలి ఐదేళ్లకు లక్ష్యాలను నిర్ణయించి వాటి సాధనకు విధాన పత్రాలు ప్రకటించింది టిడిపి కూటమి ప్రభుత్వం. విజన్ పత్రం, దాని సాధనకు ఎంచుకున్న పాలసీలు నయా-ఉదారవాద విధానాల చట్రంలో తయారయ్యాయి. వాటినే గవర్నర్ ప్రసంగంలో గుదిగుచ్చి తమ దారి 'సంస్కరణల' రహదారి అని మరింత గట్టిగా ప్రభుత్వం ప్రజలకు స్పష్టం చేసింది. కాగా ఈ గవర్నర్ ప్రసంగానికి ఎంతో ప్రాధాన్యత ఉంది. కూటమి ప్రభుత్వం వచ్చాక తొలిసారి పూర్తి స్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెడుతోంది. రాబోయే సంవత్సరానికి, ఆ మాటకొస్తే వచ్చే నాలుగున్నరేళ్లకూ దశా దిశాను తెలుపుతుంది. ఆ లెక్కన చూస్తే నిర్మితమయ్యేది కార్పొరేట్ ప్రభావిత రాష్ట్రమని గవర్నర్ ప్రసంగంతో అర్థమవుతుంది. తమ పాలనలో అభివృద్ధి, సంక్షేమానికి సమ ప్రాధాన్యత ఉంటుందని గవర్నర్ ప్రసంగంలో ప్రభుత్వం ఎప్పుడూ పాడే పాటే పాడింది. తామొచ్చాక మొదలెట్టిన సామాజిక పింఛన్ల పెంపు, ఉచిత గ్యాస్ సిలిండర్లు, అన్న కాంటీన్ల పునరుద్ధరణ వంటి పథకాలను గొప్పగా వల్లె వేసిన సర్కారు, ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్, ఇతర హామీల అమలు ఎప్పుడో నిర్దిష్టంగా పేర్కొనకపోవడం ఆయా వర్గాలను నిరాశ పర్చింది. రైతులకు అన్నదాతా సుఖీభవ, తల్లికి వందనం, నిరుద్యోగ భృతి ఇస్తామన్నారు తప్ప ఎప్పటి నుంచో తెలపలేదు. గవర్నర్ మరోసారి కూటమి మేనిఫెస్టోను సోదహరణంగా ఒప్పజెప్పారంతే. ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుకు గత వైసిపి వైఫల్య పాలనే కారణమని ఎనిమిది నెలలుగా ప్రభుత్వం చెబుతూ వచ్చింది. ఇప్పుడు కూడా అదే చెబితే చాలదు. పథకాల లబ్ధి, వాగ్దానాల అమలు కోసం ఎంతో ఆశతో ఉత్కంఠగా ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వ నడకను వెల్లడించే గవర్నర్ ప్రసంగంలో హామీల అమలుపై స్పష్టత రాకపోవడంతో ప్రజల్లో అనుమానాలు, ఆందోళనలు కలగడం సహజం. బడ్జెట్ వస్తే ప్రభుత్వ అసలు నైజం బయట పడుతుంది. గవర్నర్ ప్రసంగంలో అసంబద్ధ, వాస్తవ విరుద్ధ విషయాలు చాలానే ఉన్నాయి. 'నేడు ఏ ఒక్క రైతూ కష్టాల్లో లేదని చెప్పడానికి గర్విస్తున్నాం' అని సర్కారు పేర్కొనడం ఏ స్థాయి స్వోత్కర్షనో అసెంబ్లీకి కూత వేటు దూరంలో ఉన్న గుంటూరు మిర్చియార్డులో ధర లేక రైతులు పడుతున్న అగచాట్లే నిదర్శనం. వ్యవసాయాన్ని టెక్నాలజీతో కొత్త పుంతలు తొక్కిస్తామనడం, డ్రోన్ల వినియోగం వంటివెన్నో వల్లె వేశారు తప్ప పంటలకు గిట్టుబాటు ధర, ఎంఎస్‌పికి చట్టబద్ధత, కౌలు రైతులెదుర్కొంటున్న సమస్యలు తదితర అంశాలను విస్మరించారు. లక్షల హెక్టార్లలో ప్రకృతి సేద్యం, హార్టికల్చర్, ఫుడ్ ప్రాసెసింగ్ హబ్ ఇవన్నీ అంతిమంగా కార్పొరేట్లకు లాభించేవే. విద్య, ఆరోగ్యం, తాగునీరు, విద్యుత్, ఒక్కటేమిటీ అన్నింటిలోనూ 'సంస్కరణల' ప్రస్తావనే. పి-4 జపమే! గిరిజన ప్రాంతాల అభివృద్ధి, వారి సంక్షేమం, ఉద్యోగ, ఉపాధి, ఎస్‌సిల అభ్యున్నతి ఇవన్నీ మాటలకే పరిమితం. సబ్‌ప్లాన్ ఊసే లేదు. బిసిల రక్షణకు తెస్తామన్న చట్టానికి రోడ్‌మ్యాప్ రూపొందిస్తామనడం ఊరించడానికేననిపిస్తుంది. మహిళలపై దాడుల గురించి మర్చిపోయారు. ప్రత్యేక హెూదా ప్రస్తావన లేకుండా, కేంద్రం నుంచి రావాల్సిన నిధుల గురించి చెప్పకుండా రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తామనడం కేంద్ర బిజెపి ప్రభుత్వానికి నొప్పి కలిగించకూడదనే. 15 శాతం వృద్ధి, తలసరి ఆదాయం లక్ష్యం రూ.58 లక్షలు, 308 లక్షల కోట్ల ఆర్థిక వ్యవస్థ ఇటువంటి గాలిలో మేడలు కట్టే మాటలకు గవర్నర్ ప్రసంగంలో కొదవ లేదు.

# క్యాన్సర్ రోగుల్లో అకాల మరణాలు

## ప్రతి ఐదుగురిలో ముగ్గురిది ఇదే పరిస్థితి
## మహిళల్లో వేగంగా పెరుగుతున్న తీరు
## తాజా అధ్యయనం వెల్లడి
## హెచ్చరిస్తున్న వైద్యులు

న్యూఢిల్లీ : భారత్‌ను భయపెట్టిస్తున్న వ్యాధుల్లో క్యాన్సర్ ఒకటి. ఇది దేశంలో ఎంతో మందిని పట్టి పీడిస్తున్నది. ఇప్పుడు క్యాన్సర్ బాధితుల్లో అకాల మరణాల కలవరపెడుతున్నాయి. వ్యాధిని గుర్తించిన తర్వాత ప్రతి ఐదుగురిలో ముగ్గురు అకాల మరణం చెందుతున్నారు. తాజా అధ్యయనం ఈ విషయం గురించి హెచ్చరిస్తున్నది. దేశంలోనే అత్యున్నత ఆరోగ్య పరిశోధన ఏజెన్సీ అయిన ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ (ఐసీఎంఆర్)లోని శాస్త్రవేత్తలు అధ్యయనాన్ని నిర్వహించారు. గ్లోబల్ క్యాన్సర్ అబ్జర్వేటరీ అంచనాలను ఉపయోగించి విశ్లేషించారు.

### వీటి కారణంగానే..

దీని ప్రకారం.. దేశంలో అకాల మరణాల శాతాన్ని 64.8 శాతంగా గుర్తించారు. స్త్రీలు ఎదుర్కొంటున్న అసమాన క్యాన్సర్ మరణాల భారాన్ని కూడా ఈ అధ్యయనం వివరించింది. మహిళల్లో క్యాన్సర్ మరణాలు వేగంగా పెరుగుతున్నాయని హెచ్చరించింది. మహిళల్లో క్యాన్సర్ మరణాలు ఏడాదికి 1.2 శాతం నుంచి 4 శాతం మధ్య ఉంటే.. పురుషుల విషయంలో ఇది 1.2 శాతం నుంచి 2.4 శాతం మధ్య ఉన్నది. వ్యాధిని ఆలస్యంగా గుర్తించటం, సకాలంలో తగిన చికిత్సను పొందటంలో సవాళ్లు వంటి విషయాలను భారత్‌లో ఎక్కువ క్యాన్సర్ మరణాల రేట్లు సంభవించటానికి గల కారణాలుగా వైద్యులు చెప్తున్నారు. ఇండియన్ సొసైటీ ఆఫ్ ఆంకాలజీ అధ్యక్షులు, ఆంకోసర్జన్ రాజేంద్ర తోప్రానీ ఇదే విషయాన్ని వెల్లడించారు. గ్లోబల్ క్యాన్సర్ అబ్జర్వేటరీ సమాచారం ప్రకారం.. భారత్‌లో క్యాన్సర్‌తో అకాల మరణాలు 2000 ఏడాదిలో 4.90 లక్షలుగా ఉంటే.. అది 2022 నాటికి 9.17 లక్షలకు ఎగబాకింది. అంటే, 87 శాతం పెరుగుదల నమోదైంది.

### మహిళల్లో రొమ్ము క్యాన్సర్.. పురుషుల్లో ఓరల్ క్యాన్సర్

ఇక మహిళల్లో రొమ్ము క్యాన్సర్ ఇప్పటికీ ప్రబలంగానే ఉన్నది. అన్ని కొత్త కేసుల్లో దీని వాటా 13.8 శాతంగా ఉన్నది. ఇక ఓరల్ (10.3 శాతం), గర్భాశయ (9.2 శాతం), శ్వాసకోశ (5.8 శాతం),



అన్నవాహిక (ఐదు శాతం), పెద్దపేగు (ఐదు శాతం) క్యాన్సర్‌లు తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. ఇక పురుషుల్లో ఓరల్ క్యాన్సర్ అధికంగా ఉన్నది. అన్ని కొత్త కేసులలో దీని వాటా 15.6 శాతంగా ఉన్నది. తర్వాతి స్థానాల్లో శ్వాసకోశ (8.5 శాతం), అన్నవాహిక (6.6 శాతం), పెద్ద పేగు(6.3 శాతం) క్యాన్సర్‌లు ఉన్నాయి.

### ఆ రెండింటితో మరణాల రేటు ఎక్కువ

శ్వాసకోశ, అన్నవాహిక క్యాన్సర్ల మరణాల రేటు ఎక్కువగా ఉన్నది. 100 కొత్త రోగ నిర్ధారణలలో దాదాపు 93 మరణాలు వీటి ద్వారా కావటం ఆందోళనకరం. భారత్‌లో పెరుగుతున్న క్యాన్సర్ ముప్పును తగ్గించటానికి లక్షిత జోక్యాలు, వ్యూహాలు అవసరమని అధ్యయనాలు నొక్కి చెప్తున్నాయని అధ్యయనానికి నేతృత్వం వహించిన, ఐసీఎంఆర్‌లో గైనకాలజిస్ట్, ప్రివెంటివ్ ఆంకాలజిస్ట్ అయిన కవిత ధనశేఖరన్ తెలిపారు. అంతర్జాతీయ మెడికల్ జర్నల్ అయిన ది లాన్సెట్ రీజినల్ హెల్త్ సౌత్ ఈస్ట్ ఏసియాలో ఈ అధ్యయన సమాచారాన్ని ప్రచురించారు.

### చిన్నారుల్లో లుకేమియా

చిన్నారుల్లో లుకేమియా కలవరపె డుతున్నది. వీరిలో 41 శాతం కేసులు దీనికి సంబంధించినవే కావటం గమనార్హం. ఆ తర్వాతి స్థానాల్లో బ్రెయిన్ క్యాన్సర్ (13.6 శాతం), నాన్-హాడ్కిన్స్ లింఫోమా (6.4 శాతం) లు ఉన్నాయి. బాలురలో మరణాలకు లుకేమియా ప్రధాన కారణంగా ఉన్నది. 43 శాతం మరణాలు దీని ద్వారానే కావటం ఆందోళనకరం. ఇక బాలికల్లో ఇది 38 శాతంగా ఉన్నది. తర్వాతి స్థానంలో ఉన్న బ్రెయిన్ క్యాన్సర్ బాలురలో 16 శాతం, బాలికల్లో 17 శాతం మరణాలకు కారణమవుతున్నది. మధ్య వయస్కుల్లో 7.04 లక్షల మంది కొత్త క్యాన్సర్ రోగులుంటే.. మరణాలు 4.84 లక్షలుగా ఉన్నాయి. వృద్ధుల్లో కొత్త క్యాన్సర్ కేసుల సంఖ్య 3.13 లక్షలుంటే.. మరణాలు 2.35 లక్షలు కావటం గమనార్హం. ఇక భారత్‌లో వృద్ధుల సంఖ్య పెరగనున్న తరుణంలో రాబోయే రెండు దశాబ్దాల్లో క్యాన్సర్ మరణాలు ఏడాదికి రెండు శాతం పాయింట్లు పెరగొచ్చని విశ్లేషణలు చెప్తున్నాయి.

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, Printed at M/S MARPU PUBLICATION,# /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15, NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.). Cell:9398156948,REG.RNI: APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com